జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

కృష్ణ | శనివారం 4 ఏప్రిల్ 2026 | సంపుటి : 01 | సంచిక : 272 | పేజీలు : 12 | వెల : 4/- | PRGI No. APTEL/26/A0119,

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పూర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from KRISHNA, GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు 9440231967, 7989694528

### ప్రభుత్వం నిర్దేశించిన సమయానికి అమరావతి పనులు

# పూర్తికావాల్సిందే

- రాజధాని పనులు.. ఇక పరుగులు పెట్టాలి
- లక్ష్యాల మేరకు పనులు పూర్తి చేయాల్సిందే
- నిర్మాణ సంస్థలు కడుతోంది కేవలం బిల్డింగులు కాదు... రాజధాని
- అమరావతి రాజధాని పనులపై సమీక్షలో సీఎం చంద్రబాబు
- స్థానికంగా నైపుణ్యమున్న మ్యాన్ పవర్ ఎంత వరకు అందుబాటులో ఉంటుందో చూసి వినియోగించుకోవాలి



**అమరావతి**

అమరావతి రాజధాని నిర్మాణ పనులను సకాలంలో పూర్తి చేసి తీరాల్సిందేనని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. నిర్దేశించుకున్న సమయానికి పనులు పూర్తి చేసి ప్రధానితో ప్రారంభోత్సవం చేస్తామని.. ఈ మేరకు పనులు వేగంగా చేపట్టి పూర్తి చేసేలా కాంట్రాక్టర్లు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ మేరకు అధికారులు కూడా పనుల్ని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఆదేశించారు. రాజధాని నిర్మాణ పనులను ఓ కాంట్రాక్ట్ వర్క్ అన్నట్టుగా భావించవద్దని... చరిత్రలో భాగస్వాములు అవుతున్నట్టుగా భావించాలన్నారు. శనివారం క్యాంప్ కార్యాలయంలో రాజధానిలో నిర్మాణ పనులు చేపట్టిన వివిధ కాంట్రాక్టు సంస్థలతో ముఖ్యమంత్రి చంద్రబాబు సమావేశమయ్యారు. ప్రస్తుతం - మిగతా3లో



## మైనారిటీలపై దాడి చేస్తున్న వారితో కేరళ సీఎం విజయన్‌కు సంబంధాలు

- కేరళలోని అలప్పుజలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఎన్నికల ప్రచారం
- ఈ క్రమంలో అధికార ఎల్‌డీఎఫ్, బీజేపీపై తీవ్ర విమర్శలు
- ఈ రెండు పార్టీల మధ్య అవగాహన ఉందని ఆరోపణలు



### జీవితంలో ఓటమి సహజం

## ఆత్మహత్యలు పరిష్కారం కాదు

- యువతకు నారా లోకేశ్ దిశానిర్దేశం
- కర్ణాటకలో ఏపీ మంత్రి నారా లోకేశ్ పర్యటన
- ఘన స్వాగతం పలికిన తెలుగు ప్రజలు
- కేంద్ర మంత్రులతో కలిసి సింధనూరులో భారీ బైక్ ర్యాలీ
- ఎన్టీఆర్ కాంస్య విగ్రహం ఆవిష్కరణ



## ఇరాన్‌తో చెల్లింపు సమస్యలేవీ లేవు

- కొన్ని నెలలకు సరిపడా చమురు నిల్వలు ఉన్నాయి
- గుజరాత్ నుంచి చైనాకు ఇరాన్ చమురు నౌక డైవర్ట్
- ఈ ప్రచారం శుద్ధ అబద్ధమని భారత్ స్పష్టీకరణ
- చమురు నౌకల గమ్యస్థానాల్లో మార్పులు సర్వసాధారణమని వెల్లడి

## కేరళలో వచ్చేది ఎన్‌డీఏ ప్రభుత్వమే

- ఎల్‌డీఎఫ్‌కు ఇప్పటికే కౌంట్‌డౌన్ ప్రారంభమైంది
- కేరళలో ప్రధాని మోదీ ఎన్నికల ర్యాలీ
- ఎల్‌డీఎఫ్, యూడీఎఫ్ కూటమిలపై విమర్శల జల్లు
- శబరి రైలు ప్రాజెక్టును ఎల్‌డీఎఫ్ ప్రభుత్వం ఆలస్యం చేయడంతో తిరువళ్ల ప్రజలు తీవ్రంగా నష్టపోయారు



# భానుడి భగభగలు

- రేపటి నుంచి పలు జిల్లాల్లో వడగాల్పులు వీచే అవకాశం
- ఏపీలో రోజురోజుకూ పెరుగుతున్నఎండల తీవ్రత
- రేపు రాష్ట్రవ్యాప్తంగా 17 మండలాల్లో తీవ్ర వడగాల్పులు వీచే అవకాశం ఉందని తెలిపిన రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ అధికారులు



**అమరావతి**

రాష్ట్రంలో ఎండల తీవ్రత కొనసాగుతోంది. రేపు రాష్ట్రవ్యాప్తంగా 17 మండలాల్లో తీవ్ర వడగాల్పులు వీచే అవకాశం ఉందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ అధికారులు తెలిపారు. మరో 32 మండలాల్లో వడగాల్పులు వీచే అవకాశం ఉందని వెల్లడించారు. రేపు పలు జిల్లాల్లో వడగాల్పులు వీచే - మిగతా3లో



## పుదుచ్చేరికి రాష్ట్ర హోదా

- పేదలకు ఉచిత విద్యుత్.. విజయ్ హామీల వెల్లువ
- కాంగ్రెస్, బీజేపీలు పుదుచ్చేరికి రాష్ట్ర హోదా కల్పించలేదు
- దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న కుటుంబాలకు ఉచిత విద్యుత్
- ప్రతీ కుటుంబానికి 25లక్షల వైద్య బీమా
- పుదుచ్చేరిలో అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో విజయ్

### విద్యార్థులకు కెరీర్ గైడెన్స్, టెక్నాలజీకి

# అనుగుణంగా స్కిల్స్

- 'అమరావతి ఏఐ సమ్మిట్'
- కృత్రిమమేధపై అవగాహన పెంచేందుకు అమరావతి ఏఐ సమ్మిట్
- అమరావతి రీజియన్‌లో జరుగుతున్న అతిపెద్ద ఏఐ సమ్మిట్‌గా వెల్లడించిన నిర్వాహకులు
- విద్యార్థులకు కెరీర్ పట్ల స్పష్టత, టెక్నాలజీకి అనుగుణంగా స్కిల్స్ పెంచుకోవడంపై దిశానిర్దేశం




**అమరావతి**

కృత్రిమ మేధపై విద్యార్థులు, అధ్యాపకులు, వ్యాపారవేత్తల సందేహాలను తొలగించి వారికి దిశానిర్దేశం చేసేందుకు ఏపీ ప్రభుత్వం, ఎస్.టి.పి.ఐ. (సాఫ్ట్‌వేర్ టెక్నాలజీ పార్క్స్ ఆఫ్ ఇండియా)ల సంయుక్త ఆధ్వర్యంలో విజయవాడ వేదికగా ఏఐ సమ్మిట్?ను నిర్వహించింది. ఈ కార్యక్రమానికి మంత్రి కొల్లు రవీంద్రతో పాటుగా 30 మంది ప్రముఖ గ్లోబల్ ఏఐ నిపుణులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ - మిగతా3లో



## 'ధర్మదామ్'లో ఎన్నికల హీట్

- హ్యాట్రిక్‌పై సీఎం విజయన్ గురి
- ఈసారి కష్టపడాల్సిందేనా
- వామపక్షాల కంచుకోట ధర్మదామ్‌లో ఆసక్తికర పోరు
- ఎల్‌డీఎఫ్- యూడీఎఫ్ తోపాటు రేసులోకి బీజేపీ
- పోటీ తీవ్రమవుతున్న వేళ హ్యాట్రిక్‌పై పినరయి విజయన్ దృష్టి

2

# విధ్వంసమే జగన్‌కు తెలుసు!

- అమరావతిపై ఇంకా ఆయన విషం కక్కుతూనే ఉన్నారు
- 'మావిగన్' తెరపైకి తెచ్చి అభాసుపాలైన జగన్
- మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు



**అమరావతి**

రాష్ట్ర రాజధాని అమరావతి విషయంలో గత ఐదేళ్లలో జరిగిన పరిణామాలు చూస్తే జగన్ పాలన పూర్తిగా విధ్వంసానికి ప్రతీకగా నిలిచిందని, అదే సమయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో అమరావతి పునర్నిర్మాణం విజయపథంలో దూసుకెళ్తోందని మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలను ప్రజలకు తెలియజేయడం ప్రభుత్వం బాధ్యత అని, గత వారం రోజులుగా 5 కోట్ల మంది ప్రజలు ఆనందోత్సవాలతో పండుగ చేసుకుంటున్నారని తెలిపారు. శనివారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మంత్రి మాట్లాడుతూ స్వతంత్ర భారతదేశంలో పార్లమెంట్, రాజ్యసభలో ఆర్టికల్ 370 రద్దు, ట్రిపుల్ తలాక్, అయోధ్య - మిగతా3లో

# కేరళలో వచ్చేది ఎన్‌డీఏ ప్రభుత్వమే

కేరళలో ఎల్‌డీఎఫ్ ప్రభుత్వ నిష్క్రమణకు కౌంట్‌డౌన్ ప్రారంభమైందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఎన్నికల తర్వాత కేరళలో అతిపెద్ద మార్పు జరుగుతుందని, బీజేపీ నేతృత్వంలోని ఎన్‌డీఏ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కేరళ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా పతనంతిట్ట జిల్లాలోని తిరువళ్లలో నిర్వహించిన బహిరంగ సభలో ప్రధాని మాట్లాడారు. కేరళ అభివృద్ధికి అవినీతి, మతతత్వం రెండు అతిపెద్ద అవరోధాలని ఈ సందర్భంగా చెప్పారు. శబరి రైలు ప్రాజెక్టును ఎల్‌డీఎఫ్ ప్రభుత్వం ఆలస్యం చేయడంతో తిరువళ్ల ప్రజలు తీవ్రంగా నష్టపోయారని ప్రధాని ఆరోపించారు. కేరళకు అపారమైన సామర్థ్యం ఉన్నప్పటికీ, అభివృద్ధి పరుగులో ఇతర రాష్ట్రాల కంటే వెనుకబడి ఉందని పేర్కొన్నారు. ఎల్‌డీఎఫ్, యూడీఎఫ్ ప్రభుత్వాలు సరైన శ్రద్ధ చూపకపోవడం వల్ల కేరళ గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలు అధ్వాన్నంగా ఉన్నాయని మోదీ ఆరోపించారు. కేరళలో బీజేపీ డబుల్ ఇంజిన్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే అన్ని అడ్డంకులు తొలగిపోతాయని చెప్పారు. పశ్చిమాసియాలో పరిస్థితిపై కాంగ్రెస్ అనవసర ఆందోళనలు రేకెత్తిస్తోందని ప్రధాని విమర్శించారు. కాంగ్రెస్ నేతృత్వంలోని యూపీఏ ప్రభుత్వం కంటే ఎన్?డీఏ ప్రభుత్వం కేరళ అభివృద్ధి కోసం ఐదు రెట్లు అధికంగా నిధులు ఖర్చు చేసిందని వివరించారు.

"నేను ఇంతకు ముందు కూడా ఇక్కడికి వచ్చాను. కానీ ఈసారి మార్పు గాలులు మరో దిశలో వీస్తున్నాయి. కేరళ ప్రజల మూడ్ మారినట్టు కనిపిస్తోంది. కేరళలో అతిపెద్ద మార్పు జరగబోతోంది. ఏప్రిల్ 9న పోలింగ్ జరుగుతుంది. మే 4న దశాబ్దాల దుష్పరిపాలన అంతం కానుంది. ఎల్డీఎఫ్



ప్రభుత్వ నిష్క్రమణకు కౌంట్‌డౌన్ ప్రారంభమైంది. కేరళలో మొదటిసారిగా బీజేపీ-ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి రాబోతోంది."

### కాంగ్రెస్ రెచ్చగొట్టే వ్యాఖ్యలతో- కేరళ ప్రజల ప్రాణాలకు ముప్పు

తనను రాజకీయంగా దెబ్బతీయడం కోసం, పశ్చిమాసియా దేశాలతో భారత్?కు ఉన్న సంబంధాలను చెడగొట్టేలా కాంగ్రెస్ రెచ్చగొట్టే వ్యాఖ్యల చేస్తోందని ప్రధాని మోదీ ఆరోపించారు. కాంగ్రెస్, దాని మిత్రపక్షాలకు కేవలం ఎన్నికల్లో గెలవడం తప్ప మరో ధ్యాస ఉందని విమర్శించారు. "నేను ఒక విషయాన్ని స్పష్టంగా చెప్పాలని అనుకుంటున్నాను. ఎన్నికలు వస్తుంటాయి, పోతుంటాయి. కానీ భారతీయుల రక్షణ, ముఖ్యంగా పశ్చిమాసియాలో ఉన్న కేరళ ప్రజల భద్రత మా ప్రథమ ప్రాధాన్యత. వారిని రక్షించే బాధ్యతను నేను తీసుకుంటాను" అని ఎన్?డీఏ ర్యాలీలో ఆయన పేర్కొన్నారు. "గల్ఫ్ దేశాల్లో నివసిస్తున్న లక్షలాది మంది కేరళ ప్రజలతోపాటు, యుద్ధం కారణంగా ఇరాన్ సహా ఇతర ప్రాంతాల్లో చిక్కుకుపోయిన గోవా, తమిళనాడు సహా ఇతర రాష్ట్రాల మత్స్యకారుల గురించి కూడా మోదీ ప్రస్తావించారు. మేము వారందరినీ సురక్షితంగా తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తున్నాం. కానీ కాంగ్రెస్? పార్టీకి దీని గురించి పట్టదు. పశ్చిమాసియా దేశాలతో భారత సంబంధాలు దెబ్బతీసేలా, అనవసర భయాందోళనలను సృష్టించేలా కాంగ్రెస్ ప్రకటనలు చేస్తోంది. ఇదంతా కేవలం నాపై రాజకీయ దాడులు చేయడానికే. వారికి కేవలం రాజకీయం, అధికారం మీదే కాంక్ష ఉంది. భారత ప్రజల పట్ల వారికి ఎలాంటి పట్టింపు లేదు. వాళ్లు కేరళ ప్రజల నమ్మకాన్ని వమ్ము చేశారు. దీనికి వాళ్లు కేరళ ప్రజలకు, దేశానికి క్షమాపణ చెప్పాలి" అని మోదీ పేర్కొన్నారు.

ఇంతకుముందు వయనాడ్ ఎంపీ ప్రియాంక గాంధీ, ప్రధాని మోదీని ఉద్దేశిస్తూ ఆయన పిరికివాడు అని విమర్శించారు. తనను తాను రక్షించుకునేందుకు ఆయన అమెరికా, ఇజ్రాయెల్ ముందు తలవంచారని ఆరోపించారు. ఈ నేపథ్యంలోనే మోదీ కాంగ్రెస్?పై విరుచుకుపడ్డారు. "లక్షలాది మంది కేరళవాసులు పశ్చిమాసియాలో పనిచేస్తున్నారు. అయినా కాంగ్రెస్ నేతలు బాధ్యతారాహిత్యంగా ప్రకటనలు చేస్తూ, వారి భద్రతను ప్రమాదంలో పడేస్తున్నారు. పశ్చిమాసియాలో నివసిస్తున్న భారతీయులను ప్రమాదంలోకి నెట్టే వ్యాఖ్యలు చేయవద్దని నేను కాంగ్రెస్? నేతలను కోరుతున్నాను. గల్ఫ్ దేశాలతో మా ప్రభుత్వానికి ఉన్న బలమైన సంబంధాలే ఈ కష్టకాలంలో మన ప్రజలను రక్షించడానికి సహాయపడుతున్నాయి" అని అన్నారు.

## పుదుచ్చేరికి రాష్ట్ర హోదా



పుదుచ్చేరికి పూర్తి స్థాయి రాష్ట్ర హోదాను సాధించడానికి నూటికి నూరు శాతం కృషి చేస్తామని టీవీకే అధినేత విజయ్ హామీ ఇచ్చారు. కేంద్రంలో దశాబ్దాలుగా అధికారంలో ఉన్నప్పటికీ, కాంగ్రెస్, బీజేపీలు పుదుచ్చేరికి రాష్ట్ర హోదా కల్పించలేదని విజయ్ గుర్తు చేశారు. పుదుచ్చేరిలో అసెంబ్లీ ఎన్నికల ప్రచారం నిర్వహించిన విజయ్, డీఎంకే-కాంగ్రెస్ కూటమిపై విమర్శలు గుప్పించారు. తమిళనాడు మాదిరిగానే పుదుచ్చేరిలోనూ అది ఒక గందరగోళ కూటమిగా మారిందంటూ ఎద్దేవా చేశారు. టీవీకే అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లో పుదుచ్చేరిలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తామని విజయ్ వాగ్దానం చేశారు. దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న ప్రతీ కుటుంబానికి నెలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా చేస్తామని హామీ ఇచ్చారు. ప్రతీ కుటుంబానికి 25లక్షల ఆరోగ్య బీమా కల్పిస్తామని వివరించారు. పుదుచ్చేరి యూనివర్సిటీ ఆఫ్ అప్లైడ్ సైన్సెస్ అండ్ ఆర్ట్స్‌ను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.

## ఇరాన్‌తో చెల్లింపు సమస్యలేవీ లేవు



ముడి చమురు దిగుమతుల విషయంలో ఇరాన్‌తో ఎలాంటి చెల్లింపు సమస్యలూ లేవని భారత పెట్రోలియం, సహజ వాయువు శాఖ స్పష్టం చేసింది. భారతీయ చమురు శుద్ధి కర్మాగారాలు (రిఫైనరీలు) ఇరాన్ సహా విదేశీ సప్లయర్ల నుంచి నిరంతరాయంగా ముడి చమురును కొంటున్నాయని వెల్లడించింది. రాబోయే కొన్ని నెలల అవసరాలకు సరిపడా ముడి చమురు సప్లైలను భారత్ ఇప్పటికే నిర్ధరించుకుందని తెలిపింది. ఈమేరకు పెట్రోలియం, సహజ వాయువు శాఖ శనివారం ఒక ట్వీట్ చేసింది. ఇరాన్‌తో భారత్‌కు చెల్లింపు సమస్యలు తలెత్తాయంటూ జరుగుతున్న ప్రచారం పూర్తిగా అబద్ధమని స్పష్టం చేసింది.

### చెల్లింపు సమస్య వల్లే నౌక దారి మళ్లించారనే వార్త అవాస్తవం

ఇరాన్ చమురుతో భారత్‌లోని వాదినార్ (గుజరాత్) వైపు వస్తున్న ట్యాంకరును, మార్గం మధ్యలోనే చైనాకు దారి మళ్లించినట్టుగా జరుగుతున్న ప్రచారాన్ని భారత పెట్రోలియం శాఖ ఖండించింది. భారత్‌కు వచ్చిన చమురు ట్యాంకర్ మరో దేశానికి (చైనాకు) డైవర్ట్ చేయడం గత ఏడేళ్లలో ఇదే తొలిసారి అని, చెల్లింపు సమస్య వల్లే ఈవిధంగా జరిగిందనే ప్రచారం పూర్తి అవాస్తవమని తేల్చి చెప్పింది. వాణిజ్యపరమైన ప్రయోజనం, నిర్వహణపరమైన సౌలభ్యం ప్రాతిపదికన చమురు పరిశ్రమలు అనుసరించే ప్రమాణాలను పట్టించుకోకుండా ఈ ప్రచారం చేశారని భారత్ విమర్శించింది. ఇరాన్‌కు చెల్లింపులు చేసే విషయంలో ప్రభుత్వానికి ఎలాంటి అవాంతరాలూ లేవని పేర్కొంది.

### చమురు నౌకల గమ్యస్థానాల్లో మార్పులు సర్వసాధారణం

"ఇరాన్ సహా 40కిపైగా దేశాల నుంచి భారత్ ముడి చమురును కొనుగోలు చేస్తోంది. భారత్‌లోని రిఫైనరీలు వాణిజ్య అంశాలను ప్రాతిపదికగా తీసుకొని పూర్తి సౌలభ్యంతో విదేశాల నుంచి చమురును కొంటున్నాయి. చమురు నౌకల గమ్యస్థానాల్లో మార్పులు జరగడం అనేది సర్వసాధారణ విషయం. నిర్వహణపరమైన, వాణిజ్యపరమైన కారణాలతో కొన్నిసార్లు చమురు నౌకల బిల్ ఆఫ్ లేడింగ్‌లో తాత్కాలిక పోర్టుల వివరాలను పొందుపరుస్తారు. అయితే వాణిజ్య ప్రయోజనం, నిర్వహణ సౌలభ్యాలను బట్టి ఆయా నౌకలను మార్గంమధ్యలోనే మరోచోటుకు మళ్లిస్తుంటారు. ముడి చమురు వాణిజ్యం ఎలా జరుగుతుందనే అంశాన్ని పక్కన పెట్టి ఓ చమురు నౌకపై వదంతులను వ్యాప్తి చేశారు. ఇరాన్ నుంచి 44వేల టన్నుల ఎల్‌పీజీతో సీ బర్డ్ నౌక ఏప్రిల్ 2న మంగళూరుకు చేరుకుంది. ప్రస్తుతం దాని నుంచి ఎల్‌పీజీని డిశ్చార్జ్ చేసే ప్రక్రియ జరుగుతోంది" అని భారత పెట్రోలియం, సహజ వాయువు శాఖ వెల్లడించింది.

### 2019లో బంద్ : మళ్లీ ఇప్పుడు ఓపెన్

వాస్తవానికి భారత్, ఇరాన్‌ల చమురు వాణిజ్యానికి దశాబ్దాల చరిత్ర ఉంది. ఇరాన్ లైట్ క్రూడ్, ఇరాన్ హెవీ క్రూడ్ రకాల ముడి చమురును భారత్ ఎక్కువగా కొనుగోలుచేసేది. ఒకానొక దశలో భారతదేశ చమురు దిగుమతుల్లో ఇరాన్ వాటా 11.5 శాతం దాకా ఉండేది. 2018 నాటికి ఇరాన్ నుంచి ప్రతిరోజు 5.18 లక్షల బ్యారెళ్ల ముడి చమురును భారత్ కొనుగోలు చేసేది. కానీ 2018లో ఇరాన్‌పై అమెరికా కఠిన ఆంక్షలు అమల్లోకి వచ్చాక పరిస్థితులు మారాయి. 2019 మే నుంచి చమురు కోసం ఇరాన్‌కు భారత రిఫైనరీల ఆర్డర్లు ఆగిపోయాయి. దీంతో 2019 జనవరి- మే నాటికి ఇరాన్ నుంచి భారత్‌కు చమురు సప్లై ప్రతిరోజు 2.68 లక్షల బ్యారెళ్లకు తగ్గిపోయింది.

ఇరాన్‌కు బదులుగా పశ్చిమాసియాలోని గల్ఫ్ దేశాలు, అమెరికాకు చమురు ఆర్డర్లను భారత రిఫైనరీలు పెంచాయి. 2026 ఫిబ్రవరి 28న ఇరాన్, అమెరికా- ఇజ్రాయెల్ యుద్ధం మొదలయ్యాక యావత్ ప్రపంచంలో ఇంధన సంక్షోభం మొదలైంది. దీంతో గత నెలలోనే ఇరాన్ చమురుపై ఆంక్షలను అమెరికా తాత్కాలికంగా(30 రోజులు) ఎత్తేసింది. 2026 ఏప్రిల్ 19 వరకు ఇరాన్ నుంచి చమురు కొనే దేశాలపై ఎలాంటి ఆంక్షలూ ఉండవు. అందుకే ఇప్పుడు ఇరాన్ చమురునూ భారత రిఫైనరీలు కొంటున్నాయి. ఇరాన్ నుంచి 6 లక్షల బ్యారెళ్ల ముడిచమురుతో గుజరాత్‌లోని వదినార్‌కు బయలుదేరిన చైనా నౌక పింగ్ షన్‌ను మార్గం మధ్యలోనే చైనాకు డైవర్ట్ చేశారనే ప్రచారం జరిగింది. ఈ ప్రచారాన్ని భారత సర్కారు ఖండించింది.

# 'ధర్మదామ్'లో ఎన్నికల హీట్

కేరళం అసెంబ్లీ ఎన్నికల వేళ అందరి దృష్టి 'ధర్మదామ్' నియోజకవర్గంపైనే నెలకొంది. రాష్ట్ర ముఖ్యమంత్రి పినరయి విజయన్ మూడోసారి ఇక్కడి నుంచి పోటీలో ఉండడమే ఇందుకు ప్రధాన కారణం. గతంలో 2016, 2021లో ఈ స్థానంలో పోటీ చేసి గెలిచిన ఆయన మూడోసారి విజయ ఢంకా మోగించి నయా చరిత్ర సృష్టించాలని భావిస్తున్నారు. ఈ క్రమంలో ధర్మదామ్ విశేషం ఏంటి? విజయన్ ప్రత్యర్థులెవరు? ఎవరి అవకాశాలు ఎలా ఉన్నాయో చూద్దాం!

### వామపక్షాల కంచుకోట!

2008లో ధర్మదామ్ అసెంబ్లీ? నియోజకవర్గం ఏర్పడింది. ఇది కేరళలోని కన్నూర్ జిల్లాలో ఉంది. ఈ నియోజరవర్గంలో ఎనిమిది పంచాయతీలు ఉన్నాయి. 2011లో ఈ స్థానానికి తొలిసారి ఎన్నికలు జరగ్గా, అప్పుడు ఎల్‌డీఎఫ్ (లెఫ్ట్ డెమోక్రటిక్ ఫ్రంట్) అభ్యర్థి కేకే నారాయణన్ గెలుపొందారు. అప్పటి నుంచి ధర్మదామ్‌కు మూడుసార్లు ఎన్నికలు జరగ్గా మూడుసార్లు కూడా లెఫ్ట్ పార్టీనే విజయం సాధించింది. యూడీఎఫ్ (యునైటెడ్ డెమోక్రటిక్ ఫ్రంట్) ఇక్కడ ఒక్కసారి కూడా నెగ్గలేకపోయింది. అలా గత 15ఏళ్లుగా ఈ నియోజకవర్గం? లెఫ్ట్ వింగ్?? పార్టీలకు కంచుకోటగా నిలుస్తోంది.

### హ్యాట్రిక్‌పై గురి!

2016లో విజయన్ ఈ స్థానంలో ఎల్?డీఎఫ్? తరఫున తొలిసారి పోటీ చేశారు. అప్పుడు ?తన ప్రత్యర్థి మంబారమ్ దివాకరణ్ (కాంగ్రెస్)పై 36 వేలకు పైచిలుకు ఓట్ల మెజార్టీ సాధించి ముఖ్యమంత్రి పీఠంపై కూర్చున్నారు. ఇక రెండోసారి 2021లో పోటీ చేసిన విజయన్ బంపర్ మెజార్టీలో జయకేతనం ఎగురవేశారు. ఈసారి సీ రఘునాథ్ (కాంగ్రెస్)పై 50వేలకుపై మెజార్టీతో నెగ్గారు. ఇప్పుడు మరోసారి ఇక్కడ్నుంచే పోటీలో నిలిచిన ఆయన హ్యాట్రిక్?పై కన్నేశారు.

### సానుకూల అంశాలు

ఈ నియోజకవర్గం లెఫ్ట్ పార్టీలకు కంచుకోటగా ఉండడం ఎల్‌ఢీఎఫ్‌కు సానుకూలాంశం. అలాగే గత చరిత్ర వామపక్షాలకు అనుకూలంగా ఉండడం, విజయన్ స్వయంగా సీఎం అభ్యర్థి కావడం కూడా కలిసొచ్చేదే. ఇక గత పదేళ్లలో తమ ప్రభుత్వం చేసిన సంక్షేమం, ఇప్పుడు కొత్తగా



మేనిఫెస్టోలో ప్రకటించిన అంశాలే ప్రధానంగా అధికార ఎల్‌డీఎఫ్ ముందుకెళ్తోంది. ఇక దేశంలో సీపీఐ (మార్క్సిస్ట్)లో అత్యంత ప్రభావితమైన నాయకులలో ఒకరిగా పేరున్న విజయన్ పనితీరుకు ఈ నియోజకవర్గం ఫలితాన్ని ఒక కొలమానంగా రాజకీయ విశ్లేషకులు చూస్తున్నారు!

### ప్రత్యర్థుల ఆశలు!

సీఎం విజయన్?ను ఢీ కొట్టేందుకు కాంగ్రెస్ నేతృత్వంలోని యూడీఎఫ్ నుంచి వీపీ అబ్దుల్ రషీద్ బరిలో నిలిచారు. ప్రభుత్వ వ్యతిరేక ఓటింగ్, స్థానికంగా ఉన్న సమస్యలు, యువత నిరుద్యోగం అనే అంశాలపై ఆశలు పెట్టుకుంది. మరోవైపు, బీజేపీ నేతృత్వంలోని ఎన్‌లడీఏ కే రంజిత్‌ను తమ అభ్యర్థిగా ఖరారు చేసింది. డబుల్ ఇంజిన్ సర్కార్ అనే నినాదాన్ని ఎన్‌డీఏ ముందుకు తీసుకువెళ్తోంది.

అయితే ధర్మదామ్ అనగానే ఎల్‌డీఎఫ్- యూడీఎఫ్? మధ్య పోటీనే ఉండేది. కానీ ఈసారి బీజేపీ రేస్?లోకి దూసుకొచ్చింది. ఇటీవల తిరువనంతపురం కార్పోరేషన్ ఎన్నికల్లో నెగ్గడం, 2024 లోక్?సభ ఎన్నికల్లో ఎన్?డీఏ తొలిసారి ఎంపీ సీటు కైవసం చేసుకోవడంతో బీజేబీ కూడా ఈ స్థానంపై ఆశలు పెట్టుకుంది. ఆ పార్టీ వరుసగా మూడు ఎన్నికల్లో ఓటు శాతం పెంచుకుంటూ వస్తోంది. ఈసారి ఎలాగైనా నెగ్గాలని పట్టుదలతో ఉంది. ఇందుకోసం జాతీయ స్థాయి నాయకులు ఇప్పటికే ప్రచారంలో పాల్గొంటున్నారు.

ఇక ఈసారి ఎలాగైనా ఎల్‌డీఎఫ్‌ను దెబ్బ కొట్టి ధర్మదామ్?లో తమకూ స్థానం ఉందని చూపించాలని యూడీఎఫ్ ఆచితూచి అడుగులు వేస్తోంది. ఈ పరిణామాలు చూస్తుంటే, గతంలో కంటే పోటీ ఇప్పుడు భిన్నంగా ఉండనుందని అర్థమవుతోంది. ఇక్కడి నుంచి విజయన్ రెండుసార్లు ఈజీగా నెగ్గినప్పటికీ ఈసారి ఈసారి త్రిముఖ పోటీ ఉందనడంలో సందేహం లేదు. శబరిమల బంగారం అంశం, మైనారిటీల ఓటు బ్యాంక్ కీలకం కానుంది.

### మరిన్ని విశేషాలు

ఈ నియోజకవర్గంలో శాంతియుతంగా పోలింగ్ ప్రక్రియను నిర్వహించేందుకు ఎన్నికల సంఘం పటిష్ఠ ఏర్పాట్లు చేస్తోంది. ఈసీ ప్రకారం, ఈ నియోజకవర్గంలో మొత్తం 1,84,844 ఓటర్లు ఉన్నారు. ఇందులో అత్యధికంగా మహిళలు 99,179 మంది ఉండగా, పురుషులు 85,665 ఉన్నారు. 140 సీట్లు ఉన్న కేరళంలో ఈనెల 9న ఎన్నికలు జరగనున్నాయి. మే 4న ఫలితాలు వెల్లడి కానున్నాయి.

# మైనారిటీలపై దాడి చేస్తున్న వారితో కేరళ సీఎం విజయన్‌కు సంబంధాలు

దేశంలోని ఇతర ప్రాంతాలలో మైనారిటీలపై దాడి చేసే వ్యక్తులతో కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్‌కు సంబంధాలున్నాయని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆరోపించారు. తన ఎన్నికల ప్రచారంలో శబరిమల అంశం గురించి ప్రధాని నరేంద్ర మోదీ మాట్లాడలేదని విమర్శించారు. బీజేపీ-ఎల్‌డీఎఫ్ మధ్య పొత్తు ఉందని అన్నారు. కేరళ అసెంబ్లీ ఎన్నికల తర్వాత ఎల్‌డీఎఫ్‌లో ఎవరూ ఉండరని పేర్కొన్నారు. సీపీఎం పార్టీ తన ప్రధాన సిద్ధాంతంపై రాజీ పడుతోందని విమర్శించారు. కేరళలోని అలప్పుజలో జరిగిన బహిరంగ సభలో ఈ మేరకు ఎల్‌డీఎఫ్, బీజేపీపై రాహుల్ మండిపడ్డారు.

### మేము విభేదించే భావజాలానికి అండగా లెఫ్ట్ ఫ్రంట్

అలాగే తనతో వేదిక పంచుకున్న మాజీ సీపీఎం నాయకుడు జి. సుధాకరన్ గురించి రాహుల్ గాంధీ ప్రస్తావించారు. "ఈ వేదికపై ఒక మాజీ సీనియర్ వామపక్ష నాయకుడు (సుధాకరన్‌ను ఉద్దేశించి) ఉన్నారు. ఆయన ఇక్కడ కూర్చోవడానికి ఒక కారణం ఉంది. ఆయన ఆలోచనలు అకస్మాత్తుగా మారిపోలేదు. ఒక రాజకీయ పార్టీలో చాలా ఏళ్లు పనిచేశారు. సుధాకరన్ అవకాశవాదంతో ఇక్కడికి కాలేదు. ఎల్‌డీఎఫ్‌లో ఏదో మార్పు జరగడం వల్లే ఇక్కడ ఉన్నారు. ఎల్‌డీఎఫ్ చాలా ఏళ్లుగా మాకు ప్రత్యర్థిగా ఉంది. మేము వారితో పోరాడాం. ఇకపైనా పోరాడుతూనే ఉంటాం. కానీ చాలా ఏళ్లుగా మేము విభేదించే కొన్ని భావజాలాలకు వారు అండగా నిలబడ్డారు. " అని రాహుల్ గాంధీ పేర్కొన్నారు.

### 'బీజేపీ, ఆర్ఎస్ఎస్, సీపీఎం మధ్య



### ఉన్న బంధం ప్రజలకు తెలుసు'

ఎల్‌డీఎఫ్‌ను ఒక అదృశ్య హస్తం (బీజేపీ, మోదీని ఉద్దేశించి) నడిపిస్తోందని, అదే సీపీఎంలోని నాయకులను, కార్యకర్తలను కలవరపెడుతోందని రాహుల్ గాంధీ ఆరోపించారు. ఆ అదృశ్య హస్తం మతతత్వమైనదని విమర్శించారు. భారత రాజ్యాంగాన్ని అంగీకరించదన్నారు. ప్రజలను విభజిస్తుందని, ద్వేషాన్ని వ్యాపింపజేస్తుందని తెలిపారు. బీజేపీ, ఆర్ఎస్ఎస్, సీపీఎంల మధ్య ఉన్న సంబంధం కేరళలోని ప్రతి ఒక్కరికి తెలుసని అన్నారు. "లెఫ్ట్ ఫ్రంట్‌లోని చాలా మంది నాయకులు అవకాశవాదులు. కొంతమంది అవకాశవాద నాయకులు అధికారంలోకి రావడానికి ఏదైనా చేస్తారు. వారికి బీజేపీ, ఆర్ఎస్ఎస్‌ల నుంచి సహాయం అందినా పట్టించుకోరు. మరోవైపు, కొంతమంది ఎల్‌డీఎఫ్ కార్యకర్తలు సిద్ధాంతం కోసం ఎన్నో ఏళ్లుగా పనిచేస్తున్నారు. వారు ద్రోహానికి, నిరాశకు, బాధకు గురయ్యారు. తమ పార్టీలో జరుగుతున్న పరిణామాల పట్ల చాలా కలత చెందుతున్నారు." అని రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు.

### మోదీపై రాహుల్ ఫైర్

ప్రధాని నరేంద్ర మోదీపైనా రాహుల్ గాంధీ తీవ్ర విమర్శలు గుప్పించారు. మోదీ తనపైనా, కాంగ్రెస్‌పైనా నిరంతరం మాటల దాడి చేస్తారని అన్నారు. అయితే, ఎల్‌డీఎఫ్ ప్రభుత్వాన్ని ఎందుకు లక్ష్యంగా చేసుకోలేదని ప్రశ్నించారు. బీజేపీ, ఆర్ఎస్ఎస్‌లకు వ్యతిరేకంగా తాను చేసిన పోరాటాన్ని ఈ సందర్భంగా రాహుల్ గుర్తుచేసుకున్నారు. తనపై 38 కేసులు నమోదైనప్పటికీ తాను కేంద్ర ప్రభుత్వం ముందు ఎన్నడూ వెనకడుగు వేయలేదని తెలిపారు. "నేను బీజేపీ, ఆర్ఎస్ఎస్‌తో పోరాడుతాను. నాపై 38 కేసులు ఉన్నాయి. కేంద్రం నా ఇంటిని లాక్కుంది. నేను బెయిల్‌పై బయట ఉన్నాను. వారు నన్ను 55 గంటల పాటు విచారించారు. కానీ నేను ఎప్పుడూ కేంద్రంపై పోరాడడంలో వెనకడుగు వేయలేదు. ప్రధాని నరేంద్ర మోదీ ప్రతిసారీ కాంగ్రెస్‌పై దాడి చేస్తారు. ఆయన కేరళ సీఎం విజయన్‌పై, ఆయన కుటుంబం ఎందుకు దాడి చేయరు?. మోదీ తన ప్రతి ప్రసంగంలో దేవుడు, మతం, దేవాలయాల గురించి మాట్లాడతారు. కానీ ఆయన కేరళకు వచ్చినప్పుడు ఎల్‌డీఎఫ్‌కు సహాయం చేయాలనే ఉద్దేశంతో అవన్నీ మర్చిపోతారు. నిజం ఏమిటంటే జాతీయ స్థాయిలో ఎల్‌డీఎఫ్ తనను ఎప్పటికీ సవాలు చేయదని మోదీకి తెలుసు. శబరిమల బంగారు దొంగతనం కేసు గురించి మోదీ ఎందుకు మాట్లాడలేదు" అని రాహుల్ పేర్కొన్నారు.

### డ్రగ్స్ రాజధానిగా కేరళ : రాహుల్ గాంధీ

దేశంలోని వివిధ ప్రాంతాల్లో మైనారిటీలు విస్తృతంగా దాడులను ఎదుర్కొంటున్నారని రాహుల్ గాంధీ ఆరోపించారు. కేరళకు చెందిన ఇద్దరు సన్యాసినులపై ఛత్తీస్‌గఢ్‌లో దాడి జరిగిందన్నారు. మణిపుర్‌లో చర్చిలను తగలబెట్టారని, ఈ పనులు చేస్తున్న వారితో ముఖ్యమంత్రి విజయన్‌కు సంబంధం ఉందని విమర్శించారు. ప్రధాని మోదీ, విజయన్ ఇద్దరూ చాలా కాలం అధికారంలో ఉన్న తర్వాత అహంకారులుగా మారారని, ప్రజలకు దూరమయ్యారని దుయ్యబట్టారు. కేరళ డ్రగ్స్ రాజధానిగా మారిందని, రాష్ట్రంలోని 75 శాతం వరి రైతులు అప్పుల్లో ఉన్నారని మండిపడ్డారు. ఈ ప్రాంతంలో ఒక కీలకమైన కొబ్బరి పీచు పరిశ్రమ నాశనమైందని, దాదాపు 1.3 లక్షల మంది కార్మికులకు పని లేదన్నారు.

### 'ట్రంప్ ఆదేశాల మేరకే మోదీ పనిచేస్తారు'

అమెరికాతో భారత్ చేసుకున్న వాణిజ్య ఒప్పందాన్ని కూడా రాహుల్ ప్రస్తావించారు. ఈ డీల్ దేశంలోని చిన్న రైతులపై తీవ్ర ప్రభావం చూపుతుందని ఆరోపించారు. పశ్చిమాసియా యుద్ధం వల్ల దేశంలో ఇంధన, గ్యాస్ కొరత ఏర్పడవచ్చని అన్నారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ అనుమతి లేకుండా భారత్ ఏ దేశం నుంచీ చమురు కొనలేదని ఎద్దేవా చేశారు. చమురు, గ్యాస్ ఎక్కడ కొనాలో చెప్పడానికి అసలు డొనాల్డ్ ట్రంప్ ఎవరని ప్రశ్నించారు. దేశ డేటాను అమెరికాకు అప్పగించారని, దేశీయ ప్రయోజనాలకు హాని కలిగించే విధంగా వ్యవసాయ రంగాన్ని సరళీకరించారని మోదీ సర్కార్‌పై మండిపడ్డారు. ప్రధాని మోదీ ట్రంప్ ఆదేశాల మేరకే పనిచేస్తారని, రాబోయే నెలల్లో పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు భారీగా పెరుగుతాయని అన్నారు..

# విధ్వంసమే జగన్‌కు తెలుసు!

-మొదటిపేజీ తరువాయి

రామమందిరం, ఇఅఅ, వక్ఫ్ బిల్లు సవరణ, మతమార్పిడి వ్యతిరేక చట్టాలు వంటి అనేక అంశాలపై రాజకీయ పార్టీల మధ్య విభేదాలు వచ్చినా ఎక్కడా ఏకాభిప్రాయం రాలేదని అన్నారు. అయితే అమరావతి చట్టబద్ధత విషయంలో దేశంలోని 50కి పైగా రాజకీయ పార్టీలు మద్దతు తెలపగా కేవలం వైసీపీ మాత్రమే వ్యతిరేకించి పార్లమెంట్‌లో వాకౌట్ చేసిందని విమర్శించారు. తెలుగు జాతి రాజధాని అమరావతిపై జగన్మోహన్ రెడ్డికి ఉన్న కక్ష చరిత్ర చూస్తే అర్థమవుతుందని, చంద్రబాబు ఎప్పుడూ ఏకపక్ష నిర్ణయాలు తీసుకోకుండా 5 కోట్ల మంది ఆంధ్రుల అభివద్ధినే దష్టిలో పెట్టుకుని నిర్ణయాలు తీసుకున్నారని చెప్పారు. 2014లో రాష్ట్ర విభజన సమయంలో కూడా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు నష్టం జరగకుండా చివరి నిమిషం వరకు పోరాడిన నాయకుడు చంద్రబాబేనని గుర్తుచేసి, అడ్డగోలుగా రాష్ట్రాన్ని విడదీసి ఆంధ్రప్రదేశ్‌కు రాజధాని లేకుండా చేశారని విమర్శించారు. ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన వెంటనే ప్రాంతాలు, వర్గాల మధ్య విభేదాలు రాకుండా అన్ని రాజకీయ పార్టీలను ఒక తాటిపైకి తీసుకొచ్చి, హైదరాబాద్‌లో 13 గంటల పాటు ఎమ్మెల్యేలతో చర్చలు జరిపి అందరి అభిప్రాయంతోనే అమరావతిని రాజధానిగా ప్రకటించారని తెలిపారు. ఆ సమయంలో వైసీపీ కూడా అమరావతికి సంపూర్ణ మద్దతు తెలిపిందని, "ఇక్కడే ఇల్లు కట్టుకుంటాను, రాజధానిని మార్చను" అన్న జగన్ అధికారంలోకి వచ్చాక మాట మార్చి అమరావతిని శ్మశానం, ఎడారి అంటూ



దూషించారని, ఒక జాతి, కులంపై నీచ వ్యాఖ్యలు చేయించారని మండిపడ్డారు. అమరావతిలో అవినీతి జరిగిందని ఆరోపించినా ఒక్కటి కూడా నిరూపించలేకపోయారని అన్నారు. మూడు రాజధానుల పేరుతో రాయలసీమ, కోస్తాంధ్ర, ఉత్తరాంధ్ర ప్రాంతాల మధ్య చిచ్చు పెట్టారని, విశ్వసనీయత గురించి మాట్లాడే నైతిక హక్కు జగన్‌కు లేదని, రాజధాని విషయంలో తొమ్మిది సార్లు మాట మార్చారని విమర్శించారు. ప్రజల ఆనందాన్ని చెడగొట్టేందుకు "మావిగన్" అనే కొత్త నాటకంతో డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని, జగన్‌కు వైసీపీలోనే మద్దతు లేదని, ప్రజలు ప్రశ్నిస్తే రాజకీయాల్లో ఉండలేరని హెచ్చరించారు. అమరావతి తెలుగు ప్రజల భవిష్యత్తు అని స్పష్టం చేసిన అచ్చెన్నాయుడు, అమరావతిని ఆర్థిక శక్తిగా మార్చి అన్ని ప్రాంతాలను సమానంగా అభివద్ధి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రులు బీసీ జనార్ధన్ రెడ్డి, అనగాని సత్యప్రసాద్ పాల్గొన్నారు.

# జీవితంలో ఓటమి సహజం ఆత్మహత్యలు పరిష్కారం కాదు

"ఎన్నికలకు ముందు ఏ తప్పూ చేయని మా పెద్దాయన (చంద్రబాబు)ను అక్రమంగా జైలులో పెట్టారు. ఏ తప్పూ చేయకుండా జైలులో పెట్టినందుకు నేను తీవ్రంగా బాధపడ్డాను. కానీ, ఆ క్లిష్ట సమయంలో ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు ప్రజలంతా మా కుటుంబానికి అండగా నిలబడ్డారు. నాడు అండగా నిలిచిన ప్రతి ఒక్కరికీ జీవితాంతం రుణపడి ఉంటాను" అని ఏపీ విద్యా, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ ఉద్వేగంగా అన్నారు. కర్ణాటకలోని రాయచూర్ జిల్లా సింధనూరులో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా తన తండ్రి అరెస్టు నాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. సమాజంలో నైతిక విలువల ఆవశ్యకత గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.

**కర్ణాటకలో ఘన స్వాగతం**

మంత్రి నారా లోకేశ్ ఉదయం కర్ణాటకలోని సింధనూరుకు చేరుకున్నారు. స్థానిక తెలుగు యువత ఆయనకు ఘన స్వాగతం పలికింది. భారీ గజమాలతో లోకేశ్‌ను సత్కరించారు. యువగళం జెండాలు చేతబూని 'జై లోకేశ్' అంటూ నినాదాలు చేశారు. సింధనూరులోని ఎంజీ సర్కిల్ నుంచి గంగావతి రోడ్డు వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో కేంద్ర మంత్రులు హెచ్.డీ కుమారస్వామి, సంజయ్ సేథ్ పాల్గొన్నారు. ఉత్సాహంగా సాగిన ఈ ర్యాలీలో ప్రజలందరికీ అభివాదం చేస్తూ లోకేశ్, కేంద్ర మంత్రులు ముందుకు సాగారు.

**ఎన్టీఆర్ విగ్రహం, సైనిక్ స్కూల్ ఆవిష్కరణ**

ర్యాలీ అనంతరం హోసల్లీ క్యాంప్ గంగావతి రోడ్డులోని కమ్మవారి కల్యాణ మండపం వద్దకు చేరుకున్నారు. అక్కడ స్వర్గీయ ఎన్టీఆర్ కాంస్య విగ్రహాన్ని కేంద్ర మంత్రులతో కలిసి లోకేశ్ ఆవిష్కరించారు. అనంతరం హోసల్లీ క్యాంప్‌లో నూతనంగా నిర్మించిన 'శ్రీకృష్ణదేవరాయ సైనిక్ స్కూల్'ను ప్రారంభించారు. సైనిక్ స్కూల్ హాస్టల్ భవనాన్ని కూడా ప్రారంభించారు. స్థానిక తెలుగు వారి యాజమాన్యంలోని విద్యా సంస్థకు కేంద్ర ప్రభుత్వం ఈ సైనిక్ స్కూల్‌ను మంజూరు చేయడం విశేషం.

**నాడు నా భార్య బ్రాహ్మణి అడిగిన ప్రశ్న**

చంద్రబాబు అరెస్టు నాటి కష్టకాలాన్ని లోకేశ్ గుర్తు



చేసుకున్నారు. అక్రమ అరెస్టును నిరసిస్తూ కర్ణాటక తెలుగు ప్రజానీకం పెద్ద ఎత్తున ర్యాలీలు చేశారని ఆయన గుర్తు చేశారు. వారి రుణం తీర్చుకునేందుకే ఇక్కడికి వచ్చినట్లు తెలిపారు. "పెద్దాయనను జైలులో పెట్టగానే, మనకు ఈ రాజకీయాలు అవసరమా? అని నా భార్య బ్రాహ్మణి నన్ను అడిగింది" అని లోకేశ్ చెప్పారు. "అందుకు తాను ఒకటే సమాధానం చెప్పానన్నారు. ప్రపంచంలో ఉన్న తెలుగోళ్లంతా మనకు అండగా నిలబడ్డారని బదులిచ్చానని" ఆయన వివరించారు. తెలుగు ప్రజలు ఎక్కడున్నా, వారికి తెలుగుదేశం పార్టీ అండగా నిలుస్తుందని లోకేశ్ భరోసా ఇచ్చారు.

**ఆ పదాలకు ఫుల్ స్టాప్ పెట్టాలి**

సమాజంలో నైతిక విలువలు బాగా పడిపోతున్నాయని లోకేశ్ ఆవేదన వ్యక్తం చేశారు. నైతిక విలువల కోసమే ప్రముఖ ప్రవచనకర్త చాగంటి కోటేశ్వరరావును ప్రభుత్వ సలహాదారునిగా నియమించుకున్నామని చెప్పారు. తెలుగు వాడుక భాషలో మహిళలను అవమానించేలా కొన్ని పదాలు వాడుతున్నామన్నారు. 'గాజులు తొడుక్కున్నావా?', 'అమ్మాయిలా ఏడవొద్దు' వంటి పదాలను ఇకపై ఎవరూ వాడొద్దన్నారు. ఇలాంటి కించపరిచే పదాలకు వెంటనే ఫుల్ స్టాప్ పెట్టాలని ఆయన పిలుపునిచ్చారు.

**'తల్లికి చెప్పలేని పని చేయొద్దు'**

తాను ఎప్పుడూ చాగంటి మాటలను అనుసరిస్తానని లోకేశ్ చెప్పారు. "తల్లికి చెప్పలేని ఏ పనీ మనం చేయొద్దు" అని ఆయన సూచించారు. మనం ఏ నిర్ణయం తీసుకున్నా, అది మన తల్లికి చెప్పగలమా లేదా అని ముందుగా ఆలోచించాలన్నారు. నేటి సమాజంలో పిల్లలు చాలా సున్నితంగా మారిపోయారని ఆందోళన వ్యక్తం చేశారు. కేవలం ఒక్క పరీక్షలో ఫెయిల్ అయితేనే, ఆత్మహత్య చేసుకునే పరిస్థితి చూస్తున్నామన్నారు. జీవితంలో ఓటమి సహజమని, దాని ద్వారానే ఎన్నో గుణపాఠాలు నేర్చుకోవాలని, ఆత్మహత్యలు పరిష్కారం కాదని యువతకు లోకేశ్ దిశానిర్దేశం చేశారు.

# హిందుత్వ ముద్ర కోసం భూమన ఆరాటం

**తిరుపతి :** ఆధ్యాత్మిక నగరి తిరుపతి రాజకీయాలు ఎప్పుడూ ఆసక్తికరంగానే ఉంటాయి. అయితే, గత కొంతకాలంగా వైసీపీ సీనియర్ నేత, టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి చుట్టూ తిరుగుతున్న రాజకీయ పరిణామాలు ఇప్పుడు చర్చనీయాంశంగా మారాయి. తనపై ఉన్న 'హిందూ వ్యతిరేకి' ముద్రను చెరిపేసుకునేందుకు భూమన వేస్తున్న అడుగులు, తాజాగా జరిగిన ఒక ముస్లిం దంపతుల మత మార్పిడి ఉదంతం రాజకీయ వర్గాల్లో వేడి పుట్టిస్తోంది. తిరుపతికి చెందిన యాలమూరి శ్రీనివాస్‌రెడ్డి, పుష్ప దంపతులు ఉపాధి కోసం సుమారు 27 ఏళ్ల క్రితం సౌదీ అరేబియా వెళ్లారు. అక్కడ ఉన్న కాలంలో వారు ఇస్లాం మతాన్ని స్వీకరించి, తమ పేర్లను అబ్దుల్లా, అమీనాగా మార్చుకున్నారు. అన్ని అధికారిక పత్రాల్లోనూ అవే పేర్లతో కొనసాగారు. 2015లో భారతదేశానికి తిరిగి వచ్చిన వీరు తిరుపతిలోని పెద్దకాపు వీధిలో నివాసం ఉంటున్నారు. ఈ విషయం తెలుసుకున్న భూమన కరుణాకర్ రెడ్డి, స్వయంగా వారి ఇంటికి వెళ్లి పలుమార్లు చర్చలు జరిపారు. హిందూ ధర్మం విశిష్టతను వారికి వివరించి, తిరిగి స్వధర్మానికి రావాలని ప్రేరేపించారు. ఫలితంగా, భూమన నివాసంలో వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య ఆ దంపతులు తిరిగి హిందూ మతాన్ని స్వీకరించారు. అబ్దుల్లా మళ్ళీ శ్రీనివాస్‌రెడ్డిగా, అమీనా పుష్పగా తమ మూలాల్లోకి వచ్చారు. వైఎస్




కుటుంబానికి అత్యంత సన్నిహితుడైన భూమనపై ప్రత్యర్థులు మొదటి నుంచీ ఒకే రకమైన దాడి చేస్తున్నారు. ఆయన నాస్తికుడని, దేవుడిని నమ్మరని, లోలోపల క్రైస్తవ మతాన్ని ప్రోత్సహిస్తారని రాజకీయ విమర్శలు నిత్యం వినిపిస్తుంటాయి. ముఖ్యంగా టీటీడీ చైర్మన్‌గా ఉన్న సమయంలోనూ ఆయనపై అనేక ఆరోపణలు వచ్చాయి. ఈ నేపథ్యంలో, ఒక ముస్లిం జంటను హిందూ మతంలోకి తీసుకురావడం ద్వారా తనపై ఉన్న వ్యతిరేక ప్రచారానికి భూమన గట్టి కౌంటర్ ఇచ్చే ప్రయత్నం చేశారని విశ్లేషకులు భావిస్తున్నారు. భూమన కరుణాకర్ రెడ్డి టీటీడీ చైర్మన్‌గా ఉన్న సమయంలో ఒక కీలక నిర్ణయం తీసుకున్నారు. తిరుమల ఆస్థాన మండపంలో 90 మంది పీఠాధిపతులు, మఠాధిపతులతో నిర్వహించిన వేద విద్వత్ సదస్సులో ఒక తీర్మానం చేశారు. ఇతర మతాల నుంచి హిందూ మతంలోకి రావాలనుకునే వారికి తిరుమల శ్రీవారి సన్నిధినే వేదికగా చేయాలని, శ్రీవారే వారికి దిక్సూచి కావాలని ఆయన సంకల్పించారు. అయితే, ఈ లోపే ప్రభుత్వం మారిపోవడం, తదుపరి వచ్చిన కూటమి ప్రభుత్వం దీనిపై పెద్దగా ఆసక్తి చూపకపోవడంతో ఆ ప్రక్రియ ఆగిపోయింది. ఇప్పుడు వ్యక్తిగత స్థాయిలో ఆయన ఈ కార్యక్రమాలు చేపడుతున్నారు. ప్రస్తుతం తిరుమల లడ్డూ ప్రసాదం నెయ్యి కల్తీ వ్యవహారం దేశవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తోంది. ఈ వివాదంలో అప్పటి టీటీడీ బోర్డు పైనా, వైసీపీ ప్రభుత్వం పైనా హిందూ సమాజంలో తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది. సరిగ్గా ఇలాంటి క్లిష్ట సమయంలో భూమన ఇలాంటి మత పునఃస్వీకరణ కార్యక్రమాలు చేపట్టడం వెనుక రాజకీయ ప్రయోజనాలున్నాయని రాజకీయ పండితులు అభిప్రాయపడుతున్నారు. వైసీపీపై పడిన 'హిందూ వ్యతిరేక' ముద్రను తొలగించుకోవడానికి భూమన కరుణాకర్ రెడ్డి చేస్తున్న ఈ ప్రయత్నాలు క్షేత్రస్థాయిలో ఎంతవరకు ప్రభావం చూపుతాయన్నది ప్రశ్నార్థకమే. మత మార్పిడి చేసుకున్న దంపతులు భూమన కృషిని కొనియాడుతున్నప్పటికీ.. సాధారణ భక్తులు, రాజకీయ ప్రత్యర్థులు దీనిని కేవలం డ్యామేజ్ కంట్రోల్ చర్యగానే చూస్తున్నారు.

## ప్రభుత్వం నిర్దేశించిన సమయానికి అమరావతి పనులు పూర్తికావాల్సిందే

-మొదటిపేజీ తరువాయి

రాజధానిలో వివిధ దశల్లో రూ.57,821 కోట్ల విలువైన పనులు ఉండగా... వాటిల్లో రూ. 50, 943 కోట్ల పనులు గ్రౌండ్ అయ్యాయని అధికారులు సీఎంకు వివరించారు. హౌసింగ్, రోడ్లు, ట్రంక్ ఇన్ఫ్రాస్ట్రక్చర్, ఎల్పీఎస్ మౌళిక సదుపాయలతో పాటు అసెంబ్లీ, హైకోర్టు, సచివాలయం వంటి ఐకానిక్ భవనాల నిర్మాణ పనుల పురోగతిని సీఎం సమీక్షించారు. ప్రస్తుతం రాజధాని నిర్మాణ పనుల్లో మొత్తంగా 20 వేల మంది కార్మికులు, నిపుణులు పని చేస్తున్నారని అధికారులు తెలిపారు. అలాగే ఏ నిర్మాణ సంస్థ ఎంత మేర పనులు చేసింది...లక్ష్యాన్ని ఎంత మేరకు చేరుకున్నారనే విషయంలో పనుల వారీగా సీఎం చర్చించారు. పనుల్లో జాప్యం చేస్తున్న కాంట్రాక్ట్ సంస్థల తీరు పట్ల సీఎం అసంతప్తి వ్యక్తం చేశారు. ఈ క్రమంలో నిర్మాణ పనులకు అవసరమైన మ్యాన్ పవర్ విషయంలో కొన్ని ఇబ్బందులు ఉన్నాయని కాంట్రాక్టర్లు సీఎం దష్టికి తెచ్చారు. వివిధ రాష్ట్రాల్లో ఎన్నికలు జరుగుతున్న దష్ట్యా చాలా మంది కార్మికులు వెళ్లారని నిర్మాణ సంస్థ ప్రతినిధులు చెప్పారు. స్థానికంగా నైపుణ్యమున్న మ్యాన్ పవర్ ఎంత వరకు అందుబాటులో ఉంటుందో చూసి వినియోగించుకోవాలని సీఎం సూచించారు. రాజధాని పనుల్లో ఎంత మెషినరీని వినియోగిస్తున్నారనే అంశం పైనా సీఎం ఆరా తీశారు. రాజధాని పనుల్లో 5,580 మెషినరీ అవసరముండగా... ప్రస్తుతం 3767 మెషనరీ ఉందని అధికారులు వివరించారు. ఇవి కాకుండా హాట్ మిక్స్ 16, వెట్ మిక్స్ మెషిన్లు 36, ఆర్ఎంసీ మిషన్లు 34 ఉన్నాయని తెలిపారు. వారం, నెల వారీగా టార్గెట్‌లు పెట్టుకుని రాజధాని పనులు చేపట్టాలని సీఎం ఆదేశించారు. ప్రస్తుతం జరుగుతున్న పనులను... నిర్దేశించుకున్న టార్గెట్లను విశ్లేషిస్తే... వారానికి రూ. 941 కోట్ల విలువైన పనులు పూర్తి కావాల్సి ఉందని ముఖ్యమంత్రి అన్నారు. వచ్చే వర్షా కాలంలో పనులకు ఆటంకం కలిగే అవకాశం ఉంది కాబట్టి... ఆలోగానే చేపట్టాల్సిన పనులను జాప్యం లేకుండా పూర్తి చేయాలని సీఎం ఆదేశించారు. ఎక్కువ ప్రాజెక్టులను చేపడుతున్న నిర్మాణ సంస్థలు మరింతగా దష్టిని కేంద్రీకరించి పనులు చేయాలన్నారు. రాజధాని నిర్మాణానికి నిధుల కొరత లేదని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ..."రాజధాని నిర్మాణమనేది కేవలం ఒక కాంట్రాక్ట్ వర్క్‌గా చూడొద్దు... ఇప్పుడు పనులు చేపట్టే వారంతా చరిత్రలో భాగస్వాములువుతున్నట్టే. నిర్మాణ సంస్థలుగా ఎన్నో ప్రాజెక్టులు చేసి ఉంటారు. కానీ రాజధాని నగరాన్ని నిర్మించే అవకాశం అందరికీ దక్కదు. రాజధానిని అద్భుతంగా, వినూత్నంగా నిర్మించేందుకు అపార అవకాశాలున్నాయి. అమరావతిని ఫ్యూచర్ సిటీగా నిర్మించాలనే ప్రభుత్వ ఆలోచనను క్షేత్రస్థాయిలో అమలు చేసి చూపాలి. నాణ్యతతో నిర్మాణాలు ఉండాలి... కాస్ట్ ఎఫెక్టివ్ చర్యలు తీసుకోవాలి. గ్రీన్ ఎనర్జీ, టెక్నాలజీ వంటి వాటిని వినియోగించుకోవాలి. రాజధాని ప్రతిష్టను పెంచేలా ఎవరికైనా ఆలోచనలు వస్తే వాటిని ప్రభుత్వంతో పంచుకోవచ్చు. ప్రభుత్వం నిర్ధేశించిన సమయానికి నిర్మాణం పూర్తి చేసి తీరాల్సిందే.. ఈ విషయంలో ఏ మాత్రం రాజీ ఉండదు. మ్యాన్ పవర్ ఇంకా పెంచుకోవాల్సిన అవసరం ఉంది... ప్రతీ నిర్మాణం సకాలంలో పూర్తి చేసి ప్రారంభించుకోవాలి" అని ముఖ్యమంత్రి చెప్పారు. రాజధాని పనులకు అవసరమైన ఇసుక, గ్రావెల్ సరఫరా విషయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఇసుక, గ్రావెల్ కొరత కారణంగా నిర్మాణ పనుల్లో జాప్యం జరిగే పరిస్థితి రాకూడదని సీఎం స్పష్టం చేశారు. కష్ణా జిల్లాలో ఫారెస్ట్ అధికారుల కారణంగా గ్రావెల్ సరఫరాలో కొంత ఇబ్బంది ఉందని.. జిల్లా కలెక్టర్ పరిస్థితిని అర్థం చేసుకుంటున్నా... ఫారెస్ట్ అధికారులతోనే అసలు సమస్య వస్తోందనే విషయం సమావేశంలో సీఎం దష్టికి వచ్చింది. దీనిపై సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజధాని నిర్మాణ పనులకు అవసరమైన ఇసుక, గ్రావెల్ వంటివి గ్రీన్ ఛానెల్ ద్వారా వెళ్లాలని.. ఎవరి ఒత్తిళ్లకూ గురి కావాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. ఈ విషయంలో ఎవరైనా ఇబ్బంది పెట్టే ప్రయత్నం చేస్తే కఠినంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. ఈ మేరకు కష్ణా, గుంటూరు, ఎన్టీఆర్ జిల్లాల కలెక్టర్లతో మాట్లాడాలని ఉన్నతాధికారులకు ముఖ్యమంత్రి సూచించారు. సమావేశంలో మంత్రి నారాయణ, సీఆర్డీఏ, ఏడీసీ విభాగాల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## భానుడి భగభగలు

-మొదటిపేజీ తరువాయి

అవకాశం: ఇక ఆదివారం శ్రీకాకుళం జిల్లా ఆముదాలవలస, బూర్జ, హిరమండలం, జలుమూరు, లక్ష్మీనర్సుపేట, పాతపట్నం, సారవకోట, సరుబుజ్జిలి మండలాలు, విజయనగరం జిల్లా గుర్ల, సంతకవిటి మండలాలు, పార్వతీపురం మన్యం జిల్లా పాలకొండ, సీతంపేట మండలాలు, పోలవరం జిల్లా గంగవరం, కూనవరం మండలాలు, తూర్పుగోదావరి జిల్లా గోకవరం మండలాల్లో తీవ్రవడగాల్పులు వీచే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. సోమవారం నుంచి ఉత్తరాంధ్రలో మూడురోజులపాటు అక్కడక్కడ పిడుగులతో కూడిన వర్షాలుకురిసే అవకాశం ఉందని తెలిపారు. భిన్న వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

**ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచన:**

దక్షిణ కోస్తాంధ్ర, దాని పరిసర ప్రాంతాలపై ఉపరితల ఆవర్తనము విస్తరించి ఉందని విపత్తు నిర్వహణ సంస్థ అధఇకారులు తెలిపారు. శనివారం నెల్లూరు జిల్లా గూడూరులో 41.2 డిగ్రీలు, తిరుపతి జిల్లా రేణిగుంటలో 41.1 డిగ్రీలు, కృష్ణా జిల్లా పెద్దపారుపూడిలో 40.9 డిగ్రీలు, చిత్తూరు జిల్లా నగరిలో 40.4 డిగ్రీలు,మన్యం జిల్లా వీరఘట్టంలో 40.3 డిగ్రీలు, విజయనగరం జిల్లా గుర్లలో 40.1 డిగ్రీల చొప్పున గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదైనట్లు వెల్లడించారు. వడగాలులు వీస్తున్నందున మహిళలు, పిల్లలు, వృద్ధులు సరైన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.

## విద్యార్థులకు కెరీర్ గైడెన్స్, టెక్నాలజీకి అనుగుణంగా స్కిల్స్

-మొదటిపేజీ తరువాయి

ప్రపంచంలో ఏ దేశానికి వెళ్లినా టెక్నాలజీలో మన తెలుగు వారు ఉంటారని తెలియజేశారు. ప్రభుత్వం ప్రొత్సాహంతో రాష్ట్రానికి టెక్నికల్ హబ్?గా మార్చేందుకు ప్రణాళికలు రుపొందించడం జరిగిందని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. టెక్నాలజీకి అమలుకు సీఎం చంద్రబాబు అధిక ప్రాధాన్యత ఇస్తారని మంత్రి తెలిపారు. దాదాపు 25 యేళ్ల క్రితమే సీఎం చంద్రబాబు టెక్నాలజీ గురించి మట్లాడారని మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు.

**ఏఐపై అవగాహన పెంచేందుకే:**

ఏఐ సహాయంతో పది మంది చేసే పనిని ఒక్కరే చేయగలరని ఏపీ డిజిటల్ టెక్నాలజీ ఇండస్ట్రీ ఛైర్మన్ శ్రీధర్ కొసరాజు అన్నారు. ఏఐ ద్వారా రాబోయే సవాళ్లను ఎదుర్కొవాడనికి ముందుగానే మనం సిద్ధంగా ఉండాలని ఆయన గుర్తు చేశారు. సీఎస్ఈ గ్రాడ్యుయ్యేట్?లు కేవలం ప్రోగ్రామింగ్ స్టాఫ్?వేర్?ను నేర్చుకోవడం కాకుండా డిజైన్ సిస్టమ్?తో పాటు డొమైన్ నైపుణ్యాలను మెరుగు పరచుకోవాలన్నారు. విద్యార్థులు ఏఐలో మరింత పరిణితిని సాధించాల్సి ఉందన్నారు. ప్రస్తుతం ఉన్న పోటీ ప్రపంచంలో ఏఐతో పోటీ తప్పని పరిస్థితిగా మారిందని వివరించారు. విద్యార్థుల్లో ఏఐపై అవగాహన పెంచేందుకు ఈ సమ్మిట్?ను నిర్వహించడం జరిగిందని ఈ సందర్భంగా ఏపీ డిజిటల్ టెక్నాలజీ ఇండస్ట్రీ ఛైర్మన్ శ్రీధర్ కొసరాజు వెల్లడించారు. హాజరైన 30 మంది గ్లోబల్ ఏఐ నిపుణులు: ఈ సమ్మిట్?లో సాంకేతిక రంగానికి సంబంధించి సంస్థలు నుంచి 30 మంది గ్లోబల్ ఏఐ నిపుణులు పాల్గొన్నారు. సాంకేతికతకు సంబంధించి పలు సెషన్స్ నిర్వహించి ఏఐపై విద్యార్థులకు నిపుణుల సలహాలు, సూచనలు ఇచ్చారు. అలాగే ఏఐపై సమ్మిట్?లో లేవనెత్తిన ప్రశ్నలకు నిపుణులు సమాధానాలను ఇచ్చారు. ఈ సదస్సుకు నగరంలోని పలు యూనివర్సిటీలు, కళాశాలలకు చెందిన విద్యార్థులు హాజరయ్యారు. ఏఐతో భవిష్యత్తులో ఎలాంటి అవకాశాలు లభిస్తాయి, ఈ రంగం వైపు వెళితే కలిగే ప్రయోజనాల గురించి నిపుణులు విద్యార్థులకు వివరించారు. ప్రతి అయిదేళ్లకోసారి టెక్నాలజీ రంగంలో విప్లవాత్మకమైన మార్పులు వస్తున్నాయని ఏఐ సమ్మిట్?కు హాజరైన విద్యార్థులు అన్నారు. ఇప్పటి వరకు సాఫ్ట్?వేర్ రంగమే అనేక మందికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తుందని, ఏఐ వచ్చిన తర్వాత ఉద్యోగాలు కొల్పోతున్నారనే వార్తలు వింటున్నామని అన్నారు. అయితే ఏఐ ద్వారా ఉద్యోగాల కల్పన జరుగుతుందనే ఎవరూ చెప్పడం లేదన్నారు. ఈ సమ్మిట్?లో ఏఐ ద్వారా వచ్చే నష్టాలతో పాటు, ఉద్యోగల కల్పన గురించి కూడా తెలుసుకోవడం చాలా సంతోషంగా ఉందని విద్యార్థులు ఆశాభావం వ్యక్తం చేశారు. టెక్నాలజీ రంగంలో ఏఐ విప్లవాత్మకమైందని విద్యార్థులంతా భావించారు.

# తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ గా బి.ఆర్.నాయుడు ను వెంటనే తొలగించాలని డిమాండ్ చేస్తున్న కాటసాని రామిరెడ్డి



**బనగానపల్లె ఎప్రిల్ = 4** ప్రజా జ్యోతి ప్రతినిది బనగానపల్లె పట్టణం ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన బనగానపల్లె మాజీ ఎమ్మెల్ కాటసాని రామిరెడ్డి అనంతరం ఆయన మాట్లాడుతు హిందువుల దేవదేవుడు కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ చైర్మన్ గా బి.ఆర్ నాయుడు ను వెంటనే తొలగించాలన్నారు రాసలీలలు,అనైతిక కార్యక్రమాలకు పాల్పడిన బి.ఆర్.నాయుడు చైర్మన్ గా వెంటనే దిగిపోవాలి అలాంటి వ్యక్తి మీద ఎలాంటి చర్యలు చంద్రబాబు తీసుకోకపోవడం విడ్డూరంగా ఉందిఅంన్నారు ప్రపంచ వ్యాప్తంగా ఉన్న హిందువుల మనోభావాలు దెబ్బతింటున్న కూడా కూటమి ప్రభుత్వానికి చీమ కుట్టినట్లు కూడా లేదు అన్నారు తిరుమల పవిత్రతను కాపాడి బి.ఆర్ నాయుడు ను వెంటనే తొలగించాలని వైఎస్సార్సీపీ డిమాండ్ చేశారు బనగానపల్లె మండలం పలుకూరు గ్రామం శివాలయం కు చెందిన భూముల్లో అక్రమ మైనింగ్ కు పాల్పడుతున్న టీడీపీ నాయకులుచోద్యం చూస్తున్న దేవాదాయ శాఖ ,మైనింగ్ శాఖ కోట్లాది రూపాయలు జేబుల్లో నింపుకొంటున్న టీడీపీ నాయకులు ఈ కార్యక్రమంలో అవుకు మండల వైఎస్సార్సీపీ కన్వీనర్ కాటసాని తిరుపాల్ రెడ్డి అవుకు పట్టణ మాజీ సర్పంచు దుగ్గి రెడ్డి రవీంద్ర రెడ్డి బనగానపల్లె వైఎస్సార్సీపీ కన్వీనర్ సన్నల జనార్దన్ రెడ్డి అబ్దుల్ ఖైర్ సిద్దంరెడ్డి రామ్మెహన్ రెడ్డి యగంటి దేవస్థానం మాజీ చైర్మన్ తోట బుచ్చిరెడ్డి అబ్దుల్ ఫైజ్ అంబటి రవికుమార్ రెడ్డి రామన్న వాయునంద గౌడ్ వైసీపి నాయకులు తదితరులు పాల్గోన్నారు

## గ్రామ పంచాయతీలకు ప్రత్యేక అధికారుల నియామకం

**ప్రజా జ్యోతి న్యూస్, చెన్నూరు, ఏప్రిల్ 4** సర్పంచుల పదవీకాలం ఈనెల రెండో తేదీ పదవీకాలం ముగియడంతో ప్రత్యేక అధికారుల పాలన భాగంగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చేకూరి ఆదేశాల మేరకు మండలంలో అన్ని గ్రామ పంచాయతీలకు ప్రత్యేక అధికారులను నియమించడం జరిగింది ఇందులో భాగంగా చెన్నూరు మేజర్ పంచాయతీకి కడప పి ఎల్ పి ఓ విజయ భాస్కర్ ను, కొండపేటకు చెన్నూరు ఎంపీడీవో కిరణ్ మోహన్ రావు, రమణ పల్లెకు తాసిల్దార్ విజయ్ కుమారి, ఉప్పరపల్లి, రాచినాయ పల్లి గ్రామాలకు వ్యవసాయ అధికారి శ్రీదేవి , ముళ్ళ పల్లె , శివాల పల్లె గ్రామాలకు గ్రామాలకు డిప్యూటీ ఎంపీడీవో రామ్మోహన్ రెడ్డి, గుర్రంపాడు పశు వైద్యాధికారి ప్రవీణ్ కుమార్ రెడ్డి. కుక్కరాయపల్లె. బలసింగాయ పల్లె లకు ఎంఈఓ 2 సునీతను ప్రభుత్వం నియమించింది. ప్రభుత్వంగా గ్రామ పంచాయతీలకు ఎన్నికలు నిర్వహించి కొత్త పాలకవర్గం ఏర్పడే వరకు మీరు ఆయా గ్రామ పంచాయతీలకు ప్రత్యేక అధికారులుగా ఉంటారు .

## లక్ష్మీపురం పంచాయతీకి ప్రత్యేక పాలన

**ప్రత్యేక అధికారిగా బాధ్యతలు స్వీకరించిన ఎంపీడీవో విజయ దత్తు**



**ఎటపాక, ఏప్రిల్ 04 (ప్రజాజ్యోతి):** ఎటపాక మండలం లక్ష్మీపురం గ్రామ పంచాయతీలో పాలనా పగ్గాలు ప్రత్యేక అధికారి చేతికి వెళ్లాయి. శనివారం లక్ష్మీపురం పంచాయతీ కార్యాలయంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) ఎల్. విజయ దత్తు ప్రత్యేక పాలనా అధికారిగా బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతల స్వీకార సందర్భంగా తెలుగుదేశం పార్టీ ఎటపాక మండల ప్రధాన కార్యదర్శి కణితి మధు, గ్రామ కమిటీ అధ్యక్షుడు ఉండేటి రమేష్, మాజీ సర్పంచ్ పెనుబల్లి సీతయ్య తదితరులు ఎంపీడీవో విజయ దత్తును కలిసి పుష్పగుచ్ఛం అందించి, శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ప్రస్తుత సర్పంచ్ పదవీకాలం ఏప్రిల్ 2తో ముగియడంతో, తదుపరి ఎన్నికలు జరిగే వరకు ప్రభుత్వ నిబంధనల మేరకు పరిపాలన బాధ్యతలను ప్రత్యేక అధికారికి అప్పగించారు. ఈ మేరకు విజయ దత్తు బాధ్యత పత్రాలపై సంతకం చేసి అధికారికంగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా కణితి మధు మాట్లాడుతూ.. లక్ష్మీపురం పంచాయతీలో ప్రస్తుతం నీటి సరఫరా, డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, ఈ సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని కోరారు. దీనిపై ప్రత్యేక అధికారి స్పందిస్తూ.. ప్రజలకు అందుబాటులో ఉండి, క్షేత్రస్థాయిలో ఉన్న సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బాదావత్ స్వామి, పంచాయతీ సచివాలయ సిబ్బంది మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి పర్యటనకు సన్నాహాలు వేగవంతం

**సభా వేదిక, హెలిప్యాడ్ ప్రదేశాల పరిశీలన**



**బాపట్ల ఏప్రిల్ 4 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఏప్రిల్ 9న జరిగే బాపట్ల జిల్లా పర్యటన నేపథ్యంలో ఏర్పాట్లు వేగంగా కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ ఐపీఎస్ శనివారం సంబంధిత అధికారులతో కలిసి వేమూరు నియోజకవర్గ పరిధిలో విస్తృతంగా పర్యటించారు.భట్టిప్రోలు, కొల్లూరు మండలాల్లో సభా వేదిక, హెలిప్యాడ్ ఏర్పాటుకు అనువైన ప్రదేశాలను పరిశీలించిన ఎస్పీ, ముఖ్యంగా జాతీయ రహదారి సమీపంలోని సూరేపల్లి, చినపులివర్రు గ్రామ పరిసరాలను పరిశీలించారు. డ్రోన్ సహాయంతో ప్రాంతాన్ని సమగ్రంగా అంచనా వేసి, భద్రతా ఏర్పాట్లు, రాకపోకలు, పార్కింగ్ వంటి అంశాలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు.స్థానిక ప్రజలు, ప్రజాప్రతినిధులతో మాట్లాడిన ఎస్పీ, ముఖ్యమంత్రి పర్యటన విజయవంతంగా నిర్వహించేందుకు అవసరమైన చర్యలను వేగవంతం చేయాలని సూచించారు. కార్యక్రమంలో వేమూరు ఎమ్మెల్యే నక్క ఆనందబాబు, రేపల్లె డీఎస్పీ శ్రీనివాసరావు, ఆర్డీవో శ్రీదేవి, పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

## ప్రత్యేక అధికారి పాలనలోకి గౌరీదేవిపేట, నల్లకుంట పంచాయతీలు

**బాధ్యతలు స్వీకరించిన డిప్యూటీ తహశీల్దార్ జి. నాగేశ్వరరావు**

**పుష్పగుచ్ఛం అందించి సన్మానించిన వైస్ ఎంపీపీ దొంతు మంగేశ్వరరావు**

**గ్రామ కమిటీ అధ్యక్షుడు అమరవరపు రాము**



**ఎటపాక, ఏప్రిల్ 04 (ప్రజాజ్యోతి):** ఎటపాక మండల పరిధిలోని గౌరీదేవిపేట, నల్లకుంట గ్రామ పంచాయతీల పాలన శనివారం నుంచి ప్రత్యేక అధికారి చేతుల్లోకి వెళ్లింది. ప్రస్తుత సర్పంచ్‌ల పదవీకాలం ఏప్రిల్ 2తో ముగియడంతో, ప్రభుత్వం నిబంధనల మేరకు ఎన్నికలు జరిగే వరకు పరిపాలన బాధ్యతలను అధికారులకు అప్పగించింది. ఈ నేపథ్యంలో మండల డిప్యూటీ తహశీల్దార్ జి. నాగేశ్వరరావు గౌరీదేవిపేట, నల్లకుంట పంచాయతీల ప్రత్యేక అధికారిగా శనివారం బాధ్యతలు స్వీకరించారు. స్థానిక గ్రామ సచివాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బాధ్యత పత్రాలపై సంతకం చేసి అధికారికంగా పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా వైస్ ఎంపీపీ దొంతు మంగేశ్వరరావు, గ్రామ కమిటీ అధ్యక్షుడు అమరవరపు రాము నూతన ప్రత్యేక అధికారును మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వైస్ ఎంపీపీ దొంతు మంగేశ్వరరావు మాట్లాడుతూ, గత సర్పంచ్ ఉలవల శివకనకరాజు హయాంలో ప్రజలకు నిరంతరం సేవలు అందేవని కొనియాడారు. "అర్ధరాత్రి అయినా, అపరాత్రి అయినా ప్రజలకు ఏ ఆపద వచ్చినా 'నేనున్నాను' అంటూ శివకనకరాజు భరోసా ఇచ్చేవారు. ముఖ్యంగా తాగునీటి సమస్య లేకుండా, వీధి దీపాలతో గ్రామాన్ని వెలుగులతో నింపారు. అదే స్ఫూర్తితో నూతన అధికారి కూడా ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలను పరిష్కరించాలి" అని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ మడకం నరసింహారావు, గౌరీదేవిపేట కార్యదర్శి శ్రీలక్ష్మి, నల్లకుంట కార్యదర్శి బి. అనిత, వి.ఆర్.ఓ కన్నమ్మ, కొత్తపల్లి శ్రీనివాసరావు, కొమరం నగేష్, మల్లెల లక్ష్మణరావు, మోహన్ రావు, షేక్ రఫీ, దారోగ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## విస్తృతంగా గాలింపు చర్యలు చేపట్టాం!..

**పలితం శూన్యం!..ఎస్.డి.ఆర్.ఎఫ్,టీమ్స్!..గజఈతగాళ్ల సహాయంతో!..**

**ఆచూకీ లభ్యంకాలేదు!..ఎస్సై సాధిక్!..**



**వి.ఆర్.పురం,ఏప్రిల్ (ప్రజాజ్యోతి ప్రతినిధి)** వరరామచంద్రాపురం, మండలంలోని రాజుపేటగ్రామానికి చెందిన బొర్రా శివరామకృష్ణ,అను అతను శుక్రవారం శబరినదిలో ఇతకువెళ్లి గలంతుఅవ్వడం జరిగిందని ఎస్సై సాధిక్,మీడియాకు సమాచారం ఇచ్చారు.శనివారం ఆయన మాట్లాడుతూ!బొర్రా శివ రామకృష్ణ,యొక్క ఆచూకీ ఇంకా తెలియలేదని,నిరంతరాయంగా అతనిఆచూకీ కోసం, శ్రామిస్తున్నామని వివరించారు. శివరామకృష్ణ,కోసం గజఇతగాళ్లు,కాకినాడ నుంచి వచ్చిన ఎస్.డి.ఆర్.ఎఫ్,టీమ్స్, బోట్ "మరియు" లంగారు" ధ్వారా గాలించడం జరిగిందిని,ఇప్పటి వరకూ,ఎటువంటి సమాచారం తెలియలేదన్నారు.గాలింపు చర్యలు యధావిధిగా,రేపు కూడ జరుగుతాయని తెలిపారు. ఆచూకీ తెలిసిన వెంటనే తెలియచేయడం జరుగుతుందని చెప్పారు.

## స్వచ్ఛతే ఆరోగ్యం బాపట్ల కలెక్టర్ కార్యాలయంలో కొత్త సదుపాయం



**బాపట్ల ఏప్రిల్ 4 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** స్వచ్ఛతే ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి ప్రధాన పునాది అని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ వాసుదేవ పేర్కొన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో నిర్మించిన ఆధునిక సామూహిక మరుగుదొడ్ల సముదాయాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా నలుమూలల నుంచి ప్రజా సమస్యల పరిష్కార వేదికకు వచ్చే అర్జీదారులు, సందర్శకుల సౌకర్యార్థం ఈ మరుగుదొడ్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రజలకు మెరుగైన ప్రాథమిక సౌకర్యాలు కల్పించడం ద్వారా జీవన ప్రమాణాలను పెంచడం ప్రభుత్వ లక్ష్యమని ఆయన అన్నారు. స్వచ్ఛ భారత్ మిషన్ నిధుల ద్వారా రూ.21 లక్షలు, జిల్లా పరిపాలన నిధుల ద్వారా రూ.9 లక్షలు వెచ్చించి మొత్తం రూ.30 లక్షల వ్యయంతో ఈ సముదాయాన్ని ఆధునిక సదుపాయాలతో నిర్మించినట్లు వివరించారు.మహిళలు, పురుషులు, వికలాంగులకు ప్రత్యేక సౌకర్యాలు కల్పించడంతో పాటు నిరంతర నీటి సరఫరా, శానిటేషన్, వ్యర్థాల నిర్వహణకు తగిన ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. మరుగుదొడ్లలో తగిన వెలుతురు ఉండేలా లైట్లు ఏర్పాటు చేసి, నిరంతరం పరిశుభ్రత కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు.మహిళల మరుగుదొడ్ల విభాగాన్ని బాపట్ల రెవెన్యూ డివిజన్ అధికారి గ్లోరియా ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి గంగాధర్ గౌడ్, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ ఈ అనంతరాజు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి పై భౌతికంగా దాడి చేసిన శ్రీ చైతన్య యాజమాన్యంపై క్రిమిన కేసులు నమోదు చేయాలి



**గుంతకల్లు ఏప్రిల్ 4 (ప్రజా జ్యోతి):** పట్టణంలోని శ్రీ చైతన్య స్కూల్లో చదువుతున్న 8వ తరగతి విద్యార్థి వై.విశ్వేశ్వర్ పై భౌతికంగా దాడి చేసిన యజమాన్యంపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడిఎస్ యు) ఆధ్వర్యంలో శనివారం శ్రీ చైతన్య విద్యా సంస్థల దగ్గర ధర్నా నిర్వహిం చడం జరిగింది. ఈ కార్యక్ర మాన్ని ఉద్దేశించి పి.డి.ఎస్. యు నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు పి.అఖిల్ వి.వినోద్ మాట్లాడుతూ రెండు రోజుల క్రితం గుంతకల్లు పట్టణంలోని శ్రీ చైతన్య మొదటి బ్రాంచ్ నందు ఎనిమిదవ తరగతి చదువు తున్న వై.విశ్వేశ్వర్ విద్యార్థి పై భౌతికంగా దాడి చేసి మానసి కంగా అవమాన పరిచి విద్యకు దూరం చేస్తున్నటువంటి ప్రిన్సిపాల్, యాజమాన్యం కేవలం ఆ విద్యార్థి చెప్పులు వేసుకుని వచ్చాడనే కారణం తో పోలీసులు ఉపయోగించే థర్డ్ డిగ్రీ నీ కళాశాల నందు ప్రిన్సిపాల్ ఎదుట పీటీ మాస్టరు చేయడం వల్ల ఆ పిల్లవాడు ఈరోజు అనారోగ్యా నికి గురి కావడం జరిగింది.ఈ సంఘటన అంతటినీ విద్యార్థి తల్లిదండ్రులు విద్యాశాఖ అధికారి ఎంఈఓ మస్తాన్ రావు ముందే బోరుమని విలపించిన పట్టించుకోని ఎంఈఓ మస్తాన్ రావు ను సస్పెండ్ చేయాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి.డి.ఎస్.యు) గా మేము డిమాండ్ చేస్తున్నామ న్నారు. ఇప్పటికైనా భవిష్యత్తులో గుంతకల్లు పట్టణంలోని ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసం స్థల్లో ఏ విద్యార్థికి ఇలా జరగ కుండా చూసేలా ఈ యొక్క చైతన్య విద్యాసంస్థలపైన చర్యలు తీసుకోవాలని డీఈవో కి తెలియజేస్తున్నారు.

## తెలుగుదేశం పార్టీ కార్యకర్త కుటుంబానికి రూ.5 క్షల ప్రమాద భీమా చెక్కు పంపిణీ చేసిన గుమ్మనూరు నారాయణ స్వామి



**గుంతకల్లు ఏప్రిల్ 4 (ప్రజా జ్యోతి):** తెలుగుదేశం పార్టీ కార్యకర్త ముల్లా ఖుషీద్ ప్రమాదవశాత్తు మరణంతో ఆమె కుటుంబానికి పార్టీ తరఫున ప్రమాద భీమా కింద శనివారం గుంతకల్లు తెలుగుదేశం పార్టీ క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ఆదేశాల మేరకు గుంతకల్లు టిడిపి మండల ఇన్చార్జి గుమ్మనూరు నారాయణ స్వామి రూ.5,00,000 చెక్కును అందజేశారు. గుంతకల్లు మండలం ఎన్. తిమ్మాపురం గ్రామానికి చెందిన ముల్లా ఖుషీద్ పార్టీకి, ప్రజలకు విశేష సేవలు అందిం చారు. కష్టకాలంలో పార్టీకి అండగా నిలిచిన ఆమె మరణం తెలుగుదేశం పార్టీకి తీరని లోటుగా మారింది. ప్రమాద భీమా పాలసీ వివరా ల ప్రకారం, పాలసీదారు ముల్లా ఖుషీద్ (సభ్యత్వ సంఖ్య: 07037463) కాగా, నామినీగా ముల్లా నబీ రసూల్ ఉన్నారు. ఈ మేరకు రూ.5 లక్షల క్లెయిమ్ మొత్తా న్ని చెల్లించారు.ఈ సందర్భం గా కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పా రు. ఈ కార్యక్రమంలో ధ్రువీకరణ బాధ్యతలు షఫీ బాషా (మరిది) నిర్వర్తించారు. బాధిత కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటామని తెలుగుదేశం పార్టీ నాయకులు హామీ ఇచ్చారు.

## అమ్మలకి గొప్ప శుభవార్త...తల్లికి వందనం నిధుల విడుదలకు లైన్ క్లియర్.. అకౌంట్లోకి రూ.15 వేలు




**బనగానపల్లె ఎప్రిల్ = 4** ప్రజా జ్యోతి ప్రతినిది తల్లికి వందనం పథకం డబ్బులు ఎప్పుడు అకౌంట్లో జమ అవుతాయనే దానిపై కూటమి సర్కార్ క్లారిటీ ఇచ్చింది వచ్చే విద్యా సంవత్సరానికి సంబంధించి నిధుల విడుదలకు ప్రభుత్వం ముహూర్తం ఫిక్స్ చేసింది. ఈ మేరకు సీఎం చంద్రబాబు ప్రకటించారు జూన్‌లో తల్లికి వందనం 2026-27 విద్యా సంవత్సరానికి సంబంధించి తల్లికి వందనం నిధులను జూన్‌లో తల్లిదండ్రుల అకౌంట్లలో జమ చేయనున్నట్లు సీఎం చంద్రబాబు వెల్లడించారు. నెల్లూరు జిల్లా వింజమూరులో జరిగిన కార్యక్రమంలో ఈ మేరకు ప్రకటన విడుదల చేశారు. వేసవి సెలవుల తర్వాత జూన్‌లో స్కూల్స్, కాలేజీలు ప్రారంభమవుతాయి. దీంతో విద్యా సంవత్సరం మొదట్లోనే నిధులు రిలీజ్ చేయనున్నారు. కుటుంబంలో ఎంతమంది పిల్లులన్నా అందరికీ వర్తింపచేయనున్నారు. ఎలాంటి కొతలు ఉండవని, లబ్దిదారులందరికీ అందుతాయని స్పష్టం చేశారు. ఇక విద్యార్థులకు తల్లిదండ్రులు లేకపోతే సంరక్షకుడి అకౌంట్లో వీటిని జమ చేస్తారు. అయితే తల్లికి వందనం నిధులు జమ కావాలంటే.. విద్యార్థికి 75 శాతం అటెండెన్స్ ఖచ్చితంగా ఉండాలి. విద్యార్థి తల్లికి బ్యాంక్ అకౌంట్ కలిగి ఉండాలి. ఆధార్‌తో బ్యాంక్ అకౌంట్ లింక్ అయి ఉండాలి. అయితే విద్యార్థుల నిర్వహణ ఖర్చుల కోసం రూ.2 వేలు కట్ చేసి రూ.13 వేలు అకౌంట్ల జమ అవుతాయి. విద్యార్థుల చదువులు తల్లిదండ్రులకు భారం కూకూడదనే ఉద్దేశంతో ప్రభుత్వం తల్లికి వందనం పథకాన్ని ప్రారంభించింది. గత ప్రభుత్వం అమ్మ ఒడి పేరుతో ఈ స్కీమ్ అమలు చేసింది.

# స్మశాన వాటిక భూమి కబ్జాపై తక్షణ్యలు తీసుకోవాలి





**సిపిఐ రాయచోటి నియోజకవర్గ కార్యదర్శి సిద్దిగాళ్ల శ్రీనివాసులు**

**లక్కిరెడ్డిపల్లి ఏప్రిల్ 04** ప్రజా జ్యోతి లక్కిరెడ్డిపల్లి మండలం గ్రామ పరిధిలోని రాచపల్లి స్మశాన వాటిక భూమిని కొందరు అక్రమంగా కబ్జా చేస్తున్న ఘటనలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయని భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) రాయచోటి నియోజకవర్గ కార్యదర్శి సిద్దిగాళ్ల శ్రీనివాసులు అన్నారు, శనివారం గ్రామ ప్రజలతో కలిసి కబ్జా కు గురైన స్మశాన వాటిక స్థలాన్ని పరిశీలించారు, అనంతరం స్థానిక లక్కిరెడ్డిపల్లి తాసిల్దార్ కార్యాలయం ఎదుట నిరసన తెలియజేసి ఉప తాసిల్దార్ రెడ్డన్నకు వినతి పత్రం సమర్పించారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజల అవసరాలకు, ముఖ్యంగా అంత్యక్రియల కోసం గత 200 సంవత్సరాల క్రితం నుండి సర్వేనెంబర్ 622,623, లో రాచపల్లిలో ఎవరు చనిపోయిన స్మశాన వాటికలలో పూడ్చి సమాధులు కూడా నిర్మించారు, కానీ స్థలాన్ని కబ్జా చేయడం చట్ట విరుద్ధమే కాకుండా మానవత్వానికి విరుద్ధమని ఆయన పేర్కొన్నారు. గ్రామాల్లో ప్రజలకు చివరి సంస్కారాలు నిర్వహించడానికి అవసరమైన ప్రదేశాలు కూడా లేకుండా పోవడం అత్యంత బాధాకరమని అన్నారు. ఇలాంటి అక్రమాలను వెంటనే గుర్తించి, కబ్జా చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, ఆక్రమిత భూములను తిరిగి ప్రభుత్వాధీనంలోకి తీసుకురావాలని సంబంధిత అధికారులను డిమాండ్ చేశారు. లేనిపక్షంలో స్థానిక ప్రజల సమస్యలను పట్టించుకోకుండా ఉండటం సరికాదని, అధికారులు తక్షణమే స్పందించి స్మశాన వాటికలను రక్షించేందుకు చర్యలు చేపట్టాలని కోరారు. లేదంటే సిపిఐ ఆధ్వర్యంలో ఆందోళనలు తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు శ్రీనివాసులు, గంగయ్య, లక్ష్మీదేవి, తదితరులు పాల్గొన్నారు.

# చింతకొమ్మదిన్నె మండలంలో ఉపాధి హామీ పథకం 19వ విడత సామాజిక తనిఖీ బహిరంగ సభ నిర్వహణ




**చింతకొమ్మ దిన్నె ప్రజాజ్యోతి శ్రీరామ్ ఏప్రిల్ 04** చింతకొమ్మదిన్నె మండలంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఎం జి న్ ఆర్ ఈ జి ఎస్ స్ కు సంబంధించి నిన్న 19వ విడత సామాజిక తనిఖీ బహిరంగ సభ నిర్వహించబడింది. ఈ సందర్భంగా 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన వివిధ అంశాలపై సమీక్ష చేపట్టగా, మొత్తం రూ. 7.50 కోట్ల పనుల్లో భాగంగా రూ. 14,000లను సిబ్బంది నుంచి రికవరీ చేయాలని ఆదేశాలు జారీ చేసినట్లు ప్రిసైడింగ్ అధికారి ఆదిశేషా రెడ్డి తెలిపారు. చర్చించి తీసుకున్న నిర్ణయం ప్రకారం సంబంధిత సిబ్బంది నుంచి వసూళ్లు చేపట్టనున్నట్లు వెల్లడించారు. అలాగే, ఏప్రిల్ నెలకు కేటాయించిన లక్ష్యాలను ప్రతి ఉపాధి హామీ సిబ్బంది తప్పనిసరిగా పూర్తి చేయాలని, లేని పక్షంలో కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రస్తుతం ఎన్ ఎం ఎం ఎస్ ఫేస్ ప్రామాణీకరణ యాప్ ద్వారా హాజరు నమోదు జరుగుతున్నందున, మండలంలో ఆండ్రాయిడ్ మొబైల్ రిజిస్ట్రేషన్ సంఖ్యను పెంచాలని సూచించారు. దీని ద్వారా ఉపాధి శ్రామికుల హాజరు శాతం మరియు శ్రామికుల సంఖ్య పెరిగే అవకాశముందని అధికారులు పేర్కొన్నారు. ఈ కార్య క్రమంలో జిల్లా విజిలెన్స్ అధికారి జుబేదా, ఎ పి డి జావి ద్ ఆజాద్, ఎంపీడీవో పి.ఎం. కుల్లాయిబాబు, ఎస్ ఆర్ పి నాగార్జున ఎ పి ఓ రామాంజులరెడ్డి, ఇంజనీరింగ్ సలహాదారు బి. అన్ననాయక్, సాంకేతిక సహాయకులు వేణు, వసంత, మహమ్మద్ అలీ, రాజారెడ్డి, వెంకటేశ్వర్లు, క్షేత్ర సహాయకులు, మేట్లు మరియు కూలీలు పాల్గొన్నారు.

# ఎస్. కే. పి ప్రభుత్వ డిగ్రీ కళాశాల పూర్వ విద్యార్థుల ఔదార్యం..200; కుర్చీలు అందజేత





**గుంతకల్లు ఏప్రిల్ 4 (ప్రజా జ్యోతి):** స్థానిక ఎస్. కే. పి ప్రభుత్వ డిగ్రీ కళాశాల (స్వయం ప్రతిపత్తి) గుంతకల్లు లో 1983 - 1986 బ్యాచ్ కి చెందిన పూర్వ విద్యార్థులు కళాశాలకు 200 కుర్చీలను అందజేసి ఔదార్యం చాటుకున్నారు. ఫిబ్రవరి -8,2026 తేదీన కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ. లక్ష్మయ్య ఆధ్వర్యంలో 1983 -1986 బ్యాచ్ కి చెందిన బీకాం విద్యార్థులు వారి కుటుంబ సభ్యులతో కలిసి పూర్వ విద్యార్థుల సమ్మేళనం కార్యక్రమం నిర్వహించుకు న్నారు. కళాశాల మాకు ఎంతో జ్ఞానాన్ని జీవితాన్ని నేర్పించింది ఆ కృతజ్ఞతతో పూర్వ విద్యార్థి సంఘం అధ్యక్షులు పి. ప్రకాశ్ రెడ్డి మరియు వారి మిత్ర బృందం కళాశాలకు 200 కుర్చీలను ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ. లక్ష్మయ్య మాట్లాడు తూ విద్యార్థులందరూ కూడా ఈ కార్యక్రమాన్ని ఆదర్శంగా తీసుకొని మీరు భవిష్యత్తులో స్థిరపడిన తర్వాత మీరు కూడా ఇలాంటి సేవా దృక్పథా న్ని అలవర్చుకోవాలని విద్యార్థులకు సూచించారు. కళాశాల పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ మేము చదువు కునే రోజుల్లో మీకున్న సౌక ర్యాలు మాకు లేవు. మీకు ఇప్పుడు చాలా సౌకర్యాలు ఉన్నాయి. బాగా చదువుకొని ఉన్నత శిఖరాల చేరుకోవా లని విద్యార్థులకు తెలియజే శారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఏ. రవిశంకర్ శర్మ పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షుడు ఎం. జాకీర్ హుస్సేన్, కళాశాల పూర్వ విద్యార్థులు 1983 - 1986 బ్యాచ్ కి చెందిన ప్రకాష్ రెడ్డి, శ్రీనివాసులు, చంద్రశేఖర్ రెడ్డి, భీమలింగప్ప, సూర్యనారా యణ, నారాయణరెడ్డి, రాజేంద్ర, వేణుగోపాల్, శ్రీనివాసరెడ్డి, సోమశేఖర్, మరియు ఇతర కళాశాల అధ్యాపకులు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొని పూర్వ విద్యార్థులకు కృతజ్ఞతాభివం దనాలు తెలియజేశారు.

# క్షేత్రస్థాయిలో సమస్యల పరిష్కారమే లక్ష్యం





**జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్.**

**తేది. 04/04/2026.ప్రజాజ్యోతిరిపోర్టర్** :-యం. నరేష్. వారానికి మూడు సచివాలయాల సందర్శనలో భాగంగా మండలంలో తనిఖి అంబేద్కర్ గురుకుల పాఠశాల విద్యార్థిని మృతిపై విచారణమోడల్ స్కూల్‌లో తాగునీటి సమస్యను వెంటనే పరిష్కరించాలని తహశీల్దార్‌కు సూచన పాతపట్నం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు జిల్లా యంత్రాంగం క్షేత్రస్థాయి సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించింది. కలెక్టర్లు వారానికి కనీసం మూడు సచివాలయాలను సందర్శించి, ప్రజల ఇబ్బందులను స్వయంగా తెలుసుకోవాలన్న ప్రభుత్వ నిబంధనలో భాగంగా శనివారం జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ మండలంలోని సచివాలయం-1ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీలో భాగంగా కలెక్టర్ సచివాలయంలోని వివిధ రిజిస్టర్లను క్షుణ్ణంగా పరిశీలించారు. సిబ్బంది హాజరు, అందిస్తున్న సేవలు, పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులపై ఆరా తీశారు. ప్రజలకు ఎటువంటి జాప్యం లేకుండా ప్రభుత్వ సేవలు అందాలని, విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని సిబ్బందిని హెచ్చరించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు, పాత్రికేయులు పలు ప్రజా సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లగా,వాటినితక్షణమే పరిష్కరించాలని మండల అధికారులను ఆదేశించారు. ఇటీవల అంబేద్కర్ గురుకుల పాఠశాలలో పూజిత అనే విద్యార్థిని మృతి చెందిన ఘటనపై కలెక్టర్ తీవ్రంగా స్పందించారు. శనివారం పాఠశాలను స్వయంగా సందర్శించి, ఘటనకు గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల భద్రత, ఆరోగ్యం విషయంలో రాజీ పడే ప్రసక్తి లేదున్ని తెలిపారు, అనంతరం మోడల్ స్కూల్‌ను సందర్శించిన కలెక్టర్, అక్కడ ఆర్వో ప్లాంట్ పనిచేయడం లేదని గుర్తించారు. విద్యార్థులకు సురక్షితమైన తాగునీరు అందించడం ప్రాథమిక బాధ్యత అని పేర్కొంటూ, తక్షణమే మరమ్మతులు చేపట్టి నీటి సరఫరా పునరుద్ధరించాలని తహశీల్దార్‌కు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్‌తో పాటు పలువురు మండల స్థాయి అధికారులు, రెవెన్యూ సిబ్బంది మరియు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## సర్పంచులు ఐదుసంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఘనంగా వేడుకలు



**బనగానపల్లె ఎప్రిల్ = 4**ప్రజాజ్యోతి ప్రతినిదిబనగానపల్లె పట్టణ గ్రామ పంచాయతీ వార్డు మెంబర్లు గా ఐదు సంవత్సరాలు పదవి కాలం దిగ్విజయంగా పూర్తి చేసుకొన్న సందర్భంగా బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి స్వగృహం నందు అబ్దుల్ ఫైజ్ ,కుమ్మరి సురేష్,గౌండా నాగరాజు, రామసుబ్బారెడ్డి, దస్తగిరి, రహిమాన్, ప్రసాద్ వార్డు మెంబర్లు మధ్య కేక్ కట్ చేసి బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి అవుకు మండల వైఎస్సార్సీపీ కన్వీనర్ కాటసాని తిరుపాల్ రెడ్డి ఘనంగా వేడుకలు జరుపు కున్నారు ఈ కార్యక్రంలో సూర కిషోర్ కుమార్,గులాంనబీ పేట రఘునాథ రెడ్డి,మెకానిక్ అబెద్, కార్పెంటర్ ఖాదర్ బాషా,చాంద్ బాషా,శశి,సుబ్బరాయుడు,వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గోన్నారు

## నారాయణ స్కూల్‌లో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు ఘనంగా నిర్వహణ



**బాపట్ల ఏప్రిల్ 4 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** బాపట్ల పట్టణంలోని నారాయణ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో పి.పి.2 మరియు 5వ తరగతి విద్యార్థుల గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమం శనివారం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి స్కూల్ ప్రిన్సిపల్ భాగ్యరాణి అధ్యక్షత వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా బాపట్ల ఏరియా హాస్పిటల్ మెడికల్ సూపరిటెండెంట్ డా. సిద్ధార్ధ కొప్పుల హాజరై విద్యార్థులను అభినందించారు. గౌరవ అతిథిగా క్లస్టర్ ప్రిన్సిపల్ ఆర్.కె. శర్మ పాల్గొని విద్యార్థులకు భవిష్యత్తులో ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. విశిష్ట అతిథులుగా కోఆర్డినేటర్లు శిరీష, ఖమర్ జహాన్ పాల్గొని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలతో ఆకట్టుకున్నారు. విద్యార్థుల గ్రాడ్యుయేషన్ వేడుకను తిలకించిన తల్లిదండ్రు లు ఆనందం వ్యక్తం చేస్తూ పాఠశాల నిర్వహణను అభినందించారు. ఈ కార్యక్రమం విద్యార్థుల భవిష్యత్తుకు మంచి ప్రేరణగా నిలుస్తుందని అతిథులు పేర్కొన్నారు.

## నేటి నుంచి సాయిబన్న దాదా ఉరుసు ఉత్సవాలు



**హొళగుంద, ఏప్రిల్ 04,, ప్రజా జ్యోతి న్యూస్ -** హొళగుంద మండల కేంద్రం నందు కొలువుదీరిన మేలమరి సద్గురు నాథ సాయిబన్న దాదా ఉరుసు ఉత్సవాలు ఆదివారం అర్ధరాత్రి నుండి గంధం ఉత్సవాలు హోళగుంద పురవీధుల గుండా మేళ తాళాలతో ప్రారంభమై నేడు సోమవారం తెల్లవారుజామున సాయి బన్నదాదా దర్గాకు చేరుకోవడంతో ఉరుసు ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. ఉరుసు ఉత్సవాలు ప్రారంభ సూచికగా గరిడీమనే నుండి గుర్రపు సవారిపై స్వామివారి గంధాన్ని ఆయన వంశీకులు మేళ తాళాలతో హోళగుంద పురవీధుల గుండా ఊరేగింపుగా తీసుకువచ్చి స్వామివారికి గంధాన్ని సమర్పించారు. గంధం కార్యక్రమం అనంతరం ఉరుసు ఉత్సవాలలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని నైవేద్యాలను సమర్పించి తమ మొక్కుబడులను చెల్లించుకోవడం ఆనవాయితీ. ఈ ఉరుసు ఉత్సవాలకు ఆంధ్ర,కర్ణాటక ప్రాంతాల నుండి వేలాదిగా భక్తులు పాల్గొని ఉరుసు ఉత్సవాలను జయప్రదం చేస్తారు. ఉరుసు ఉత్సవాలలో పాల్గొంటున్న భక్తులకు గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి చక్రవర్తి, గ్రామ పంచాయతీ అభివృద్ధి అధికారి రాజశేఖర్ ఆధ్వర్యంలో పారిశుధ్యం,త్రాగునీరు తదితర ఏర్పాటు కల్పించారు.

## అమరావతి రాజధానికి చట్టబద్ధత కల్పించే బిల్లు పార్లమెంటులోని ఉభయ సభల్లో పాస్

**ప్రజా జ్యోతి జిల్లా బ్యూరో సుబ్బు**



అయినందుకు అనంతపురం జిల్లా గుంతకల్లు నియోజక వర్గం గుమ్మనూరు జయరాం ఆదేశాల మేరకు మరియు గుత్తి పామిడి ఇంఛార్జి గుమ్మనూరు ఈశ్వర్ ఆదేశాల మేరకు పామిడి టౌన్ మాజీ ప్రధాన కార్యదర్శి పశువుల శ్రీరాములు మరియు 13 వార్డ్ బూత్ కో కన్వీనర్ భాస్కర్ గౌడ్ మరియు బోగేశ్వర స్వామి దేవాలయం కమిటీ ధర్మ కర్త పశువుల రామలక్ష్మి ఆధ్వర్యంలో దీపాలు వెలిగించడం జరిగినది.

# ఉపాధి హామీ పథకం సామాజిక తనిఖీ లో లక్ష రూపాయలు రికవరీ





**రామాపురం ఏప్రిల్ 04 ప్రజా జ్యోతి** రామాపురం మండలంలోని 13 గ్రామపంచాయతీ పరిధిలో 2024 ఏప్రిల్ ఒకటి నుంచి 2025 మార్చి 31 వరకు మండలంలో జరిగిన ఉపాధి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులు 200618 పనులకు గాను 15 కోట్ల 35 లక్షల రూపాయలు ఖర్చు చేశామని జిల్లా అన్నారు అన్నమయ్య జిల్లా పిడి వెంకటరత్నం అన్నారు.మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాల సముదాయంలో శనివారం జాతీయ ఉపాధి హామీ పథకంలోని సామాజిక ప్రజావేదికను ఏపీవో పెంచలయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల వారీగా గ్రామాల్లో జరిగిన పనులపై డిఆర్పీలు సభకు వివరించారు. ఈ సందర్భంగా పిడి వెంకటరత్నం మాట్లాడుతూ మండలంలో 26 18 పనులకు గాను 15 కోట్ల 35 లక్షల రూపాయలు అన్నారు. ఇందులో భాగంగా పంచాయతీరాజ్ కింద రెండు కోట్ల రూపాయలు ఖర్చు చేశామన్నారు. డిఆర్పి లో నెల రోజులు పాటు గ్రామాల వారీగా పనులను తనిఖీ చేసి శనివారం రామాపురంలో జరుగుతున్న ప్రజావేదిక కు సమాచారాన్ని తీసుకొచ్చారని తెలిపారు. 13 గ్రామ పంచాయతీ గ్రామపంచాయతీ పరిధిలో జరిగిన పనులు సంబంధించి లక్ష రూపాయలను ఉపాధి సిబ్బంది ద్వారా రికవరీ చేసినామని ఆదేశించినట్లు తెలిపారు. నాలుగు లక్షల రూపాయలు సంబంధించి పనులు సక్రమంగా లేవని మళ్లీ పనులు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపిడి మధుబాబు ఎంపీడీవో జాషువా.ఏపీవో పెంచలయ్య. ఎస్ఆర్పి సూర్యచక్రం సోషల్ ఆడిట్ సిబ్బంది ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

## గ్యాస్ బండా!...గ్యాస్ బండా!...

ఎంత పని చేశావే!..



**వి.ఆర్.పురం,ఏప్రిల్(ప్రజాజ్యోతి ప్రతినిధి)**గ్యాస్ బండా, గ్యాస్ బండా,ఎంతపని చేశావే దొంగ బండా, నీవేఅనుకున్నాం.మా అండా దండామమ్మల్ని ముంచుతున్నావు కదే నిండా. నీవులేకుంటే పొయ్యెక్కదుకుండ. ఎన్నిరోజు లుండ మంటావు తిండి లేకుండా!చేస్తున్నావు కదే రచ్చబండ. నీముఖంమండా!నీవులేకుంటే అయ్యింది అంతా తల్లకిందా!.ఇంట్లోఆడవాళ్లు వేస్తున్నారునింద.బయటేమో రెస్టారెంట్లు బందు.ఇంటాబయటాలేదువిందు నీవులేకుంటే ఉండదు పసందు నిన్నుదోసుకునే వారికి దొరికింది సందు! ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలి ముందు.ఎక్కడో జరిగింది యుద్ధం ఇక్కడేమిటి మాకీరాద్దాంతం ఏమిటో తెలియని ఈపరమార్థం. దేవునికే తెలియాలి,యదార్థం. నిన్నుబుక్ చేసుకోవాలంటే పెడుతున్నారు ఎన్నోఆంక్షలు, కావడంలేదు మాకర్థం. ఏదేమైనా గ్యాస్ బండతో ఎప్పటికైనాముప్పే దీనికి అలవాటు పడడం మనతప్పే! అందరికీ కలగాలి కనువిప్పు,మెల్ల,మెల్లగా కట్టెల పొయ్యిలకు పెట్టాలి నిప్పు. లేకుంటే ఎక్కికూర్చుంటుంది. గ్యాస్ బండధరల పైకప్పు! ఇది గ్యాస్ బండపరిస్థితి రాష్ట్రంలో?

## ఇచ్చాపురం గ్యాస్ ప్రతినిధి పై దాడి చేయడం తగదు



**రామాపురం ఏప్రిల్ 04 ప్రజా జ్యోతి** శ్రీకాకుళం జిల్లా ఇచ్చాపురం గ్యాస్ డిస్ట్రిబ్యూటర్ వజ్రపు వెంకటేశు పై వినియోగదారులు దాడి చేయడం చాలా దారుణమని ఇండియన్ గ్యాస్ రాయలసీమ అసోసియేషన్ సంయుక్త కార్యనిర్వాహక కార్యదర్శి సివి సుబ్బారెడ్డి అన్నారు. మండలంలోని హసనాపురం పంచాయతీ ప్రభాకర్ ఇండియన్ గ్యాస్ కార్యాలయంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ. ప్రస్తుత సంక్షేమములో ఎల్పిజి డిస్ట్రిబ్యూటర్లు తమ వినియోగదారులకు తజావుగా సిలిండర్లను పంపిణీ చేసేందుకు ఎంతగానో క్షమిస్తూ తీవ్ర ఒత్తిడికి లోన్ అవుతున్నారని అన్నారు. ఈ విధంగా డిస్ట్రిబ్యూటర్లపై భౌతిక దాడులకు దిగడం తగదన్నారు. గ్రామీణ ప్రాంతాలలో నెట్వర్క్ రాకపోవడంతో ఓటీపీలు సకాలంలో రావడంలేదని ఇలాంటివారికి ప్రత్యేక ఏర్పాట్లు పై ఓఎంసి అధికారుల ఆదేశాల మేరకు వినియోగదారులే గోడము వద్దకు వెళ్లి సిలిండర్ను తీసుకురావాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ఈ సంఘటనను రాష్ట్ర ఎల్పీజీ అసోసియేషన్ తీవ్రంగా పరిగణిస్తూ ఆ వినియోగదారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఎల్పిజి వినియోగదారులు ప్రస్తుత సంక్షేమ పరిస్థితులను అర్థం చేసుకొని సమయమును పాటించి సహకరించాలని ఆయన వినియోగదారులకు తెలిపారు. ఈనెల 6వ తేదీన రాష్ట్రంలోని అన్ని జిల్లా కేంద్రాలలో దాడిపై నిరసనగా జిల్లా కేంద్రాలలోనే జాయింట్ కలెక్టర్ లకు వినతి పత్రం అందజేయాలని డిస్ట్రిబ్యూటర్లకు పిలుపునిచ్చామన్నారు. రాష్ట్రంలో 1200 కు పైగా డిస్ట్రిబ్యూ టర్లు పనిచేస్తున్నారని ఆయన అన్నారు. గ్యాస్ వినియోగ దారులు గత మూడు సంవత్సరాల నుంచి గ్యాస్ వినియో గించని వారికి ఓటిపి రాలేదంటూ వినియోగదారులు వచ్చి గ్యాస్ యజమానులపై దాడి చేయడం తగదన్నారు. మూడు సంవత్సరాలు బ్లాక్ అయిన వినియోగదారులు ఈకేవైసీ తప్పనిసరిగా చేసుకోవాలన్నారు. దాడి లాంటి సంఘటనలు మళ్లి పునావ్రతం అయితే చర్యలు కఠినంగా ఉంటాయని ఆయన హెచ్చరించారు. రాష్ట్ర కమిటీ నిర్ణయానికి కట్టుబడి ఉండాలన్నారు.

## “పోలవరం నియోజకవర్గ అభివృద్ధే మా లక్ష్యం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు”





**(పోలవరం ప్రతినిధి ప్రజాజ్యోతి)** జిల్లాలోని పెండింగ్ ప్రాజెక్టులు మరియు ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు కోరారు. శనివారం ఏలూరు కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన జిల్లా సమీక్ష సమావేశంలో ఆయన పాల్గొన్నారు.

**అభివృద్ధిపై ఫోకస్:**
పోలవరం నియోజకవర్గంలోని రహదారులు తాగునీరు , విద్య మరియు వైద్య రంగాల్లో మెరుగైన వసతులు కల్పించాలని అధికారులను కోరారు.

**ప్రభుత్వ పథకాలు:**
అర్హులైన ప్రతి లబ్ధిదారునికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చూడాలని, పారదర్శకతకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు.

**సమన్వయం:**
ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు చిత్తశుద్ధితో వ్యవహరించాలని, సమగ్ర అభివృద్ధి ప్రజాప్రతినిధులు-అధికారుల ఉమ్మడి కృషి ద్వారానే సాధ్యమని పేర్కొన్నారు.ఈ సమావేశం లో జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వి ?, జాయింట్ కలెక్టర్ అభిషేక్ గౌడ్, దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్, గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు, ఏలూరు జనసేన ఇంచార్జ్ రెడ్డి అప్పల నాయుడు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ జుత్తుగ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఎంఓయుద్వారా విద్యార్థులకు ప్రాక్టికల్స్ జ్ఞానం నైపుణ్య అభివృద్ధి పెంపొందించవచ్చు

కళాశాల కరస్పాండెంట్ భాస్కర్




**రామాపురం ఏప్రిల్ 04 ప్రజా జ్యోతి** ఎం యు ఎం ఓ యు ద్వారా విద్యార్థులకు ప్రాక్టికల్స్ జ్ఞానం నైపుణ అభివృద్ధి కార్యక్రమాలు మరియు మెరుగైన ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని భాస్కర్ ఇనిస్ట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ అధినేత మన్నూరు భాస్కర్ అన్నారు. మండలంలోని బండపల్లి పంచాయతీ పరిధిలోని బిట్స్ కళాశాలలో శనివారం విద్యాసంస్థలు పరిశ్రమల మధ్య సంబంధాలను బలోపేతం చేసే దిశగా ఈ కార్యక్రమం నిర్వహించారూ. అనంతరం ట్రైనింగ్ రిసోర్స్ పర్సన్ మరియు బై టెక్నో ల్యాండ్ సాఫ్ట్వేర్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ వారు ఓఎంయూలను ఒప్పందాలను కుదుర్చుకున్నారు. పరిశ్రమ ప్రతినిధులుగా అసేంట్ ట్రైనింగ్ రిసోర్స్ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ తోఫిక్ అలీ బోర్డు సభ్యుడు ఆదిత్య. మై టెక్నో ల్యాండ్ సంస్థ వ్యవస్థాపకుడు సికిందర్ భాష. బోర్డు సభ్యుడు అజ్మీర్. మాట్లాడుతూ విద్యార్థులకు ఇంటర్నిప్ లు రియల్ టైం రియల్ టైం ప్రాజెక్ట్ అనుభవం పరిశ్రమల మార్గదర్శక ఎంత అవసరమని అన్నారు.ఈ ఎంఓయూ ద్వారా విద్యార్థులకు ప్రాక్టికల్ జ్ఞానం, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు మరియు మెరుగైన ఉద్యోగావకాశాలు లభిస్తాయని నిర్వాహకులు తెలిపారు. ఈ భాగస్వామ్యం ద్వారా విద్యా మరియు పరిశ్రమల మధ్య ఉన్న అంతరాన్ని తగ్గించడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ ప్రిన్సిపాల్ జయసింహ ఇంజనీరింగ్ విభాగ అధిపతి సుల్తానా అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ జలజ తదితరులు పాల్గొన్నారు.

## బాపట్ల జిల్లా అభివృద్ధికి ప్రతి ఒక్కరి భాగస్వామ్యం అవసరం

– జిల్లా కలెక్టర్



**బాపట్ల ఏప్రిల్ 4 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)**ప్రజల వద్దకు పరిపాలనను చేరవేయడమే లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ వాసుదేవ పేర్కొన్నారు. బాపట్ల జిల్లా ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం స్థానిక ఈటీసీ సమావేశ మందిరంలో జరిగిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన పోటీలలో విజేతలైన విద్యార్థులను కలెక్టర్ అభినందించి పతకాలు ప్రదానం చేశారు. అలాగే ఇటీవల కళారత్న హంస పురస్కారం అందుకున్న మోదుకూరుకు చెందిన టి. సీతారామిరెడ్డిని సత్కరించారు. యాజలి గ్రామ అభివృద్ధికి విరాళం అందజేసిన జి. సత్యనారాయణ సేవలను ప్రశంసించారు.జిల్లా ఏర్పాటుతో పరిపాలన ప్రజలకు మరింత చేరువైందని, అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతమవుతున్నా యని కలెక్టర్ తెలిపారు. నాలుగేళ్లలో బాపట్ల జిల్లా అభివృద్ధి దిశగా ముందడుగు వేసిందని, ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. తెలుగు భాష, సంస్కృతికి ప్రత్యేక స్థానం ఉన్న ఈ జిల్లాలో పనిచేయడం గర్వకారణమని అన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న విశ్రాంత ఐఏఎస్ అధికారి చక్రపాణి మాట్లాడుతూ, బాపట్లను పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దే దిశగా చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. జిల్లా అభివృద్ధికి కలెక్టర్ చేస్తున్న కృషిని అభినందించారు.ఫోరం ఫర్ బెటర్ బాపట్ల ప్రతినిధులు మాట్లాడుతూ, బాపట్లకు ఉన్న చారిత్రక ప్రాధాన్యతను గుర్తుచేశారు. తెలుగు భాషా వికాసంలో ఈ ప్రాంతం కీలక పాత్ర పోషించిందని వివరించారు. కార్యక్రమం లో ఆర్డీఓ పి. గ్లోరియా, పలు సంఘాల ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## రామపురం పశువుల స్వంత రూ 21 లక్షలు పాట దక్కించుకున్న దక్కించుకున్న చిలేకంపల్లి వెంకటశివారెడ్డి



**రామాపురం ఏప్రిల్ 04 ప్రజా జ్యోతి** రామాపురం మండలంలోని నల్లగుట్టపల్లి స్వర్ణ గ్రామపంచాయతీ లో శనివారం స్పెషల్ ఆఫీసర్ పద్మావతం ఆధ్వర్యంలో పశువుల స్వంత వేలంపాట లో చిలేకంపల్లి వెంకట శివారెడ్డి 21 లక్ష రూపాయలు పాట పాడి దక్కించుకున్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ సొంత ఏప్రిల్ 2026 ఒకటి నుంచి మార్చి 31 2027 వరకు పశువుల స్వంత పరిమితి ఉంటుందన్నారు.ఈ వేలం పాటలో అర్థమౌంటు కట్టి మిగిలిన డబ్బులు 30-9 -2026 లోపు పాట లో పాడిన అమౌంటు పూర్తి చెల్లించాలన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రమేష్ రెడ్డి టిడిపి మండల నాయకులు శివారెడ్డి,నాగబసి రెడ్డి,శంకర్ రెడ్డి,చంద్ర రెడ్డి,గంప సుబ్బరాయుడు,మాజీ సర్పంచ్ ఆంజనేయులు పంచాయతీ కార్యదర్శి ఓబులమ్మ జూనియర్ అసిస్టెంట్ సయ్యద్ అల్లీ ప్రజలు పాల్గొన్నారు.

## క్రీస్తు చూపిన శాంతి మార్గాన్ని సమాజానికి గుర్తుచేస్తూ రన్ ఫర్ జీసస్




**గుంతకల్లు ఏప్రిల్ 4 (ప్రజా జ్యోతి):** క్రీస్తు చూపిన శాంతి మార్గాన్ని సమాజానికి గుర్తుచేస్తూ, కులమతాలకు అతీతంగా ప్రజలందరూ సోదర భావంతో మెలగాలని గుంతకల్లు యునైటెడ్ క్రిస్టియన్ వెల్ఫేర్ ఫోరమ్ వారు “ఆరాధన క్రిస్టియన్ టి వి.ఛానెల్ వారి సౌజన్యంతో గుడ్ ఫ్రైడే,ఈస్టర్ పండుగ లను పునస్కరించుకొని “ శనివారం శిలువ వేయబడిన క్రీస్తు ను ప్రకటిస్తూ ర్యాలీగా పట్టణ పుర వీధులలో తిరుగుతూ “ రన్ ఫర్ జీసస్” కార్యక్రమమును నిర్వహిం చారు. యు సి డబ్ల్యు ఎఫ్ ఉపాధ్యక్షులు ఫాదర్. రెవ. ఎ.చౌరప్ప ,జనరల్ సెక్రెటరీ రెవ. ఏ. పి. సాల్మన్ విజయ్ రాజ్., ఆర్గనైజింగ్ సెక్రెటరీ బ్రదర్. పి. వై. ఇమ్మాన్యు యేల్ మాట్లాడుతూ ఈస్టర్ పర్వదినం సందర్భంగా యేసుక్రీస్తు బోధనాలైనా శాంతి ప్రేమ మరియు సోదర భావాన్ని చాటిచెప్పేందుకు యేసుక్రీస్తును ‘సమాధానకర్త యగు రాజు’గా భావిస్తారు మరియు ఆయన ద్వారానే నిజమైన అంతర్గత, ప్రపంచ శాంతి లభిస్తుందని తెలిపారు. తదితర కమిటీ వారు, పాస్టర్లు, పెద్దలు, అనేకమంది విశ్వాసులు పాల్గొన్నారు.

## బోటు ప్రమాదంలో మృతి చెందిన నలుగురు వ్యక్తుల కుటుంబాలకు సీ.ఎం సహాయక నిధి చెక్కులు ఎనిమిది లక్షల రూపాయలు పంపిణీ చేసిన అరకు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ దో న్ను దొర. అనంతగిరి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు సుబ్బారావు.

ప్రధాన కార్యదర్శి నరేంద్ర.





**అనంతగిరి మండలం. ఏప్రిల్ 4. ప్రజా జ్యోతి న్యూస్.** రిపోర్టర్ శంకర్. అల్లూరి సీతారామరాజు జిల్లా. అనంతగిరి మండలం. జీనవాడు గ్రామపంచాయతీ. జీనపాడు గ్రామానికి చెందిన నలుగురు గిరిజనులు గత నాలుగు నెలల క్రితం దేవరపల్లి రిజర్వాయర్లో బోటు ప్రయాణం చేస్తుండగా ప్రమాదం సంభవించి నలుగురు వ్యక్తులుఅక్కడికక్కడే మృతి చెందారు మృతి చెందిన కుటుంబాలకు ఆర్థికంగా సహాయం అందించాలనే సంకల్పంతో అరకు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ దోన్నుదొర ప్రమాద సమస్యను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లడంతో స్పందించిన సీ.ఎం మృతుల కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి కింద ఎనిమిది లక్షల రూపాయలు చెక్కులు విడుదల చేశారు. ఒక్కొక్క వ్యక్తికి రెండు లక్షల రూపాయలు చొప్పున నలుగురు కు 8. లక్షల రూపాయలు శనివారం నాడు జీనపాడు గ్రామంలో మృతులకుటుంబాలకు ఇన్చార్జి దొర. అధ్యక్షుడు సుబ్బారావు. ప్రధాన కార్యదర్శి నరేంద్ర చేతుల మీదుగా అందజేశారు. మృతుల కుటుంబాలకు ప్రభుత్వం ఆర్థిక సాయం అందజేయడంతో కుటుంబ సభ్యులు పార్టీ శ్రేణులు.హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు సుబ్బారావు. జనసేన పార్టీ అధ్యక్షులు మురళి. బిజెపి పార్టీ అధ్యక్షులు సోమరాజు. తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు భీమరాజు. ప్రధాన కార్యదర్శి నరేంద్ర. పార్టీ యూత్ అధ్యక్షుడు శ్యామ్. తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు జంపరంగి దేముడు. భీమవరపు గంగులు. అరకు పార్లమెంటు ఉపాధ్యక్షులు రవీంద్రతదితరులు పాల్గొన్నారు.

# పుంగనూరులో పాఠశాలలపై ఆకస్మిక తనిఖీలు!..





**బాలల భోజన ఘటనపై కమిషన్ దర్యాప్తు!..**
**మధ్యాహ్నభోజనంలో బల్లి ఘటనపై సీరియస్!..**
**పాఠశాలలపై కమిషన్ ఫోకస్!..**
**కె.జి.బి.వి,మోడల్ స్కూళ్లలో తనిఖీలు!..**
**సౌకర్యాలపై కమిషన్ సమీక్ష!..**
**పాఠశాలల్లో సజెషన్ బాక్సులు తప్పనిసరి!..**
**బాలల ఫిర్యాదులకు ప్రాధాన్యం!..**
**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల రక్షణ కమీషన్ సభ్యులు!..**
**ఉండవల్లి గాంధీ బాబు!..వెంకట పద్మలత!..**

**వి.ఆర్.పురం,(అన్నమయ్య జిల్లా)పుంగనూరు,ఏప్రిల్4(ప్రజాజ్యోతి, ప్రతినిధి)**పాఠశాలల భోజనం విషయంలో నిర్లక్ష్యం వహిస్తేసహించేది లేదని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు ఉండవల్లి గాంధిబాబు,వెంకట పద్మలతలు,హెచ్చరించారు.శుక్రవారం పుంగనూరులోని పలు ప్రభుత్వ పాఠశాలలను ఆకస్మిక పర్యవేక్షణ నిమిత్తం సందర్శించారు.ఈసందర్శన పుంగనూరుప్రాథమికోన్నత పాఠశాలమధ్యాహ్నభోజనంలో బల్లిపడిన సంఘటనను దినపత్రికలు ప్రచురించడంతో ప్రత్యేకమైన ఎంక్వైరీ నిర్వహించడంకోసం జరిగిందని కమిషన్ వర్గాలు తెలిపాయి.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రాథమికోన్నత పాఠశాలలో ఎంక్వైరీ.ప్రాథమికోన్నత పాఠశాల మధ్యాహ్న భోజన భాండారాలు, వంటశాల,ఆహార నిల్వస్థలాలు, పాఠశాలపరిసర పారిశుద్ధ్యం గురించి కమిషన్ సభ్యులు విస్తృతంగాపరిశీలించామన్నారు. ముఖ్యంగాశుభ్రత ఆహార నిల్వ నిర్వహణలో లోపాలులేకుండా చూడాలని హెచ్చరించారు.ఈ సంఘటన బాలల ఆరోగ్యానికి మాత్రమే కాకుండా పాఠశాల నిర్వహణపై కూడా హెచ్చరికగా ఉందని కమిషన్ సభ్యులు సూచించారు."బాలల మధ్యాహ్న భోజనం వారిఆరోగ్యానికి అత్యంత ప్రాధాన్యం వహిస్తుంది. ఇలాంటి సంఘటనలు మళ్లీ జరగకుండా శుభ్రత,నిర్వహణ ప్రమాదాలను తక్షణమే సరిచేయాలని కమిషన్ సభ్యుడు ఉండవల్లి గాంధిబాబు అధికారులకు హెచ్చరించారు. కె.జి.బి.వి,ఆంధ్రప్రదేశ్ మోడల్ స్కూళ్లలో పరిశీలన. కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం (కె.జి.బి.వి) మరియు ఆంధ్రప్రదేశ్ మోడల్ స్కూళ్లలో బాలికల హాస్టల్ సౌకర్యాలు, ఆహార నాణ్యత, సౌకర్యాలు,ఉపాధ్యాయ హాజరు, బోధన పద్ధతులు మొదలైన అంశాలను కమిషన్ సభ్యులు వివరంగా పరిశీలించారు.ఈ పాఠశాలలో స్టాక్ రిజిస్టర్లను సరిగా నమోదుచేసి భవిష్యత్తులో రికార్డులుపూర్తిగాసమగ్రంగా ఉండేలాచేయాలని సూచించారు. ప్రతిపాఠశాలలో "సజెషన్ బాక్సులు"వెంటనే ఏర్పాటుచేసి సంబంధిత అధికారుల సమక్షంలో వాటిని తెరిచి బాలల ఫిర్యాదులు, సమస్యలు త్వరగా పరిష్కరించాలని కమిషన్ స్పష్టంగా ఆదేశించింది. పిల్లలతో ముఖాముఖీ,సౌకర్యాలపై ప్రశ్నలు. సందర్భన సమయంలో కమిషన్ సభ్యులు స్థానిక పిల్లలతో కొంత సమయంనేరుగా మాట్లాడి పాఠశాలసౌకర్యాలు,తరగతి గదులు,మధ్యాహ్న భోజన అనుభవంగురించి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. ఈపర్యవేక్షణలో జిల్లావిద్యాశాఖ అధికారి,జిల్లా బాలల సంరక్షణ అధికారి,మండల విద్యాశాఖ అధికారి,స్కూల్, ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయ బృందంపాల్గొన్నారు.

# అమరావతి రాజధానిగా లోక్ సభ ఆమోదం
# ఆంధ్రప్రదేశ్‌కు చారిత్రాత్మక నిర్ణయం

**ఎంపీటీసీ నాలి శ్రీనివాస్ యాదవ్ హర్షం**



**(?పోలవరం ప్రతినిధి ప్రజాజ్యోతి)** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అమరావతిని రాజధానిగా గుర్తిస్తూ లోక్‌సభలో ఆమోదం లభించడం రాష్ట్ర చరిత్రలో ఒక కీలక మైలురాయి అని టీడీపీ సీనియర్ నాయకులు, పోలవరం నియోజకవర్గ యాదవ సంఘ అధ్యక్షులు నాలి శ్రీనివాస్ పేర్కొన్నారు. శనివారం జీలుగుమిల్లిలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడారు.

**అభివృద్ధికి నూతన దిశానిర్దేశం:**
ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వ నిర్ణయంతో రాష్ట్ర అభివృద్ధికి నూతన దిశానిర్దేశం లభించిందని అభిప్రాయపడ్డారు. అమరావతి కేవలం పరిపాలనా కేంద్రం మాత్రమే కాకుండా, ఏపీ భవిష్యత్తుకు మరియు ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలుస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్ర విభజన అనంతరం ఎదురైన అనేక సవాళ్ల మధ్య ఈ నిర్ణయం ప్రజల్లో కొత్త ఆశలను చిగురింపజేసిందని తెలిపారు.

**రైతుల త్యాగం వెలకట్టలేనిది:**
రాజధాని నిర్మాణం కోసం తమ భూములను త్యాగం చేసిన అమరావతి రైతులను ఈ సందర్భంగా ఆయన ప్రత్యేకంగా ప్రస్తావించారు. వారి నిరుపమాన సహకారం లేనిదే ఈ ప్రాజెక్ట్ సాధ్యమయ్యేది కాదని గుర్తు చేశారు. కేంద్రం తీసుకున్న ఈ సానుకూల నిర్ణయాన్ని స్వాగతిస్తూనే, రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంతో సమన్వయం చేసుకుంటూ రాజధాని పనులను వేగవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తోట బాలు తదితర నాయకులు పాల్గొన్నారు. అమరావతిని ప్రపంచ స్థాయి రాజధానిగా తీర్చిదిద్ది, అంతర్జాతీయ గుర్తింపు తీసుకురావాలని ఆయన ఈ సందర్భంగా కోరారు.

# రాజధాని అమరావతికి చట్టబద్ధత..
# కూటమి ప్రభుత్వం నిబద్ధత

– ఎల్.ఎల్.సి డిసి చైర్మన్ మిక్కిలినేని వెంకట శివప్రసాద్



**హోళగుంద, ఏప్రిల్ 04, ప్రజా జ్యోతి న్యూస్ –** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజా రాజధాని అమరావతి నిర్మాణానికి చట్టబద్ధత కల్పించడంతో పాటు, రాజధాని అమరావతిని అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధి చేయడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని ఎల్.ఎల్.సి డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ మిక్కిలినేని వెంకట శివప్రసాద్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమరావతి విషయంలో గత ప్రభుత్వం చేసిన తప్పిదాలను సరిదిద్దుతూ, రాజధాని ప్రాంతాన్ని సర్వతోముఖాభివృద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని ప్రభుత్వం పూర్తి నిబద్ధతతో పనిచేస్తోందని ఆయన స్పష్టం చేశారు. అమరావతి కేవలం ఒక నగరం మాత్రమే కాదని, అది ఐదు కోట్ల ఆంధ్రుల ఆత్మగౌరవ ప్రతీక అని ఆయన అన్నారు. చట్టపరమైన చిక్కులన్నింటినీ తొలగించి, రైతులకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ రాజధాని పనులను వేగవంతం చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్, కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అమరావతిపై ప్రత్యేక దృష్టి సారించిందని, త్వరలోనే రాజధాని ప్రాంతం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు వెన్నుముకగా మారుతుందని మిక్కిలినేని వెంకట శివప్రసాద్ ఆశాభావం వ్యక్తం చేశారు.

# రాజధాని అమరావతి"కి మద్దతుగా ఏపీఆర్డిసి చైర్మన్ వెన్నా శివ ఆధ్వర్యంలో సంబరాలు



**కాకినాడ జిల్లా ఏప్రిల్ 04( ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** కాకినాడ జిల్లా శంఖవరం మండలం కత్తిపూడిలో ?ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ ఆదేశాలతో రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ వెన్నా శివ ఆధ్వర్యంలో అమరావతి రాజధానికి చట్టబద్ధత కల్పించే బిల్లును ఉభయ సభల్లో ఆమోదించడంతో దీపాలు వెలిగించి సంబరాలు చేసుకున్నారు.ఈ సందర్భంగా వెన్నా శివ మాట్లాడుతూరాష్ట్ర ప్రజల దీర్ఘకాలిక ఆశయానికి కేంద్ర ప్రభుత్వం న్యాయం చేసినట్లు పేర్కొన్నారు.అమరావతి రాజధాని బిల్లును ఉభయ సభల్లో ఆమోదించడంతో రాష్ట్ర ప్రజలంతా ఆనందోత్సాహాల్లో మునిగిపోయారన్నారు.ఈ బిల్లుకు మద్దతు తెలిపిన అన్ని రాజకీయ పార్టీలు, ఎంపీలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నామని, అమరావతికి నిరంతర సహకారం అందిస్తున్న ప్రధాని నరేంద్ర మోదీ,కేంద్ర హోం మంత్రి అమిత్ షా కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు.అమరావతికి చట్టబద్ధత కల్పించడాన్ని కొంతమంది జీర్ణించుకోలేక విమర్శలు చేస్తున్నారని,అలాంటి వారికి ప్రజలే తగిన సమాధానం ఇస్తారని అన్నారు.?ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అపార అనుభవంతో అమరావతిని అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లే దిశగా అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు.అమరావతి భావితరాల అభివృద్ధికి కేంద్రబిందువుగా మారబోతోంది.ఇది కేవలం రాజధాని మాత్రమే కాదు,ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తుకు ప్రతీక.రాష్ట్ర ప్రజల ఆకాంక్షల ప్రకారం అమరావతినే శాశ్వత రాజధానిగా కొనసాగించాలనే సంకల్పానికి పార్లమెంట్ మద్దతు ఇవ్వడం చారిత్రాత్మకం అని పేర్కొన్నారు.?సీఎం చంద్రబాబు నాయుడు,డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, యువనేత నారా లోకేష్ ల కృషి ఫలితంగానే దేశంలోని పలు పార్టీలు అమరావతికి మద్దతు తెలిపాయని వెన్నా శివ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రీ సర్వే తో భూ సమస్యలకు పరిష్కారం
## ఆర్డీఓ కె ఆనందరావు



**తాళ్లపూడి, ఏప్రియల్ 4,ప్రజాజ్యోతి న్యూస్** దీర్ఘకాలికంగా ఉన్న రైతుల భూ సమస్యలకు రీ సర్వేతో చెక్ పెట్టవచ్చునని కొవ్వూరు ఆర్డీవో కె ఆనందరావు అన్నారు. శనివారం తాళ్లపూడి మండలం మలకపల్లి గ్రామంలో జరుగుచున్న భూముల సమగ్ర రీ సర్వే ప్రక్రియను క్షేత్రస్థాయిలో ఆయన పరిశీలించారు. సర్వేలోని లోటుపాట్లను రైతులను అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా పలువురు రైతులతో చర్చించారు.రైతులు వారికి గల పొలాలసరిహద్దులు స్వయంగా చూపించాలని రైతులకు విజ్ఞప్తి చేశారు. భూమి హెచ్చుతగ్గుల సమస్యలపై సరిజేయటం లేదని పలువురు రైతులు ఆర్డీవోకు తెలపగా ప్రతి అర్జీ పరిశీలించి గ్రామ సర్వేయర్లు భూమికొలిచి రైతులకు హద్దులు చూపించటం జరుగుతుందని తెలియజేశారు. రికార్డు పబ్లికేషన్ సమయంలో రైతులందరూ వారికి గల భూమి విస్తీర్ణం నమోదునుసరిచూసుకోవాలని తెలియజేశారు. భూ రీ సర్వే తో రైతులకు మేలు కలుగుతుందన్నారు. సర్వేసక్రమంగా నిర్వహించి రైతుల భూ సమస్యలను పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ లక్ష్మీ లావణ్య, మండల సర్వేయర్ సత్యనారాయణ, వీఆర్వోలు, గ్రామ సర్వేయర్లు, రైతులు తదితరులు పాల్గొన్నారు

## ప్రతిపాడు నియోజకవర్గం ప్రజా జ్యోతి రిపోర్టర్
## బి ఎస్ వి ప్రసాద్




ప్రజా ప్రతినిధుల అభినందన సభ కోనసీమ జిల్లాలో అభినందన సభ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎంపీ పిల్లి సుభాష్ చంద్రబోస్ ,జిల్లా పరిశీలకులు జక్కంపూడి విజయలక్ష్మి ,నరసాపురం పార్లమెంటు పరిశీలకులు మురళిరాజు ,మాజీ మంత్రివర్యులు గొల్లపల్లి సూర్యరావు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రావులపాలెం జ=జ ఫంక్షన్ హాల్ జరుగుచున్న డా.బి.ఆర్ కోనసీమ జిల్లా అధ్యక్షులు, కొత్తపేట నియోజకవర్గ ఇన్చార్జ్ చిర్ల జగ్గిరెడ్డి గారి ఆధ్వర్యంలో గత వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ కాలంలో కొత్తపేట నియోజకవర్గం నుండి జడ్పిటిసి సభ్యులుగా,ఎంపీపీ సభ్యులుగా,సర్పంచులుగా మరియు ఎంపిటీసీలుగా, వార్డ్ మెంబర్లుగా అభినందన సన్మాన సభ కార్యక్రమంలో పాల్గొన్న రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్రబోస్ గారు అమలాపురం పార్లమెంట్ పరిశీలకులు జక్కంపూడి విజయలక్ష్మి ప్రత్తిపాడు నియోజకవర్గ వైయస్సార్ సిపి నాయకులు ఉ నరసాపురం పార్లమెంటు పరిశీలకులుఉ ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ముదునూరి మురళీకృష్ణం రాజు మాజీ మంత్రివర్యులు,రాష్ట్ర పిఏసి మెంబర్ గొల్లపల్లి సూర్యారావు గారు వైస్సార్సీపీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## పాతపట్నం మండల 34 గ్రామ పంచాయతీల సర్పంచ్ ల ఆత్మీయ వీడ్కోలు సభలో పాల్గొన్న ఎమ్మెల్యే ఎంజీఆర్.

**కాగువాడగ్రామఅభివృద్ధి కోసమే సర్పంచ్ నల్లిజగదీశ్వరరావు.**



**తేది.04/042026.ప్రజాజ్యోతిరిపోర్టర్ :-**యం. నరేష్.పాతపట్నం కాగువాడ గ్రామ అభివృద్ధికి నల్లి జగదీశ్వరరావ్ సర్పంచ్ చాలా కృషి తో పట్టుదలతో శ్రమించారు సేవలు అమూల్యం అని సభలో ఎమ్మెల్యే ఎంజీఆర్ ప్రశంసలు. పాతపట్నం నియోజకవర్గం కేంద్రంలో గల కె ఎస్ ఎం ప్లాజాలో మండల సర్పంచులకు ఘన సత్కారం చేసి మెమొంటోలు అందజేసిన ఎమ్మెల్యే మామిడి గోవిందరావు పాతపట్నం నియోజకవర్గం శాసనసభ్యులు మామిడి గోవిందరావు అధ్యక్షతన స్థానిక కె ఎస్ ఎం ప్లాజాలో 34 గ్రామ పంచాయతీ సర్పంచ్ ల పదవీ కాల ఆత్మీయ వీడ్కోలు సభను నిర్వహించారు.అనంతరం సర్పంచుల పరిపాలన విధానం,గ్రామాభివృద్ధిలో వారు చేసిన సేవల గురించి మాట్లాడి, వారి కృషిని ప్రశంసించారు.గ్రామ స్థాయి అభివృద్ధికి సర్పంచులు కీలక పాత్ర పోషించారని, వారి సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు.ఈ సందర్భంగా సర్పంచులను సాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించి, మెమొంటోలు అందజేశారు.ఈ కార్యక్రమంలో పాతపట్నం మండల ఎన్డీఏ కూటమి నాయకులు, సర్పంచులు,సర్పంచు ప్రతినిధులు, వార్డు మెంబర్స్ మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెరుచుకున్న బోట్స్ మాన్
## ఇసుక ర్యాంపులు



**తాళ్లపూడి, ఏప్రియల్ 4,ప్రజాజ్యోతి న్యూస్** గత కొద్ది రోజులుగా నాయకుల మధ్య సఖ్యత లేకపోవడంతో మూతపడిన తాళ్లపూడి మండలంలో ఉన్న ఇసుక ర్యాంపులపై పలు పత్రికలలో వచ్చిన కథనాలకు అధికారులు నాయకులు స్పందించి ర్యాంపులు నిర్వహించే వారితో చర్చించి సమస్యను పరిష్కరించారు ఫలితంగాశనివారం మండలంలో ఉన్న పలు బోట్ మెన్ సొసైటీ ఇసుక పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా పడవ కార్మికులు లారీ యజమానులు హర్షం వ్యక్తం చేశారు. ఇప్పటి నుంచైనా ర్యాంపుల నిర్వహణ సక్రమంగా నిర్వహిస్తారో లేదో వేచి చూడాలి

# ఉత్తరకంచి వెంకటేశ్వర స్వామి ఆలయంలో ముద్రగడ గిరిబాబు ప్రత్యేక పూజలు

**చంద్రబాబుకి మంచి బుద్దిని ప్రసాదించాలి**
**--బీఆర్ నాయుడుని వెంటనే తొలగించాలి**
**--టీటీడీ ప్రతిష్ట దిగజరుస్తున్నారు**
**--చంద్రబాబుకు దేవుడు కన్నా రాజకీయమే ముఖ్యం**
**--వైసీపీ ఇంచార్జి ముద్రగడ గిరిబాబు**




**ప్రజా జ్యోతి రిపోర్టర్ శంకవరం మండలం** తిరుమల తిరుపతి దేవస్థాన పవిత్రతను దెబ్బతీస్తున్న చంద్రబాబుకు కలియుగదైవమైన వెంకటేశ్వరస్వామి మంచి బుద్దిని ప్రసాదించాలని ప్రత్తిపాడు వైసీపీ ఇంచార్జి ముద్రగడ గిరిబాబు మీడియాతో అన్నారు.కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం ఉత్తరకంచి పద్మావతి అలివేలు మంగా సమేత శ్రీ వెంకటేశ్వరస్వామి వారి ఆలయంలో వైసీపీ అధిష్టానం పిలుపు మేరకు ముద్రగడ గిరిబాబు నియోజకవర్గ వైసీపీ శ్రేణులతో కలిసి చంద్రబాబుకు మంచి బుద్దిని ప్రదర్శించాలని కోరుతూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా గిరిబాబుకి స్థానిక వైసీపీ నాయకుడు, నియోజకవర్గ గ్రీవెన్స్ సెల్ అధ్యక్షులు రామిశెట్టి దొరబాబు ఘన స్వాగతం పలికారు.ఆలయం బయట ప్లకార్డులు ప్రదర్శించి టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడుని సస్పెండ్ చెయ్యాలని డిమాండ్ చేస్తూ నిరసన ప్రదర్శన చేపట్టారు.ఈ సందర్భంగా గిరిబాబు మాట్లాడుతూ ప్రపంచ స్థాయిలోనే అత్యంత పవిత్రమైన తిరుమల తిరుపతి దేవస్థాన పవిత్రతను కాపాడుకోవడమే లక్ష్యంగా వైసీపీ పార్టీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఆయన తెలిపారు.బి ఆర్ నాయుడు రాసలీలలు,అనైతిక కార్యక్రమాలు, ప్రవర్తన, వాడుతున్న భాష కారణంగా టీటీడీ అప్రతిష్టపాలవుతుంద న్నారు.ఫలితంగా కోట్లాది మంది భక్తుల మనోభావాలను దెబ్బతీస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రస్తుతం కూటమి పాలనలో చంద్రబాబు తన రాజకీయం లబ్ధికోసం హిందువుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసి టీటీడీ పవిత్రతను దిగజార్చుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.చంద్రబాబుకు తన రాజకీయం కన్నా దేవుడేమి ముఖ్యం కాదన్నారు. చంద్రబాబు తక్షణం చిత్తశు ద్ధితో బీఆర్ నాయుడుని సస్పెండ్ చెయ్యాలని డిమాండ్ చేశారు. అనంతరం ఆలయంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర యూత్ కార్యదర్శి బదిరెడ్డి గోవింద్,మండల పార్టీ అధ్యక్షులు రామిశెట్టి నాని,జడ్పీటీసీలు బెహరా రాజ రాజేశ్వరి,గొల్లు చిన దివాణం,వైస్ ఎంపీపీ బంక్ శ్రీను,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గొల్లపల్లి కాశీ విశ్వనాధ్,ఏలేశ్వరం మండల పార్టీ అధ్యక్షులు గొల్లపల్లి సురేష్,రాష్ట్ర వాణిజ్య విభాగ కార్యదర్శి అడపా సోమేష్,జిల్లా కార్య నిర్వాహక కార్యదర్శి బీశెట్టి అప్పలరాజు,తుని నియోజకవర్గ పరిశీలికులు వాసిరెడ్డి జమీలు,ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు శెట్టిబత్తుల కుమార్‌రాజా, జిల్లా ఆర్టిఐ అధ్యక్షులు గౌతు స్వామి,మాజీ అన్నవరం ట్రస్ట్ బోర్డు మెంబెర్ దళే చిట్టిబాబు,నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు గుడాల వెంకటరత్నం,నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షులు సకురు గుర్రాజు,నియోజకవర్గ సోషల్ మీడియా అధ్యక్షులు గొంతిరెడ్డి సతీష్,మండల మహిళా విభాగం అధ్యక్షురాలు బులిపే దేవి,దాడిశెట్టి చక్రధర్,పిల్లా కొండలరావు,నేదుళ్ల శ్రీను,నరాల శ్రీను,వీరంరెడ్డి రామకృష్ణ, జువ్విన వీర్రాజు,శెట్టి సత్తిబాబు, గుమ్ములూరి వెంకటరమణ యువ నాయకులు రామకుర్తి సత్యరాజా,బుద్ధ గణేష్,భీశెట్టి స్వామి,గౌతు గంగబాబు,దేవ లక్ష్మణ్,చందక నాని తదితరులు పాల్గొన్నారు.

# అప్పుల కుప్పపై ఆంధ్రప్రదేశ్ 'లక్షల కోట్ల భ్రమలు' వద్దు.. 'చీప్ అండ్ బెస్ట్' రాజధాని ముద్దు!

**వైఎస్ఆర్సిపి ప్రచార విభాగం అధ్యక్షులు కుమ్మరి నాగేంద్ర..**

**(జీలుగుమిల్లి / ప్రజాజ్యోతి)** ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండలంలోని మీడియా సమావేశం ఏర్పాటు చేసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఇప్పటికే తీవ్రమైన ఆర్థిక సంక్షోభంలో కొట్టుమిట్టాడుతోంది. ఇలాంటి తరుణంలో ప్రభుత్వం మళ్ళీ అమరావతి పేరిట లక్షల కోట్ల రూపాయల భ్రమలను ప్రజలకు చూపిస్తోందని పోలవరం నియోజకవర్గ వైఎస్ఆర్సిపి ప్రచార విభాగం అధ్యక్షులు కుమ్మరి నాగేంద్ర అభిప్రాయ పడ్డారు. అలాగే మా నాయకులు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సూచించిన 'మావిగన్' (మచిలీపట్నం, విజయవాడ, గుంటూరు) ప్లాన్‌ను పై ఆలోచన చేయాలని, కేవలం రాజకీయ పంతాల కోసం అమరావతిపై వేల కోట్లు తగలేయడం ఎంతవరకు సమంజసమని ప్రభుత్వాన్ని నిలదీస్తున్నారు ఈ నేపథ్యంలో, అమరావతికి కావాల్సిన అసలు వ్యయం ఎంత? గతంలో ఏం జరిగింది? అనే పచ్చి నిజాలను మరియు బడ్జెట్ లెక్కలను ఒకసారి పరిశీలిస్తే ప్రభుత్వ డొల్లతనం బయటపడుతుంది అని ?రాజధానిని ఒక అద్భుత నగరంగా మార్చాలంటే కేవలం ప్రాథమిక మౌలిక సదుపాయాలు (రోడ్లు, డ్రైనేజీలు, విద్యుత్ లైన్లు) కల్పించడానికే ?50,000 కోట్ల నుండి 60,000 కోట్లు అవసరమని గతంలో సీఆర్‌డీఏ అంచనా వేసింది అని ఇక పూర్తిస్థాయిలో పరిపాలన భవనాలు, హైకోర్టు, అసెంబ్లీ, ఐకానిక్ స్ట్రక్చర్స్ మరియు ఒక ప్రపంచ స్థాయి నగరంగా అమరావతిని నిలబెట్టాలంటే కనీసం 2,00,000 కోట్ల నుండి 3,00,000 కోట్లు ఖర్చు అవుతుందని ఆర్థిక రంగ నిపుణులు చెబుతున్నారు అన్నారు 2014 నుండి 2019 వరకు ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు నాయుడు గ్రాఫిక్స్ చూపించి అమరావతిపై పెద్ద ఎత్తున ప్రచారం చేశారు. కానీ, ఐదేళ్ల కాలంలో రాజధానిపై వాస్తవంగా ఖర్చు పెట్టింది కేవలం సుమారు 9,000 కోట్ల నుండి 12,000 కోట్లు మాత్రమే ?ఇందులో కూడా ఎక్కువ భాగం అప్పుల రూపంలో తెచ్చినవే తప్ప సొంతంగా సమకూర్చినవి కావు. ఐదేళ్లలో కేవలం ?10 వేల కోట్లు మాత్రమే ఖర్చు చేయగలిగితే... 3 లక్షల కోట్ల ప్రాజెక్టు పూర్తి కావడానికి ఇంకా ఎన్ని వందల ఏళ్లు పడుతుందో ప్రభుత్వం ప్రజలకు సమాధానం చెప్పాలి అన్నారు ప్రస్తుత ప్రభుత్వం ఏ లెక్కన అమరావతిని పూర్తి చేస్తుందో చెప్పాలని డిమాండ్ చేశారు రాష్ట్ర ప్రస్తుత అప్పులు దాదాపు 4.5 లక్షల కోట్ల పైమాటే వడ్డీల భారం ఏటా కేవలం అప్పులకు వడ్డీలు కట్టడానికే వేల కోట్లు పోతున్నాయి.కేంద్రం సాయం విభజన చట్టం ప్రకారం కేంద్రం ఇచ్చింది కేవలం ?1,500 నుండి ?2,500 కోట్లు మాత్రమే. మిగతా లక్షల కోట్లు ఎక్కడి నుండి తెస్తారు అని నిలదీస్తున్నరు రాష్ట్రంలో ఉద్యోగులకు జీతాలు, పెన్షన్లు ఇవ్వడానికే నానా అవస్థలు పడుతున్న ప్రభుత్వం... అమరావతి కోసం లక్షల కోట్ల రూపాయలు ఎక్కడి నుండి తెచ్చి పెడుతుంది? ఇది రాష్ట్రాన్ని శాశ్వతంగా అప్పుల ఊబిలోకి నెట్టేయడం కాదా అని అన్నారు

**'మావిగన్' తోనే తక్షణ పరిష్కారం!**

మచిలీపట్నం, విజయవాడ, గుంటూరు ప్రాంతాలను కలిపి 'మావిగన్' పేరుతో రాజధానిగా ఎందుకు ప్రకటించకూడదని ప్రతిపక్షాలు ఆర్థిక నిపుణులు రాజకీయ విశ్లేషకులు అందరూ చెబుతున్నా.ఈ మూడు నగరాల్లో ఇప్పటికే వేల కోట్ల విలువైన ప్రభుత్వ భవనాలు, ప్రైవేటు ఆస్తులు, ఆసుపత్రులు, అద్భుతమైన జాతీయ రహదారులు సిద్ధంగా ఉన్నాయి. అమరావతిని పట్టుకుని కూర్చుంటే మన తరం, మన పిల్లల తరం, వాళ్ళ పిల్లల తరం కూడా గడిచిపోతుంది తప్ప రాజధాని పూర్తి కాదు. అదే 'మావిగన్' అయితే మనం బ్రతికి



ఉండగానే సకల సౌకర్యాలతో కూడిన రాజధానిని అనుభవించవచ్చు.అని రాజకీయ అహంకారాన్ని, పంతాలను పక్కన పెట్టండి. రాష్ట్రాన్ని అప్పుల పాలు చేయకండి. చీప్ అండ్ బెస్ట్ పద్ధతిలో 'మావిగన్' ప్రాంతాలను కలుపుకుని తక్కువ ఖర్చులో సకల సౌకర్యాలతో రాజధానిని ఏర్పాటు చేయండి. ప్రజా ధనాన్ని కాపాడండి" అని పోలవరం నియోజకవర్గ వైఎస్ఆర్సిపి ప్రచార విభాగం అధ్యక్షులు కుమ్మరి నాగేంద్ర మరియు ఇతర ప్రజా సంఘాలు ప్రభుత్వానికి డిమాండ్ చేస్తున్నాయి.అని అన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైఎస్ఆర్సిపి ఆర్టిఐ సెక్రటరీ తగరం రాంబాబు, మండల ఆర్టిఐ అధ్యక్షులు దుర్గారావు,నరసింహ, వాసు, వైఎస్ఆర్సిపి ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# జగన్నాధపురంలో భారీ అన్న సమారాధన అధిక సంఖ్యలో భక్తులు తీర్థప్రసాదాలు స్వీకరణ

**దేవస్థానం పాలక సభ్యులు గ్రామస్తుల సహకారాలతో, దశిక రామమోహన్ రావు పద్మావతి దంపతుల ఆశీస్సులతో అన్న సమారాధన**

**పోదూరు, ( ప్రజా జ్యోతి ), - మార్చి-04 :** పోదూరు మండలం జగన్నాధపురంలో వేంచేసియున్న శ్రీ సీతారామస్వామి, అమ్మవార్ల కళ్యాణ మహోత్సవాలు సోమేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ దశిక రామ్మోహనరావు పద్మావతి దంపతుల ఆశీస్సులతో ఘనంగా నిర్వహించారు. శనివారం స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భార్య అన్న సమారాధన నిర్వహించారు. జగన్నాధపురం, కవిటం మార్టేరు, పండిత విల్లూరు పరిసర గ్రామాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలను స్వీకరించారు.ఆలయ ఈవో వి.శ్రీనివాసరాజా ట్రస్టీలు దశిక సోమేశ్వరరావు, బాడిలంక ఏడుకొండలు, గొడుగు పార్టి శివప్రసాద్, శిరాలం సుగుణ, ప్రతివాడ వెంకట పద్మావతి, దిద్దే కమల, మామిడిశెట్టి దుర్గాభవాని, చెల్లబోయిన వాణి, ఎక్స్ ఆఫీషియో మెంబర్ అగ్నిహోత్రం శేషాచార్యులు ఏర్పాట్లను పర్యవేక్షించారు. చైర్మన్ దశిక రామోహనరావు రూ.1,116, చైర్మన్ బొంతు శ్రీనివాస్ రూ.2,000, టిడిపి యూనిట్ ఇన్చార్జ్ జుత్తుగ వెంకటేశ్వరావు



(పండు),రూ.1,000, కొండవీటి వెంకట నాగరాజు సత్యనారాణస్వామి ప్రసాదం, గొడుగుపాటి ముత్యాలరావు క్షీరాన్నం, బాడిలంక ఏడుకొండలు ట్రష్ఠి బూరి,రాచకొండ సత్యనారాయణ పులిహోర, కొమ్మెజు వెంకన్నబాబు, దొంగ శ్రీనివాస్, దశిక సోమేశ్వరరావు ట్రష్ఠి రైస్, అంబళ్ళ కుర్మారావు సాంబారు, దొంగ ధర్మారావు వంకాయబటాని, చెల్లబోయిన నాగేశ్వరరావు, సత్తి వెంకట రెడ్డి, తోత్తరమూడి వరప్రసాద్ పెరుగు, సరుకుల కృష్ణ ప్లేట్లు, గ్లాసులు, సత్తి తాతారెడ్డి వాటర్, దిద్దే కమల రూ.1,116, గొడుగుపాటి శివ ప్రసాద్, పతివాడ వెంకట పద్మాపతి, మామిడిశెట్టి దుర్గాభవాని, చెల్లబోయిన వాణి, శిరాలం సుగుణ, కటకంశెట్టి త్రినాధ్ రావు ఒక్కొక్కరు రూ. 500, గథం సత్య ప్రసాద్, గూన వెంకట నాగరాజు, యర్రం శెట్టి వెంకటేశ్వరావు రూ. 1000 చొప్పున విరాళామందించారు.

## పాత నూతన గూడెంలో ఘనంగా అన్నసమారాధన



**(పోలవరం ప్రతినిధి ప్రజాజ్యోతి)** పాత నూతన గూడెం గ్రామంలోని శ్రీ సీతారామాలయం వద్ద శ్రీరామనవమి వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నస మారాధన కార్యక్రమం భక్తుల కోలాహలం మధ్య ఘనంగా ముగిసింది.

**విశేష పూజలు మరియు కార్యక్రమాలు**

ఉదయం నుండే ఆలయంలో సీతారాములకు ప్రత్యేక అభిషేకాలు, పూజలు మరియు హోమాలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు మహాప్రసాదాన్ని పంపిణీ చేశారు.

**3000 మందికి పైగా అన్నదానం**

ఈ అన్నదాన కార్యక్రమంలో గ్రామస్తులతో పాటు పరిసర ప్రాంతాల నుండి సుమారు 3000 మందికి పైగా భక్తులు పాల్గొన్నారు. ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయ కమిటీ సభ్యులు క్రమబద్ధమైన ఏర్పాట్లు చేశారు. స్వచ్ఛంద సేవకులు వడ్డనలో మరియు క్రమశిక్షణను పర్యవేక్షించడంలో చురుగ్గా పాల్గొన్నారు.చివరగా, భక్తులందరూ భక్తిశ్రద్ధలతో ప్రసాదాన్ని స్వీకరించి ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## స్వర్ణ ఆంధ్ర ఏ2047 బడ్జెట్ 2026-27 అవుట్‌రీచ్ లో పాల్గొన్న ఎమ్మెల్యే బీవీ




ఎమ్మిగనూరు ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించిన స్వర్ణ ఆంధ్ర ఏ2047 బడ్జెట్ 2026 27 అవుట్‌రీచ్ పాల్గొన్న ఎమ్మెల్యే డా. బి.వి. జయ నాగేశ్వర రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఎమ్మిగనూరు నియోజకవర్గ అభివృద్ధిని వేగవంతం చేయడానికి రోడ్లు, తాగునీరు, డ్రైనేజీ, వ్యవసాయం, విద్య, ఆరోగ్యం మరియు మౌలిక వసతుల అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తున్నామని తెలిపారు. ప్రజల సంక్షేమాన్ని ప్రధాన లక్ష్యంగా తీసుకుని ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రతి అర్హులైన లబ్ధిదారులకు చేరేలా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.2026-27 ఆర్థిక సంవత్సర బడ్జెట్‌లో ఎమ్మిగనూరు నియోజకవర్గ అభివృద్ధి కోసం అవసరమైన నిధులను సమకూర్చేందుకు ప్రభుత్వం దృష్టి సారించిందని, అభివృద్ధి పనులకు ప్రాధాన్యత కల్పిస్తూ మరిన్ని ప్రాజెక్టులను తీసుకురావడానికి కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. స్వర్ణ ఆంధ్ర లక్ష్య సాధనలో ఎమ్మిగనూరు నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు సమిష్టిగా పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రత్యేక అధికారి (గ్రాణ), మూడు మండలాల ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్, టీడీపీ మండల మరియు పట్టణ కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ప్రశిక్షణ



**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 4 (ప్రజా జ్యోతి)** బద్వేల్ నియోజకవర్గం లోని అట్లూరు మరియు గోపవరం మండలాల లో పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహా అభియాన్' కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పుష్పాల శ్రీనాథ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ బలోపేతం, అంతర్గత విషయాలపై నాయకులకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో అన్నపురెడ్డి అశోక్ కుమార్ రెడ్డి కిసాన్ మోర్చా కడప జిల్లా అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి ఉట్టి శ్రీనివాసులు, చీ.ఎ సుబ్బారెడ్డి, భాస్కర్ రెడ్డి,యువ మోర్చా స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ పవన్ కుమార్, కిరణ్ కుమార్ ,సంజీవ రెడ్డి, రవిచంద్ర రెడ్డి, గురు శేఖర్, రామకృష్ణా రెడ్డి, కుప్పాల నరసింహులు, సుధాకర్ రెడ్డి,వనం నరసింహులు, వెంకటేష్ రెడ్డి, తిరుపాల్, శివ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరాముల వారి గుడి నిర్మాణానికి భూమి పూజ చేసిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



**రామాపురం ఏప్రిల్ 04 ప్రజా జ్యోతి** రామాపురం మండలం కుమ్మరపల్లె గ్రామంలోని దూదేకుల పల్లెలో శ్రీరాముల వారి గుడి నూతన నిర్మాణానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి భూమి పూజ నిర్వహించి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి గారు మాట్లాడుతూ, దేవాలయాలు గ్రామీణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకలని పేర్కొన్నారు. ఆలయ నిర్మాణం గ్రామాభివృద్ధికి దోహద పడుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, గ్రామ పెద్దలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అసెంబ్లీ పెరుగుదలతో ఈసారైనా జనసేన పార్టీ తరఫున అక్కల రామ్మోహన్ రావు( గాంధీ)కి ఎమ్మెల్యేగా సీటు దక్కేనా...!!








**జనసేన పార్టీ కార్యకర్తల అభిప్రాయం...!**

**జి.కొండూరు:(ఏప్రిల్ 04,ప్రజా జ్యోతి రిపోర్టర్ భట్టిప్రోలు నాగేశ్వరరావు):** రాష్ట్రంలో ఇప్పటివరకు 175 అసెంబ్లీ స్థానాలు కలిగి ఉన్నాయి. 2029 సంవత్సరంలో జరిగే ఎన్నికల సమయానికి 88 అసెంబ్లీ సీట్లు అదనంగా పెరగనున్నాయని,రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే ప్రకటించింది. ఈ తరణంలో రాష్ట్రంలో మొత్తం అసెంబ్లీ సీట్లు 263 కానున్నాయి. ఈ పరిస్థితుల్లో రాష్ట్రంలో కూటమి ప్రభుత్వంలో భాగస్వామిగా ఉన్న జనసేన పార్టీకి గతంలో కంటే 2029 లో జరిగే ఎన్నికల్లో....అదనంగా సీట్లు దక్కే అవకాశం ఉంది. ఈ పరిస్థితుల్లో సీట్లు పెరుగుదలతో మైలవరం నియోజవర్గం రెండు అసెంబ్లీ స్థానాలుగా మార్పు చెందుతుండటం తో రెండిట్లో ఒక అసెంబ్లీ స్థానానికి జనసేన పార్టీ పోటీ చేసే అవకాశం లేకపోలేదు. ఈ తరుణంలో జనసేన పార్టీ తరఫున పోటీ చేసే నాయకుడు.....సమర్థుడు అక్కల రామ్మోహన్ రావు (గాంధీ )ఉన్నారని చెప్పవచ్చు. ఇప్పటికే మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్ ఛార్జ్ గా అక్కల రామ్మోహన్ రావు గాంధీ (నెహ్రూ) బాధ్యతలు చేపట్టి జనసేన పార్టీ పెరుగుదలకు ఎంతో కృషి చేస్తున్నారని చెప్పడంలో అతియో శక్తి కాదు. అక్కల రామ్మోహన్ రావు (గాంధీ) అతి చిన్న వయస్సు నుండి రాజకీయ రంగంలో రాణిస్తూ.... అన్ని వర్గాల ప్రజల మద్దతు పొందుతు అందరివాడిగా ప్రజల మనసుల్లో నిలిచారు. అక్కల రామ్మోహన్ (గాంధీ) 1995 సంవత్సరం నుండి 2000 సంవత్సరం వరకు కొండపల్లి యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ గా పని చేశారు. అలాగే 2000 నుండి 2006 సంవత్సరం వరకు వైస్ ఎంపీపీ గా పని చేశారు. అలాగే 2007 వ సంవత్సరం నుండి 2013 సంవత్సరం వరకు జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ గా పని చేశారు. అలాగే 2013 నుండి 2017 వరకు ఆల్ ఇండియా యాంటీ క్రాఫ్ట్ డైరెక్టర్ గా పని చేశారు. అలాగే 2019 సంవత్సరంలో మైలవరం నియోజకవర్గం నుండి జనసేన పార్టీ తరఫున పోటీ చేశారు. అలాగే 2019 నుండి నేటి వరకు జనసేన పార్టీ మైలవరం నియోజకవర్గ ఇన్చార్జిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. అలాగే జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధిగా పనిచేస్తున్నారు. గ్రామపంచాయతీ, మండల ఎంపీపీ, జడ్పిటిసి ఎన్నికల్లో ఆయా అభ్యర్థుల గెలుపు కోసం ప్రధాన పాత్ర పోషించారు. అలాగే గత ఎన్నికల్లో గెలుపు కోసం కూటమి ప్రభుత్వం తరఫున పోటీ చేసిన వసంత కృష్ణ ప్రసాద్ గెలుపు కోసం ఎంతో కృషి చేశారు. పార్టీలకు ప్రభుత్వానికి సంబంధం లేకుండా ఇబ్రహీంపట్నంలో కాలుష్య నియంత్రణకు పార్టీలకు అతీతంగా ప్రజా సమస్యలను పరిగణలోకి తీసుకొని ప్రజా పోరాటాలు నిర్వహించారు. అలాగే వి టి పిఎస్ లో స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని గళం ఎత్తారు. అలాగే రాష్ట్ర ప్రజల ఆరోగ్య నిమిత్తం సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మించాలని ప్రభుత్వాన్ని అడుగుతున్నారు. అలాగే మైలవరం నియోజవర్గంలో తాగునీటి.... సాగునీటి కోసం ఎమ్మెల్యే,ఎంపీ నాయకులతో కలిసి నిరంతరం కృషి చేస్తున్నారు. అలాగే కొండపల్లి రైల్వే స్టేషన్.... కొండపల్లి ఖిల్లా అభివృద్ధి కోసం ఎంతో కృషి చేస్తున్నారు. ఇలాంటి ప్రజా నాయకుడు 2029 సంవత్సరంలో జరిగే ఎన్నికల్లో జనసేన పార్టీ తరఫున ఎమ్మెల్యేగా పోటీ చేసే అవకాశం రావాలని మైలవరం నియోజవర్గం అన్ని వర్గాల ప్రజల ముక్త కంఠంతో కోరుతున్నారు.

## బీఆర్ నాయుడును ఛైర్మన్ పదవి నుండి వెంటనే తొలగించాలి



**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 4 (ప్రజా జ్యోతి)** పరమ పవిత్రమైన తిరుమల తిరుపతి దేవస్థానం గౌరవాన్ని కాపాడాల్సిన బాధ్యత ఉన్న ఛైర్మన్ బీఆర్ నాయుడు గారి అనైతిక కార్యకలాపాలు, అనుచిత వ్యాఖ్యలు తిరుమల మహత్యాన్ని దిగజార్చుతున్నాయని వైయస్ఆర్‌సీపీ నాయకులు తీవ్రంగా ఆందోళన వ్యక్తం చేశారు. ఈ అంశంపై ప్రభుత్వం స్పందించకపోవడం, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు నిర్లక్ష్యంగా వ్యవహరించడం భక్తుల మనోభావాలను దెబ్బతీస్తోందని విమర్శించారు. పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్ మోహన్ రెడ్డి గారి ఆదేశాల మేరకు, తిరుమల పవిత్రతను కాపాడే దిశగా బీఆర్ నాయుడును వెంటనే ఛైర్మన్ పదవి నుండి తొలగించాలని డిమాండ్ చేస్తూ, ఈరోజు బద్వేల్ టౌన్ నెల్లూరు రోడ్డులో ఉన్న వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి ఎమ్మెల్యే డాక్టర్ దాసరి సుధా ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ,ఎమ్మెల్యే గార్లు మాట్లాడుతూ.. తిరుమల పవిత్రత విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు ఉద్దేశపూర్వకంగానే నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. తిరుమల పవిత్రతను కాపాడాల్సిన బాధ్యతను విస్మరించి, వివాదాస్పద వ్యక్తులను ప్రోత్సహించడం ద్వారా ప్రజలకు తప్పుడు సందేశం ఇస్తున్నారని అన్నారు. ఒంటిమిట్ట శ్రీ కోదండరామాలయంలో జరిగిన కార్యక్రమాల్లో, అలాగే వ్యక్తిగత కార్యక్రమాల్లో కూడా బీఆర్ నాయుడును వెంటబెట్టుకుని తిరగడం ద్వారా ఆలయాల గౌరవాన్ని తగ్గించే చర్యలకు పాల్పడుతున్నారని విమర్శించారు. ఇటువంటి వ్యక్తులను కీలక పదవుల్లో ఉంచడం ద్వారా ఆధ్యాత్మిక విలువలు దెబ్బతింటాయని పేర్కొన్నారు. తిరుమల పవిత్రతను, దేవుడి ప్రతిష్ఠను, ఆధ్యాత్మికతను కాపాడేందుకు తక్షణ చర్యలు తీసుకుని బీఆర్ నాయుడును పదవి నుండి తొలగించాలని ప్రభుత్వం వెంటనే నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బద్వేలు నియోజకవర్గానికి చెందిన పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# తిరుమల పవిత్రతను కాపాడాలి... దేవుళ్లను రాజకీయాలకు దూరంగా ఉంచాలి

:వైఎస్ఆర్‌సీపీ నేతలు



**రామాపురం ఏప్రిల్ 04 ప్రజా జ్యోతి** రామాపురం మండలం హసనాపురం గ్రామం యర్రంగివాండ్లపల్లెలోని శ్రీ ప్రసన్న లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి రమేష్ కుమార్ రెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ తిరుమల పవిత్రతను కాపాడడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. కూటమి నేతలు రాజకీయ లాభాల కోసం దేవుళ్లను రాజకీయాల్లోకి లాగడం సరైంది కాదని విమర్శించారు. తిరుమల లడ్డూ విషయంలో ఎటు వంటి ఆధారాలు లేకుండానే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దుష్ప్రచారం చేసి ప్రజల మనోభావాలను దెబ్బతీశా రని ఆరోపించారు. సుప్రీంకోర్టు నియమించిన కమిటీ పరీక్షలలో లడ్డూలో జంతువుల కొవ్వు లేదని తేలినా, ప్రభు త్వం ప్రచారం ఆపలేదని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం అభివృద్ధి కంటే ప్రచార ఆర్భాటాలకు ప్రాధాన్యత ఇస్తోందని ఆయన విమర్శించారు. జగన్ ప్రభుత్వ హయాంలో పక్కా గృహాల నిర్మాణానికి భారీగా నిధులు ఖర్చు చేశామని, కానీ ప్రస్తుతం కూటమి నేతలు చేసిన పనులపై నిందలు వేస్తున్నారని అన్నారు. అమరావతి రాజధాని కోసం అధిక వ్యయం చేస్తున్నారని కూడా ఆయన పేర్కొన్నారు. వెలిగల్లు ప్రాజెక్ట్, కాలేటి వాగు వంటి ప్రాజెక్టుల పనులను ప్రస్తుత ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని, అవి పూర్తయితే ప్రాంతానికి సాగునీరు అందుతుందని తెలిపారు జల జీవన్ మిషన్ కూడా జగన్ హయాంలోనే ప్రారంభమైందని గుర్తుచేశారు. రాయచోటి జిల్లా కేంద్రాన్ని తొలగించడం దుర్మార్గమని శ్రీకాంత్ రెడ్డి ధ్వజమెత్తారు. గత ప్రభుత్వంలో చేసిన అభివృద్ధి పనులను నిర్వీర్యం చేస్తున్నారని విమర్శించారు. ఎన్నికల హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పార్టీ కార్యకర్తలకు పిలుపుని చ్చారు. నియోజకవర్గంలో గ్రామ కమిటీల ఏర్పాటుకు సహకరించిన నాయకులు, కార్యకర్తలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఇదే సందర్భంగా రమేష్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ తిరుమల లడ్డూ విషయంలో ముఖ్యమంత్రి దుష్ప్రచారం చేసి పాపాన్ని మూటకట్టుకున్నారని విమర్శించారు. రాష్ట్ర సంపదను అమరావతిలోనే ఖర్చు చేస్తూ మిగతా ప్రాంతాలను నిర్లక్ష్యం చేస్తున్నారని అన్నారు. ఆలయాల పవిత్రతపై ఎవరైనా ఆటలాడితే ఊరుకోమని ఆయన హెచ్చరించారు.

## దొడియం గ్రామంలో షా శాలంపీర్ ఖాద్రీవారి ఉరుసు తేదీ ఖరారు

**మే 7, 8, 9 తేదీలలో ఉరుసు మహోత్సవం**

**దొడియం దర్గా ఉరుసుకు ఏర్పాట్లు ప్రారంభం**

**ఉరుసు తేదీ ఖరారు చేయడంతో గ్రామంలో సందడి**

**ఘనంగా నిర్వహించనున్న షా శాలంపీర్ ఖాద్రీవారి ఉరుసు మహోత్సవం ??**



**ఏప్రిల్ 4 ప్రజా జ్యోతి న్యూస్ మైలవరం** మైలవరం మండలం దొడియం గ్రామంలో మషాయక్ హజరత్ సయ్యద్ షా శాలంపీర్ ఖాద్రీవారి ఉరుసు మహోత్సవం నిర్వహణకు తేదీలు ఖరారు అయ్యాయి. గ్రామంలోని దర్గా వద్ద ప్రతి సంవత్సరం నిర్వహించే ఈ ఉరుసు మహోత్సవం ఈ సంవత్సరం మే 7, 8, 9 తేదీలలో ఘనంగా నిర్వహించనున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు, మతపరమైన కార్యక్రమాలు, అన్నదానం మరియు భక్తులకు ప్రత్యేక ఏర్పాట్లు చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ ఉరుసు మహోత్సవానికి దొడియం గ్రామంతో పాటు పరిసర గ్రామాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై ప్రార్థనలు నిర్వహిస్తారని వారు పేర్కొన్నారు. గ్రామ ప్రజలు మరియు కమిటీ సభ్యులు కలిసి ఉరుసు మహోత్సవాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.

# అప్రెంటిస్‌షిప్‌నకు ఆర్టీసీ దరఖాస్తుల ఆహ్వానం

-మొదటిపేజీ తరువాయి




సవాలుగా మారిన ఈ సమయంలో ఆర్టీసీ సంస్థ ఇంజినీరింగ్, నాన్ ఇంజినీరింగ్ అభ్యర్థులకు జాతీయ అప్రెంటిస్ పథకం ద్వారా అప్రెంటిస్‌షిప్ చేసేందుకు అవకాశం ఇవ్వాలని తాజాగా నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం దరఖాస్తుల స్వీకరణ కొనసాగుతోంది.

**మూడేళ్ల శిక్షణ కార్యక్రమం**

ఇంజినీరింగ్ కోర్సులు పూర్తి చేసిన వారు వెంటనే ఉద్యోగం సంపాదించలేకపోతున్నారు. ఏ ఉద్యోగానికి వెళ్లినా అనుభవం గురించే ఆరా తీస్తున్నారు. ఎలాంటి అనుభవం లేని అభ్యర్థులు ఉద్యోగం సంపాదించడం నిజంగా ఓ అరుదైన అవకాశం. ఈ నేపథ్యంలో జాతీయ అప్రెంటిస్?షిప్ పథకం ద్వారా ఇంజినీరింగ్, నాన్-ఇంజినీరింగ్ అభ్యర్థులు అప్రెంటిస్‌షిప్‌లు చేసేందుకు ఆర్టీసీ ఈ నిర్ణయం తీసుకుంది. దీనిలో ఎంపికైన అభ్యర్థులు శిక్షణతో పాటు ఆర్థిక సహాయం కూడా పొందుతారు. మొత్తం మూడేళ్ల ప్రోగ్రామ్‌గా దీనిని ప్రవేశపెట్టారు. ఎంపికైన అభ్యర్థులకు నెలవారీ స్టైఫెండ్ ఇస్తారు.

**మెరుగైన సేవలకు అవకాశం**

ఉమ్మడి మెదక్, వికారాబాద్ జిల్లాల్లో మొత్తం 11 డిపోల్లో శిక్షణ అవకాశాలు కల్పించారు. ఇక్కడ ప్రతి దానిలో ఇద్దరు అసిస్టెంట్ మేనేజర్లు పని చేస్తున్నారు. వారు మెకానికల్, ట్రాఫిక్ విభాగాలను పర్యవేక్షిస్తారు. అధిక పని భారం కారణంగా ఆర్టీసీ పలు సవాళ్లను ఎదుర్కొంటోంది. ఈ అప్రెంటిస్?షిప్ కార్యక్రమం అమలుతో ఈ సమస్య దూరం అవుతుందని భావిస్తున్నారు. మేనేజర్లకు సహాయం చేయడానికి అప్రెంటిస్?షిప్ అభ్యర్థులు తోడైతే మెకానికల్, ట్రాఫిక్ విభాగాల నిర్వహణ సులభం కానుంది. ప్రయాణికులకు మరింత మెరుగైన సేవలను అందించడం సాధ్యం కానుంది.

**ఎవరు అర్హులంటే? :**

ఇంజినీరింగ్ (మెకానికల్, ఆటోమొబైల్, ఎలక్ట్రికల్)
జనరల్ డిగ్రీ – బీఏ, బీకామ్, బీఎస్సీ, బీబీఏ, బీసీఏ.
2020–21 ఏడాదిలో లేదా ఆ తర్వాత ఈ కోర్సులను పూర్తి చేసిన వారు మాత్రమే దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు.

నెలవారీ స్టైఫెండ్ వివరాలు : ఇంజినీరింగ్ అభ్యర్థులు మొదటి సంవత్సరంలో రూ. 18,000, రెండో సంవత్సరంలో రూ. 20,000, మూడో సంవత్సరంలో రూ. 22,000 నెలవారీ స్టైఫెండ్‌ను తీసుకుంటారు. నాన్-ఇంజినీరింగ్ అభ్యర్థులకు రూ. 16,000, రూ. 17,500, రూ. 19,000 లభిస్తాయి.

దరఖాస్తు ఎలా చేయాలంటే : ఆసక్తి గల అభ్యర్థులు ఈ నెల 15వ తేదీలోగా తమ దరఖాస్తులను సమర్పించాలి. పూర్తి వివరాల కోసం ఫ్ట్రజూం://అఫ్ం.వ౨బమ్ఘ్అశీఅ.ౖశీజ.ఱఅ వెబ్‌సైట్‌ను సందర్శించండి.

"ఇంజినీరింగ్?, నాన్? ఇంజినీరింగ్? అభ్యర్థులు ఆర్టీసీ కల్పించిన సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలి. దరఖాస్తు చేసిన వారిలో అర్హులను ఎంపిక చేసి డిపోలకు కేటాయిస్తారు. అన్ని అంశాల్లో నైపుణ్యం సాధించేలా శిక్షణకు ప్రణాళిక సిద్ధం చేశాం" – విజయభాస్కర్, ఆర్టీసీ అధికారి.? సురక్షిత ప్రయాణం కోసం ఆర్టీసీ కొత్త నిర్ణయం : ఇదిలా ఉండగా, ప్రమాదాల నివారణకు ఆర్టీసీ ప్రత్యేక చర్యలు అమలు చేస్తోంది. ఇటీవల ప్రమాదాలకు గురైన డ్రైవర్లకు ప్రత్యేక శిక్షణ ఇచ్చి వివిధ సూచనలు జారీ చేశారు. అంతేకాకుండా డ్రైవర్లు తమ విధులను మొదలు పెట్టే ముందు మద్యం సేవించారా లేదా అని ధృవీకరించడానికి డిపోల్లో తప్పకుండా పర్యవేక్షణ చేస్తున్నారు. కొందరు డ్రైవర్లు విధుల్లో ఉండగా మొబైల్ ఫోన్లు వాడుతున్నారని ప్రయాణికుల నుంచి ఫిర్యాదులు అందుతున్నాయి. ఈ నేపథ్యంలో అధికారులు రాష్ట్రవ్యాప్తంగా ఈ కార్యక్రమాన్ని అమలు చేయాలని నిర్ణయించారు. ఇందులో భాగంగా ప్రారంభంలో ప్రయోగాత్మకంగా కొన్ని డిపోలను ఎంపిక చేశారు. ఈ విధానాన్ని క్రమంగా అన్ని డిపోల్లో రానున్నాయి. ప్రయాణికులకు సురక్షిత ప్రయాణాన్ని కల్పించాలనే లక్ష్యంతో ఆర్టీసీ ఈ నిర్ణయం తీసుకుంది.

## బాల్య వివాహాలు లేని సమాజమే లక్ష్యం

**శ్రీరామ్ నగర్ కాలనీలో అధికారుల విస్తృత అవగాహన**



**ఎటపాక, ఏప్రిల్ 04 (ప్రజాజ్యోతి):**సమాజంలో వేళ్లూనుకున్న బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ నడుం బిగించాలని ఐసిడిఎస్ సిడిపిఓ పి. అరుణ పిలుపునిచ్చారు. శనివారం సాయంత్రం మండల పరిధిలోని శ్రీరామ్ నగర్ కాలనీలో మండల స్థాయి బాల్య వివాహాల నిర్మూలన కమిటీ ఆధ్వర్యంలో భారీ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన తహశీల్దార్ శ్రీనివాస్, ఎంపిడిఓ విజయా దత్ మాట్లాడుతూ చిన్న వయసులో వివాహాలు చేయడం వల్ల బాలికల ఆరోగ్యం దెబ్బతినడమే కాకుండా 'టీనేజ్ ప్రెగ్నెన్సీ' వంటి క్లిష్ట సమస్యల వల్ల ప్రాణాపాయం పొంచి ఉందన్నారు. చదువుకోవాల్సిన వయసులో పెళ్లిళు చేసి వారి భవిష్యత్తును అంధకారం చేయవద్దని తల్లిదండ్రులకు సూచించారు. ఎటపాక ఎస్సై జి.అప్పలరాజు మాట్లాడుతూ, ప్రస్తుతం యువత గంజాయి వంటి వ్యసనాలకు బానిసలై జీవితాలను నాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గంజాయి రవాణా చేసినా, వినియోగించినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. గ్రామాల్లో అనుమానిత వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. బాల్య వివాహాల వల్ల కలిగే చట్టపరమైన ఇబ్బందులు, అనారోగ్య సమస్యలపై ప్రజలకు వివరించారు. గ్రామ పెద్దలు, యువత కలిసి గంజాయి రహిత మండలంగా తీర్చిదిద్దాలని నిర్ణయించారు. వైద్య సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, అంగన్వాడీ కార్యకర్తలు, గ్రామ పెద్దలు మరియు అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు. సమాజంలో మార్పు రావాలంటే అది ఇంటి నుంచే మొదలవ్వాలని, ఆడపిల్లలను ఉన్నత చదువులు చదివించాలని అధికారులు ఈ సందర్భంగా కోరారు.

# తిరుమల తిరుపతి పవిత్రతను కాపాడాలి







మెలియాపుట్టి (ప్రతినిది )
పి. రవికుమార్

ప్రజా జ్యోతి ఏప్రిల్ 04:రోజు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయం పిలుపుమేరకు తిరుమల పవిత్రతను కాపాడాలని మరియు బి.ఆర్. నాయుడుని వెంటనే ఛైర్మన్ పదవి నుండి తొలగించాలని డిమాండ్ చేస్తూ మండల కేంద్రంలో శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో వైఎస్ఆర్సీపీ రాష్ట్ర క్రమశిక్షణా కమిటీ సభ్యులు మరియు మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలు మరియు శ్రీవారి భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతి చట్టభద్రత చారిత్రాత్మకం
# తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గడ్డం రామకృష్ణారెడ్డి ఉద్ఘాటన

**బనగానపల్లె ఎప్రిల్ = 4**ప్రజాజ్యోతి ప్రతినిది12 సంవత్సరాల కిందట ఎన్నో అవమానాలు మరెన్నో అసమానతల మధ్య విభజించిన రాజధాని లేని రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ఆవిర్భవించిందనీ, కానీ ఆనాడు రాష్ట్ర ప్రజలు ఒక చారిత్రాత్మకమైనటువంటి నిర్ణయం తీసుకొని సమర్ధ పాలకుడిగా అపార రాజకీయ అనుభవజ్ఞుడైన తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు గారిని తమ పాలకుడిగా ఎన్నుకోవడం వల్ల ఐదేళ్ల కాలంలోని అమరావతిని ఆంధ్రప్రదేశ్ రాజధానిగా నిశ్చయించి, వేల ఎకరాల భూమిని రాజధాని కోసం ఇవ్వడానికి అన్నదాతలు ముందుకు రావడంతో బృహత్తర ప్రణాళికలతో ముందుకు తీసుకెళుతున్నటువంటి దశలో 2019లో మాయమాటలతో కల్లబొల్లి కబుర్లతో అధికారంలోకి వచ్చినటువంటి వినాశనకరమైనటువంటి పాలకుడు జగన్మోహన్ రెడ్డి యొక్క దరిద్రమైన పాలిన ఫలితంగా మూడు రాజధానుల పేరుతో ఆయన అమరావతిపై అక్కసు వెళ్లగక్కారని భూములు ఇచ్చిన రైతులపై ఉక్కు పాదం మోపి అష్ట కష్టాలపాలు చేశారని కానీ రెండేళ్ల క్రితం మరొక్కసారి ఆంధ్రప్రదేశ్ ప్రజలు చూపిన మన్ననలతో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయ్యాక రాజధానిగా అమరావతి అభివృద్ధి పథంలో దూసుకు వెళు ్తందని ఈ దశలో గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, యువ నాయకుడు రాష్ట్ర మంత్రి నారా లోకేష్ ప్రత్యేక చొరవతో ప్రధాని నరేంద్ర మోడీ గారిని కేంద్ర మంత్రులను ఒప్పించి లోక్సభ సాక్షిగా అమరావతిని శాశ్వత రాజధానిగా చట్టభద్రత తీసుకురావడం ఒక చారిత్రాత్మకమైనటువంటి నిర్ణయం అని గడ్డం రామకృష్ణారెడ్డి హర్షణ వ్యక్తం చేశారు. లోక్సభ సాక్షిగా జరిగిన చర్చల్లో పార్లమెంటు లోని అధికార ప్రతిపక్ష పార్టీలన్నీ కూడా ముక్తకంఠం తో ఆంధ్ర ప్రదేశ్ రాజధానిగా అమరావతి శాశ్వతమైనటువంటిదని పేర్కొనడం చాలా సంతోషాన్నిచ్చిందని ఆయన పేర్కొన్నారు. ప్రతిపక్షానికి చెందిన సమాజ్వాది పార్టీ ఎంపీ ధర్మేంద్ర, కాంగ్రెస్ ఎంపీ రేణుకా చౌదరి సైతం ఆంధ్ర ప్రదేశ్ రాజధానిగా అమరావతికి చట్ట భద్రత కల్పించడానికి మద్దతుగా మాట్లాడుతుంటే తట్టుకోలేని వైకాపా ఎంపీలు మాత్రమే పార్లమెంట్ నుంచి పలాయనం చిత్తగించారని ఇలాంటి పార్టీ ఆంధ్రప్రదేశ్ లో ఉండడం చాలా సిగ్గుచేటుగా ఉందని ఈ సందర్భంగా గడ్డం రామకృష్ణారెడ్డి గారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒకవైపు రాష్ట్రంలో ఢిల్లీలో ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతి శాశ్వతం అంటూ హర్షద్వనాలు వ్యక్తం చేస్తున్న వేళలో జగన్ అండ్ కో మావిగన్ అంటూ మాయమాటలతో మరోసారి అమరావతి ప్రభను తగ్గించడానికి కుటిల ప్రయత్నాలు చేస్తుందని దీన్ని ప్రజలు గమనించి వైకాపా నాయకులకు బుద్ధి వచ్చేలా చీపురులతో తరిమే పరిస్థితి ఉంటుందని ఈ సందర్భంగా వైకాపా తీరుపై గడ్డం రామకృష్ణారెడ్డి అసహనం వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ రాజధాని ఒకటేనని అది అమరావతి అని ఇంకా విద్యార్థులు ఘంటాపదంగా చెప్పుకోవచ్చని ఈ సందర్భంగా విద్యార్థులకు గడ్డం రామకృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. భవిష్యత్తులో రాజధాని మరియు రాష్ట్రం అంతా కూడా మరింత వేగవంతంగా అభివృద్ధిలో దూసుకుపోనుందని ఈ సందర్భంగా గడ్డం రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గడ్డం రామకృష్ణారెడ్డి గారితో పాటు కోవెలకుంట్ల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



# సన్‌రైజ్ జూనియర్ కళాశాల ను ప్రారంభించిన రాష్ట్ర మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్

**బనగానపల్లె (నంద్యాల)ఎప్రిల్ 4**ప్రజాజ్యోతి ప్రతినిది నంద్యాల పట్టణం స్థానిక మున్సిపల్ ఆఫీస్ దగ్గర పద్మావతి నగర్ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన సన్‌రైజ్ జూనియర్ కళాశాలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ శనివారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంలో ప్రైవేట్ విద్యాసంస్థల పాత్ర కీలకమన్నారు . ఐఐటి– జెఈఈ , నీట్ వంటి పోటీ పరీక్షల్లో విద్యార్థులు రాణించేలా ఉత్తమ శిక్షణ అందించాలని కళాశాల యాజమాన్యానికి సూచించారు. అలాగే సన్‌రైజ్ జూనియర్ కళాశాల యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు కళాశాల యాజమాన్యం మాట్లాడుతూ.. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని అనుభవజ్ఞులైన అధ్యాపకులతో ఉత్తమ కోచింగ్ ప్రోగ్రామ్‌లను (ఐఐటీ జేఈఈ మైన్స్ /అడ్వాన్స్ ఎఐఐఎమ్ఎస్ /నీట్ ) అందిస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని నంద్యాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో నంద్యాల మార్కెట్ యార్డ్ చైర్మన్ గుంటుపల్లి హరిబాబు, కళాశాల చైర్మన్ పరుచూరి శ్రీరాములు , డైరెక్టర్లు అనిల్ కుమార్ , శ్రీరాములు , కొండా రమేష్ మరియు కళాశాల ప్రిన్సిపాల్ ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు.



# ఘనంగా రన్ ఫర్ జీసస్ వందలాది విశ్వాసులతో ఆధ్యాత్మిక ఐక్యత,ప్రేమ సందేశాల ప్రతిధ్వని

**ఏప్రిల్ 04 (ప్రజా జ్యోతి ఎమ్మిగనూరు అర్బన్ ప్రతినిధి)** ప్రభువు యేసుక్రీస్తు ప్రేమ, శాంతి, సేవా భావాలను ప్రజల్లో విస్తరించడమే లక్ష్యంగా నిర్వహించిన రన్ ఫర్ జీజస్ కార్యక్రమం ఎమ్మిగనూరు పట్టణంలో అత్యంత ఘనంగా, భక్తి శ్రద్ధల మధ్య విజయవంతంగా జరిగింది. ఈ కార్యక్రమంలో వందలాదిగా క్రైస్తవ విశ్వాసులు పాల్గొని ఆధ్యాత్మిక ఐక్యతను చాటారు. పట్టణంలోని వివిధ ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున తరలివచ్చిన విశ్వాసులు ఉత్సాహభరితంగా రన్‌లో పాల్గొని యేసుక్రీస్తు బోధించిన ప్రేమ, శాంతి, సహనం, సేవా తత్వాలను ప్రజలకు తెలియజేశారు. కార్యక్రమం మొత్తం భక్తి పరవశంతో, ఆధ్యాత్మిక ఉత్సాహంతో నిండిపోయింది. ఈ సందర్భంగా వివిధ సంఘాలకు చెందిన పాస్టర్లు, ఫాదర్లు ఒకే వేదికపై చేరి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించడం విశేషంగా నిలిచింది. సమాజంలో సౌహార్దత, పరస్పర గౌరవం, ఐక్యత పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో అవసరమని వారు పేర్కొన్నారు. యం.బి యెరూషలేము సంఘం నుంచి ప్రారంభమైన ఈ రన్ పట్టణంలోని ప్రధాన వీధుల గుండా సాగుతూ ప్రజల దృష్టిని ఆకర్షించింది. పాల్గొన్న యువత, మహిళలు, పెద్దలు ఉత్సాహంగా నినాదాలు చేస్తూ కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. వారి పాల్గొనడం ద్వారా కార్యక్రమం మరింత ఉత్సాహభరితంగా మారింది. విజయవంతం కావడానికి నిర్వాహకులు సమర్థవంతమైన ఏర్పాట్లు చేయగా, స్థానిక ప్రజలు కూడా సహకారం అందించి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ రన్ ఫర్ జీజస్ కార్యక్రమం ద్వారా ఆధ్యాత్మిక సందేశం సమాజానికి విస్తరించడమే కాకుండా, ఐక్యతకు ప్రతీకగా నిలిచింది. ఈ కార్యక్రమంలో రన్ ఫర్ జీసస్ ప్రెసిడెంట్ రెవ.యాకూబ్ మరియు రేవ. డా.బండెల జయరాజు మరియు ఎమ్మిగనూరు టౌన్ పాస్టర్స్ ప్రెసిడెంట్ ఎలీషా, ఆర్సీఎం చర్చి ఫాదర్ బాబు, హోసన్న చర్చి పాస్టర్ దాసన్న, సిఎస్ఐ చర్చ్ పాస్టర్స్ మరియు టౌన్ పాస్టర్స్ రన్ ఫర్ జీసస్ కమిటీ వెస్లీ సునీల్ మరియు ఉదయ్ కుమార్ ఆయా చర్చిల సంఘ విశ్వాసులు పాల్గొన్నారు.



## వికలాంగుల నూతన కమిటీ ఏర్పాటు



**బనగానపల్లె ఎప్రిల్ =** 4ప్రజాజ్యోతి ప్రతినిది బనగానపల్లె మండలంలో వికలాంగుల నూతన కమిటీ ఏర్పాటు చేశారు అనంతరం ఎస్సై కల్పన మేడంను మర్యదపూర్వంగా కలిశారు బనగానపల్లె మండల అధ్యక్షుడు అబ్దుల్ అజీజ్ బనగానపల్లె మండల ఉపాధ్యక్షులు కే గోపి బనగానపల్లె మండల ప్రధాన కార్యదర్శి బి వెంకటేష్ బనగానపల్లె మండల ప్రచార కార్యదర్శి బి సుబ్బయ్య బనగానపల్లె మండల ట్రెజరీ మహబూబ్ బాషా ఎస్సై కల్పన మేడం శాలువ పూలమాలతో అధ్యక్షుడు అబ్దుల్ అజీజ్ ను సత్కరించారు ఈ కార్యక్రమంలో వికలాంగులు పాల్గోన్నారు

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మం.రామేశ్వర్ రెడ్డ



**బనగానపల్లె ఎప్రిల్ = 4 ప్రజా జ్యోతి ప్రతినిదిశ్రీ** లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం నందు. కొలిమిగుండం మండలంలోని కొలిమిగుండ్ల గ్రామానికి చెందిన ఉలువల రామ లక్ష్మయ్య ఉ ఉలవల లక్ష్మీదేవి కుమారుడు ఉలవల బాలన్న ప్రణయ వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన కొలిమిగుండ్ల టిడిపి మండల అధ్యక్షులు శ్రీ మూలే రామేశ్వర్ రెడ్డి .టిడిపి నాయకులు పాల్గోన్నారు

## నియోజకవర్గంలో త్రాగునీటి సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే ఎంజిఆర్ కృషి.



**ది. 04/04/2026.ప్రజా జ్యోతి రిపోర్టర్ :–**యం. నరేష్.పాతపట్నం నియోజకవర్గంలో వేసవిలో నెలకొన్న త్రాగునీటి సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు శాసనసభ్యులు మామిడి గోవిందరావు ప్రత్యేక దృష్టి సారించారు. ఈ సందర్భంగా ఈరోజు శాసనసభ్యులు వారి కార్యాలయంలో ఆర్డబ్ల్యూఎస్ మరియు మండల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు నియోజకవర్గంలోని గ్రామాల్లో వేసవిలో త్రాగునీటి కొరత పరిస్థితులను అధికారులతో సమగ్రంగా చర్చించి, సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రతి గ్రామానికి సురక్షితమైన త్రాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని, ఎక్కడైనా సమస్యలు ఉంటే వెంటనే స్పందించాలని ఎమ్మెల్యే సూచించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ముందస్తు ప్రణాళికతో పనిచేయాలని అధికారులను కోరారు ఈ సమావేశంలో నియోజకవర్గంలోని ఐదు మండలాల అధికారులు, ఐదు మండలాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చెస్ పోటీలకు ఎంపికైన షేక్ అనుమ్.మెహనాజ్




**కోవెలకుంట్ల ఎప్రిల్ = 4 ప్రజా జ్యోతి** కోవెలకుంట్ల పట్టణంలోని ఎంపీపీ పాఠశాల లో 5వ తరగతి విద్యార్థిని షేక్ అనుమ్ మెహనాజ్ రాష్ట్రస్థాయి చెస్ పోటీలకు ఎంపికైనట్లు తండ్రి అబ్దుల్ హై తెలిపారు. ఆదివారం జిల్లా స్థాయిలో నంద్యాలలో జరిగిన పోటీలలో అండర్–11 విభాగం నందు ప్రథమ స్థానంలో నిలిచిందని తెలిపారు. విద్యార్థినిని కోచ్ పి.వి. సుబ్బారావు మరియు ఉపాధ్యాయులు అభినందించారు.

## నేడు బాబు జగజీవన్ రామ్ 118 వ జయంతీ వేడుకలు



**బనగానపల్లె ఎప్రిల్ = 4ప్రజా జ్యోతి ప్రతినిది** బాబు జగజీవన్ రామ్ 118 వ జయంతి వేడుకలు జిల్లా కేంద్రమైన నంద్యాలలో విక్టోరియా మహారాణి ఆర్టీసీ బస్టాండ్ దగ్గర స్టేడియంలో జరుగుతుందని ఉదయం తొమ్మిది గంటల 30 నిమిషములకు సోషల్ వెల్ఫేర్, అధికారులు మరియు, జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్లు తోపాటు వివిధ హాస్టల్ వార్డెన్స్ హాజరవుతారు కాబట్టి ఈ యొక్క సమావేశానికి అందరూ హాజరుఅయి ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని నంద్యాల జిల్లా ఎస్సీ ఎస్టీ, విజిలెన్స్ అండ్ మానిటింగ్ కమిటీ సభ్యులు భోధనం. బాల నాగన్న పిలుపునిచ్చారు.

# మాధాపూర్‌లో చెరువులను పరిశీలించిన హైడ్రా కమిషనర్





**రెండు నెలల్లో పూర్తి చేయాలంటూ అధికారులకు ఆదేశం**

**పర్యటక కేంద్రాలుగా తీర్చిదిద్దాలంటూ హైడ్రా కమిషనర్ హితవు**

**చెరువుల చెంత ప్రభుత్వ భూములుంటే స్వాధీనానికి సూచనలు**

**హైదరాబాద్ :** మాధాపూర్‌లోని తమ్మిడికుంటతో పాటు సున్నం చెరువులను హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ శనివారం పరిశీలించారు. చెరువుల పునరుద్ధరణ పనులు జరుగుతున్న తీరును క్షేత్ర స్థాయిలో పరిశీలించి.. అధికారులతో సమీక్షించారు. రెండు నెలల్లో చెరువుల అభివృద్ధి పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. శుక్రవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆకస్మికంగా తమ్మిడికుంటను పరిశీలించిన నేపథ్యంలో హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ శనివారం సందర్శించారు. ఐటీ కేంద్రానికి చేరువుగా ఉన్న తమ్మిడికుంటను ప్రముఖ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దడమే కాకుండా.. ఇక్కడకు వస్తే ఒత్తిడి కూడా దూరమమయ్యేలా అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచించిన విషయాన్ని చెరువు అభివృద్ధి పనులు పర్యవేక్షిస్తున్న అధికారులకు కమిషనర్ చెప్పారు. చెరువు చుట్టూ పచ్చదనం నిండుగా కనిపించాలని సూచించారు. బయట కంటే చెరువు చెంత 3 నుంచి 4 డిగ్రీల ఉష్ణోగ్రతలు తక్కువ ఉండేలా పచ్చదనాన్ని పెంపొందించాలన్నారు. చెరువు చుట్టూ పాత్ వేలు, కూర్చొని సేద దీరేందుకు వీలుగా సీటింగ్ వ్యవస్థ, పార్కులు, పచ్చిక బైళ్లు.. ఉండేలా చూడాలన్నారు. × ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకోండి..చెరువుల చుట్టూ ఉన్న ప్రభుత్వ భూముల గురించి పూర్తి స్థాయిలో విచారించి.. వాటిని స్వాధీనం చేసుకుని చెరువు అభివృద్ధిలో భాగం చేయాలని అధికారులను హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ ఆదేశించారు. ఆక్రమణదారుల పత్రాలను పరిశీలించి చర్యలు తీసుకోవాలని సూచించారు. సున్నం చెరువు చెంత సర్వే నంబరు 30, 31కి సంబంధించిన పూర్తి వివరాలు తెలుసుకుని.. ప్రభుత్వ భూమి ఉంటే అంగుళం కూడా పోకుండా సెక్యూర్ చేయాలన్నారు. ఈ రెండు సర్వే నంబర్ల మధ్య ఉన్న ప్రభుత్వ భూమికి సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకోవడమే కాకుండా.. క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. తమ్మిడికుంట చెరువుకు పై భాగంలో కింది భాగంలో ఉన్న ప్రభుత్వ భూములను తమదిగా క్లైమ్ చేస్తున్న వారి పత్రాలను పరిశీలించాలన్నీరు. తమ్మిడికుంట చెరువును ఎంతో సుందరంగా తీర్చిదిద్దుతుంటే.. పై భాగంలో వేస్తున్న చెత్త, వ్యర్థాల వల్ల మళ్లీ నీరు కలుషితమయ్యే ప్రమాదముందని హెచ్చరించారు. × వరద కాలువ సమస్యను పరిష్కరిస్తాం..సున్నం చెరువు చెంతన ఉన్న బోరబండ బస్తీ, ఎన్ ఆర్ ఆర్ పురం నుంచి వచ్చే వరద నీరు నేరుగా చెరువులోకి కలిసేలా ఇన్‌లెట్లను హైడ్రా కమిషనర్ పరిశీలించారు. వరద నీరు చెరువులోకి చేరేలా.. మురుగు నీరు కిందకు పోయేలా డైవర్ట్ కాలువ నిర్మాణం కూడా పూర్తయ్యిందని.. త్వరలో అనుసంధానం చేయాల్సి ఉందని అధికారులు ఈ సందర్భంగా కమిషనర్‌కు వివరించారు. అయితే ఈ అనుసంధానం జరగకపోవడంతో సున్నం చెరువు రోడ్డు నుంచి బస్తీలోకి వెళ్లే మార్గం ప్రమాదకరంగా మారిందని.. ఇక్కడ పైపులైన్లు వేసి మురుగు సాఫీగా సాగేలా చూడాలని స్థానికులు కమిషనర్‌కు ఫిర్యాదు చేయగా.. రెండు రోజుల్లో మున్సిపల్ అధికారులతో కలిసి వచ్చి సమస్య పరిష్కరిస్తామని చెప్పారు. సున్నం చెరువును ఆనుకుని వెళ్తున్న హైటెన్షన్ వైర్ల కింద ఆక్రమణలను తొలగించి.. రహదారి విస్తరణపై చర్యలు తీసుకోవాలని అధికారులను కమిషనర్ ఆదేశించారు.

# నేతన్నపై మరో పిడుగు!

**200 కోట్ల విలువైన గురుకుల యూనిఫామ్ ఆర్డర్లు ప్రైవేటుకు!**

**టెస్కోను పక్కకునెట్టి సాంఘిక సంక్షేమ విద్యార్థుల యూనిఫామ్‌లకు ఈ-టెండర్లు**

**గుట్టుచప్పుడు కాకుండా నోటిఫికేషన్**

**రోడ్డునపడనున్న చేనేత, పవర్‌లూమ్ వర్కర్స్**

**ఇప్పటికే 105.54కోట్ల స్కూల్ యూనిఫామ్ ఆర్డర్ల రద్దుతో నిలిచిపోయిన సాంచాలు**

**తామిచ్చిన జీవోకు కాంగ్రెస్ సర్కారే తూట్లు**



**కరీంనగర్ :** రాష్ట్రంలో కాంగ్రెస్ సర్కార్ కొలువుదీరిన తరువాత నేతన్నల పరిస్థితి అగమ్యగోచరంగా మారుతున్నది. చేనేత కార్మికులకు ఇస్తున్న ఒక్కో ఆర్డర్‌ను రద్దు చేస్తున్న ప్రభుత్వం.. తాజాగా మరో షాక్ ఇచ్చింది. సుమారు రూ.200 కోట్ల విలువైన వస్త్రోత్పత్తికి సంబంధించిన ఆర్డర్‌ను టెస్కోకు ఇవ్వకుండా.. శుక్రవారం ఈ-టెండర్లకు నోటిఫికేషన్ జారీ చేసింది. ఈ చర్య నేతన్నల ఉపాధికి తీవ్ర విఘాతం కలిగిస్తుందనే ఆందోళన వ్యక్తమవుతున్నది. చేనేత పరిశ్రమను ప్రోత్సహించడానికి అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామంటూ రెండేండ్ల క్రితం జీవో-1 విడుదల చేసిన ప్రభుత్వమే ఇప్పుడు దానికి తూట్లు పొడుస్తున్నది. 2026-27 విద్యా సంవత్సరానికి సంబంధించి టెసోకు ఇచ్చిన రూ.105 కోట్ల విలువైన యూనిఫామ్ ఆర్డర్‌ను ఇటీవల రద్దు చేయడంతో శుక్రవారం మెజారిటీ సాంచాలు నిలిచిపోయాయి. కార్మికులకు ఉపాధిలేకుండా పోయింది. ప్రభుత్వం ఇదే విధానాన్ని కొనసాగిస్తే మరో వారం పది రోజుల్లో వస్త్రోత్పత్తి పరిశ్రమ కుదేలై.. కార్మికలోకం ఆకలికేకల పాలయ్యే ప్రమాదం కనిపిస్తున్నది.తెలంగాణ పర్యాటకం

**తాము ఇచ్చిన జీవోకు తామే తూట్లు!**

చేనేత పరిశ్రమను ప్రోత్సహించడానికి అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామని, 2024 మార్చి 11న జీవో-1 జారీ చేసిన ప్ర భుత్వం.. నేతన్నలకు నిరంతర ఉపాధి కల్పించడానికి తెలంగాణ స్టేట్ హ్యాండ్లూమ్ వీవర్స్ కో-ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ (టెస్కో) ద్వారా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్న ది. అన్ని ప్రభుత్వ శాఖలు, కార్పొరేషన్లు, ప్రభుత్వ దవాఖానలు తదితర సంస్థలకు అవసరమైన అన్ని రకాల వస్త్రాన్ని టెస్కో ద్వారా తీసుకోవాలని ఆ జీవోలో స్పష్టంచేసింది. ఆయా ప్రభుత్వ శాఖలు ఆర్డర్స్ ఇచ్చిన తర్వా త ఒకవేళ టెస్కో సంబంధిత మెటీరియల్ సరఫరా చేయలేకపోయినా, డిమాండ్ మేరకు సరకు అందుబాటులో లేకపోయినా, ఆయా శాఖల నుంచి ఆర్డర్లు అందిన ఒక వారంలోగా మెటీరియల్ అందుబాటులో లేదని టెస్కో నుంచి (నాన్-అవైలబిలిటీ సర్టిఫికెట్) అధికారికంగా సంబంధిత శాఖలు ధ్రువీకరణ పత్రం పొందిన తర్వాత మాత్రమే చేనేత, పవర్‌లూ మ్ సొసైటీల నుంచి కాకుండా ఇతర ఏజెన్సీల నుంచి సేకరించడానికి అనుమతి ఉంటుందని ఆ జీవోలో పేర్కొన్నది. ఈ నిబంధనలను అన్ని ప్రభుత్వ సంస్థలు పాటించాలని స్పష్టంచేసింది. కానీ, ఇప్పుడు అదే జీవోకు తూట్లు పొడుస్తున్నది. ఏకంగా ఈ-టెండర్లు పిలుస్తూ ప్రైవేట్ సంస్థలకు మేలు చేసేలా చేస్తుంది.

**నేతన్నలకు ఉపాధి ఎలా?**

స్వరాష్ట్రం సాధించిన తర్వాత నేతన్నల ఉపాధికి కేసీఆర్ హయాంలో పకడ్బందీ ప్రణాళికలు రచించారు. ఎన్నో పథకాలు అమల్లోకి తెచ్చారు. నిరంతర ఉపాధి ద్వారా మాత్రమే నేతన్నల బతుకులు మారుతాయని భావించి, బతుకమ్మ చీరల నుంచి స్కూల్ యూనిఫామ్‌ల వరకు వస్త్రోత్పత్తి బాధ్యతను టెస్కో ద్వారా చేనేత, మ్యాక్స్ సంఘాలకు అప్పగించారు. ఒక్కో సంఘానికి ఆర్డర్లు ఇచ్చి, వారి నుంచి ఆయా శాఖలకు కావాల్సిన వస్త్రాలను సేకరించి తద్వారా నిధులు సమకూర్చింది. ఒక్కో కార్మికుడు నెలకు రూ.15వేల వరకు సంపాదించుకునే వెసులుబాటు కల్పించింది. ఫలితంగా నేతన్నలు అత్యధికంగా ఉన్న సిరిసిల్ల లాంటి ప్రాంతాల్లోని సాంచాలు నిరంతరం నడువడంతో ఆకలి చావులు, ఆత్మహత్యలు దూరమయ్యాయి. కేసీఆర్ సర్కార్‌కు మించి నేతన్నలకు అండగా ఉంటామని ఎన్నికల వాగ్దానం చేసిన కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నదనే విమర్శలున్నాయి. కొత్తవి దేవుడెరుగు.. ఉన్నవాటికి మంగళం పాడుతున్నది. ప్రస్తుతం ఒక్కో శాఖ నుంచి రావాల్సిన వందలాది కోట్ల ఆర్డర్లను రద్దు చేసి ఈ-టెండర్లు పిలిస్తే చేనేత, మ్యాక్స్ సంఘాల పరిధిలో పనిచేసే నేతన్నలకు ఉపాధి ఎలా దొరుకుతుందన్న ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి.

**నిలిచిన సాంచాలు.. రోడ్డున పడ్డ కార్మికులు**

రూ.105.5 కోట్ల విలువైన ఆర్డర్ల రద్దు విషయం గురువారం వెలుగులోకి వచ్చింది. దీంతో శుక్రవారం సిరిసిల్లలోని పలు సాంచాలను నిలిపివేశారు. ఇప్పటికే చేసిన వస్త్రోత్పత్తిని ఎవరికి ఇవ్వాలో తెలియని పరిస్థితిలో కొట్టుమిట్టాడుతున్న సంఘాలు.. మళ్లీ ఉత్పత్తి చేస్తే నష్టాల పాలవుతామన్న ఉద్దేశంతో సాంచాలను నిలిపివేశాయి. దీంతో చేనేత కార్మికులు దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు. సర్కార్ తీసుకుంటున్న నిర్ణయాలు ప్రధానంగా సిరిసిల్ల నేతన్నలకు పెనుశాపంగా మారుతున్నాయి. ప్రభుత్వ శాఖల నుంచి వచ్చే ఆర్డర్లలో దాదాపు 80%పైగా బట్ట ఇక్కడే ఉత్పత్తి అవుతున్నది. సజావుగా సాంచాలు నడిస్తే రోజుకు ఆరు వేల నుంచి ఎనిమిది వేల మంది కార్మికులు ఈ సంచాలపై పనిచేస్తారు. అందుకే ఆర్డర్ల రద్దు ప్రభావం సిరిసిల్లపై అత్యధికంగా కనిపిస్తున్నది.

# కాలువ నిర్మాణం సగంలో ఆపిన కాంట్రాక్టర్.. మేయర్ కు ఫిర్యాదు చేసిన మాజీ కార్పొరేటర్

**కోల్ :** సంప్ నిర్మాణం జరిగినా నీటి సరఫరాలో నిర్లక్ష్యం, రైల్వే స్టేషన్ ప్రధాన కాలువ నిర్మాణం సగంలో ఆపిన కాంట్రాక్టర్, చోద్యం చూస్తున్న అధికారులపై సత్వర చర్యలు తీసుకోవాలని మాజీ కార్పొరేటర్ కన్నూరి సతీష్ కుమార్ కోరారు. ఈమేరకు శనివారం రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో మేయర్ మహంకాళి స్వామిని కలిసి ఫిర్యాదు చేశారు. ఆయన మాట్లాడుతూ 26వ డివిజన్ రైల్వే స్టేషన్ ఏరియాలోని భరత్ నగర్, తబితా ఆశ్రమం, ఎస్టీ కాలనీ ప్రజల సౌకర్యార్థం మంచినీటి సమస్య తీర్చాలని సంప్ నిర్మాణం చేపట్టడం జరిగిందని, కానీ కాంట్రాక్టర్ నిర్లక్ష్యం చేస్తూ మోటార్ పంపులు ఏర్పాటు చేసినా నీటిని ప్రజలకు సరఫరా చేయడం లేదనీ, ఎన్నిసార్లు చెప్పివా నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్నాడని పేర్కొన్నారు. గత ఏడాదిలోనే నీటి సరఫరా జరగాల్సి ఉండేదనీ, ఈ ఎండాకాలంలో కూడా నీరు అందించలేని దుస్థితికి కారణమైన కాంట్రాక్టర్, అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే అదే ఏరియాలో ప్రధాన కాలువ నిర్మాణం చేపట్టి పనులను సగంలోనే ఆపివేసిన కాంట్రాక్టర్ పై అధికారులు చర్యలకు వెనుకాడుతున్నారని తెలిపారు. దీనితో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని పేర్కొన్నారు. త్వరితగతిన ఈ ప్రధాన సమస్యలను పరిష్కరించి కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే రైల్వే స్టేషన్ ఏరియాలో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం వెంటనే పూర్తి చేయించాలని కోరారు.



## 9న మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు పర్యటన విజయవంతం చేద్దాం.

**వనపర్తి :** గొల్లపల్లి చీర్కపల్లి రిజర్వాయర్ నిర్మాణ ప్రతిపాదన వ్యర్థం.ప్రజాధనాన్ని లూటీ చేయడానికి కాంగ్రెస్ నాయకుల ప్రయత్నం. మాజీ మంత్రి. మాజీ మంత్రి తన్నీరు.హరీష్ రావు ఈనెల 9న గొల్లపల్లి చీర్కపల్లి రిజర్వాయర్ నిర్మాణ ప్రతిపాదన వ్యతిరేఖ అఖిలపక్ష పోరాట సమితి నాయకులు చేస్తున్న దీక్షలకు సంఘీభావం తెలపడానికి వస్తున్నారని వారి పర్యటన విజయవంతం చేయాలి అని సింగిరెడ్డి.నిరంజన్ రెడ్డి పిలుపునిచ్చారు. హరీష్ రావు పర్యటన కోసం ఏర్పాటు చేసిన సన్నాహక సమావేశములో నిరంజన్ రెడ్డి రావుల.చంద్రశేఖర్ రెడ్డి తో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ప్రతిపక్ష పాత్ర అత్యంత కీలకమైందని ప్రజాసమస్యలను ఎప్పటికప్పుడు వెలుగులోకి తెచ్చి ప్రజలకు అండగా నిలవాలని అన్నారు. ప్రజా ధనాన్ని లూటీ చేయడానికి కాంగ్రెస్ నాయకులు గొల్లపల్లి చీర్కపల్లి రిజర్వాయర్ ప్రతిపాదన ముందుకు తెచ్చారని దీన్ని వ్యతిరేకిస్తూ రైతులు 97రోజులుగా దీక్షలు చేస్తున్న పట్టించుకోకపోవడం రైతుల పట్ల ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి తెలియజేస్తుందని అన్నారు. హరీష్ రావు పర్యటనతో రైతులకు ఖచ్చితంగా మేలు జరుగుతుందని నిరంజన్ రెడ్డి స్పష్టం చేశారు.ప్రజలు,నాయకులు, కార్యకర్తలు వేలాదిగా తరలిరావాలని పిలుపునిచ్చారు. మరోసారీ నిరంజన్ రెడ్డి గెలుపు అభివృద్ధికి మలుపు. రావుల. చంద్రశేఖర్ రెడ్డి మాజీ ఎం.పి. నిరంజన్ రెడ్డి ఆధ్వర్యములో హరీష్ రావు పర్యటన విజయవంతం చేద్దాం అని రావుల చంద్రశేఖరరెడ్డి పిలుపునిచ్చారు. 99రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక చేసేముందు ఆరు గ్యారంటీలు 11డిక్లరేషన్లు,420హామీల గూర్చి ప్రభుత్వం ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. 9తారీఖు హరీష్ రావు గారి పర్యటనను విజయవంతం చేయాలి అని విజ్ఞప్తి చేశారు. కె.సి.ఆర్ క్యాంపు కార్యాలయంపై దాడి అమానుషం. గజ్వేల్ క్యాంపు కార్యాలయంపై కాంగ్రెస్ గుండాలు దాడి చేయడాని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి తీవ్రంగా ఖండించారు.

## మహిళలు వృత్తి శిక్షణల ద్వారా ఆర్థిక స్వేచ్ఛ సాధించాలి

**వారికి ప్రభుత్వము ఎప్పుడు అండగా ఉంటుంది.**

**మహబూబ్నగర్ ఎమ్మెల్యే ఎన్.ఎం శ్రీనివాసరెడ్డి.**

**మహబూబ్నగర్ మేయర్ గుమ్మల మమతా శ్రీనివాస్.**

**వనపర్తి :** శనివారంమహబూబ్‌నగర్ పట్టణ ప్రాంతంలోని స్వయం సహాయక సంఘాల (రాఉఉ) మహిళలకు ఉపాధి అవకాశాలను మెరుగుపరిచే దిశగా స్కూల్ యూనిఫాం టైలరింగ్ మరియు కటింగ్ రంగంలో శిక్షణ ఇచ్చేందుకు 4 రోజుల నైపుణ్యాభివృద్ధి కార్యక్రమం ఘనంగా ప్రారంభమైంది. ఈ విశేష కార్యక్రమానికి గౌరవ మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి గారు మున్సిపల్ మేయర్ గుమ్మల మమత శ్రీనివాస్ గారు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ ప్రవీణ్ కుమార్ గారు, మరియు పలువురు సీనియర్ కాంగ్రెస్ నాయకులు పాల్గొని మహిళలను ఉద్దేశించి ప్రసంగించారు. మహిళలు కేవలం ఇంటికే పరిమితం కాకుండా, ఇలాంటి శిక్షణా కార్యక్రమాల ద్వారా ఆర్థిక స్వేచ్ఛను సాధించాలని, వారికి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని నేతలు ఈ సందర్భంగా భరోసా ఇచ్చారు.

## ప్రజల గడపకు పోలీసు సేవలు

**-ఆన్సైట్ ఎఫ్ఐఆర్ తో మరింత చేరువలోకి న్యాయం**

**జిల్లా ఎస్పీ సునిత రెడ్డి,**

**వనపర్తి :** ప్రజలకు మరింత చేరువగా, వేగవంతంగా మరియు పారదర్శకంగా పోలీస్ సేవలను అందించాలనే లక్ష్యంతో సీరియస్ నేరాలలో 'ఆన్సైట్ ఎఫ్ఐఆర్ ' విధానాన్ని అమలు చేస్తున్నామని జిల్లా ఎస్పీ ,సునిత రెడ్డి, ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... వనపర్తి జిల్లా పోలీసు ప్రజలకు మరింత సౌకర్యవంతమైన సేవలను అందించేందుకు "ఆన్సైట్ ఎఫ్ఐఆర్ (రాని-రాతిబివ ఈఎఖీ / ఆనీనీతీబబివజూ ఈఎఖీ)" విధానాన్ని అమలు చేస్తోందని బాధితులు హత్య,అత్యాచారం,దోపిడీ / చోరీ, కిడ్నాప్,మహిళలు, చిన్నారులపై నేరాలు,రోడ్డు ప్రమాదాలు, ఎస్సీ ఎస్టీ, బాల్యవివాహాలు, ర్యాగింగ్ వంటి సీరియస్ నేరాల్లో బాధితులు పోలీస్టేషన్కు రావాల్సిన అవసరం లేకుండా, ఎక్కడ ఉంటే అక్కడ బాధితుల నివాసం, హాస్పిటల్, రక్షణ ప్రదేశం, సంఘటన చోటుచేసుకున్న ప్రదేశంలోనే పోలీసు అధికారులు ఎఫ్ఐఆర్ నమోదు చేస్తారు. సంఘటన స్థలంలోనే ఎఫ్ఐఆర్ నమోదు చేయడం ద్వారా ఆధారాలు సేకరణ వేగంగా నిందితులను త్వరగా పట్టుకునే అవకాశం ఉంటుందిని ఈ సేవ ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో నివసించే ప్రజలకు, మహిళలకు, వృద్ధులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. దీని ద్వారా సమయం ఆదా అవడంతో పాటు, బాధితులకు తక్షణ సహాయం అందుతుందని, ప్రజలు ఎలాంటి సంఘటన జరిగినా భయపడకుండా వెంటనే పోలీసులను సంప్రదించాలని 'ఆన్సైట్ ఎఫ్ఐఆర్' ద్వారా మీ వద్దకే వచ్చి సేవలు అందిస్తామని ఇది ప్రజల నమ్మకాన్ని పెంచే దిశగా తీసుకున్న కీలక నిర్ణయం. ప్రతి ఒక్కరూ ఈ సేవను వినియోగించుకొని న్యాయం పొందాలని, వనపర్తి జిల్లా పోలీసు ప్రజల భద్రత, సౌకర్యమే లక్ష్యంగా63 మరిన్ని వినూత్న సేవలను అమలు చేయడానికి కట్టుబడి ఉన్నామని ఎస్పీ తెలిపారు.

## ఈవీఎం గోదాం పరిశీలించిన మెదక్ జిల్లా కలెక్టర్

**మెదక్ జిల్లా :** జిల్లాలో నిర్వహిస్తున్న నెలవారీ తనిఖీల కార్యక్రమంలో భాగంగా, జిల్లా కలెక్టర్ వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి ఈవీఎం గోదాంను శనివారం రోజునపరిశీలించారు.ఈ సందర్భంగా గోదాంలో భద్రపరచిన ఈవీఎంల భద్రతా ఏర్పాట్లు, సీసీ కెమెరాల పనితీరు, అగ్ని ప్రమాద నివారణ చర్యలు, డబుల్ లాక్ సిస్టమ్ వంటి అంశాలను కలెక్టర్ సవివరంగా పరిశీలించారు. గోదాం వద్ద నియమించిన భద్రతా సిబ్బంది విధుల నిర్వహణపై కూడా సమీక్ష నిర్వహించారు.ఎన్నికల ప్రక్రియలో పారదర్శకతను కాపాడటానికి ఈవీఎంల భద్రత అత్యంత కీలకమని కలెక్టర్ పేర్కొన్నారు. గోదాంలో అమలు చేస్తున్న భద్రతా ప్రమాణాలు సంతృప్తికరంగా ఉన్నాయని తెలిపారు.ఈ తనిఖీ కార్యక్రమంలో పాల్గొన్న రాజకీయ పార్టీల ప్రతినిధులు గోదాంలో అమలు చేస్తున్న భద్రతా ఏర్పాట్లపై సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఎన్నికల అధికారులు, సంబంధిత విభాగాల అధికారులు, భద్రతా సిబ్బంది పాల్గొన్నారు

## గజ్వేల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం పై దాడి

**ప్రజాస్వామ్యంపై సీఎం రేవంత్ రెడ్డి చేయించిన దాడి:**

**మాజీ మంత్రి హరీష్ రావు**

**సిద్దిపేట :** గజ్వేల్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంపై దాడి జరిగింది. కార్యాలయంపై కాంగ్రెస్ గూండాల దాడి చేశారని మాజీ మంత్రి హరీష్‌రావు ఆరోపించారు.ఈ మేరకు శనివారం ఓ పత్రికా ప్రకటన విడుదల చేశారు.ముమ్మాటికీ ఇది సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతో జరిగిన దాడి అని ఆరోపించారు.మాజీ మంత్రి హరీష్ రావు,ప్రజాస్వామ్యంపై సీఎం చేయించిన దాడి అన్నారు.పట్టపగలు అధికార మదం తో విర్రవీగుతూ సోయి మరచి వ్యవహ రిస్తున్న కాంగ్రెస్ నాయకుల తీరు బీహార్ గ్యాంగ్‌ను తలపి స్తోందన్నారు. ఏకంగా ప్రజా ప్రతినిధుల క్యాంపు కార్యా లయాల పైనే ముప్పేట దాడులు చేస్తుంటే రాష్ట్రంలో శాంతి భద్రతలు ఉన్నట్లా లేనట్లా? అని ప్రశ్నించారు.కాంగ్రెస్ పాలనలో ప్రజా ప్రతినిధులపై దాడులు, ప్రజా సంఘాలపై దాడులు, మీడియాపై దాడులు నిత్యకృత్యం కావడం సిగ్గుచేటన్నారు.శాంతి భద్రతలను కాపాడాల్సిన పోలీసు యంత్రాంగం కాంగ్రెస్ పార్టీకి ప్రైవేట్ సైన్యంలా మారిపోయారా ఎందుకు అడ్డుకోవడం లేదు అని ప్రశ్నించారు.

## రసాయన శాస్త్రంలో నాగులంచ భుజంగరావుకు పీహెచ్.డీ.

**పటాన్ చెరు :** హైదరాబాదు లోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్, రసాయన శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థి భుజంగరావు నాగులంచ డాక్టరేట్ కు అర్హత సాధించారు. ఆర్ పి, ఎచ్పీఎల్సి, ఎల్ సి ఎం ఎస్, ఓ బి డీ విధానాల ద్వారా ఔషధ మోతాదు రూపాలలో జన్యు విష మలినాలు, ఐసోమర్లు, విఘటన ఉత్పత్తులను అంచనా వేయడానికి, స్థిరత్వాన్ని సూచించే పద్ధతుల అభివృద్ధి, ధ్రువీకరణ'పై ఆయన సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ రసాయన శాస్త్ర విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ వి.కోటేశ్వరరావు శనివారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు.



## దుమ్మురేపిన ‘రాకాస’ ఫస్ట్ డే కలెక్షన్స్
## సంగీత్ శోభన్ హారర్ కామెడీకి పాజిటివ్ టాక్

యంగ్ హీరో సంగీత్ శోభన్, నయన్ సారిక జంటగా నటించిన హారర్ కామెడీ ఎంటర్‌టైనర్ రాకాస థియేటర్లలో మంచి స్పందనను అందుకుంటోంది. విడుదలైన మొదటి రోజే పాజిటివ్ టాక్ సొంతం చేసుకుని బాక్సాఫీస్ వద్ద మంచి ఓపెనింగ్స్ నమోదు చేసింది. ప్రీమియర్స్‌తో కలిపి ‘రాకాస’ చిత్రం వరల్డ్‌వైడ్‌గా సుమారు రూ.5.6 కోట్ల గ్రాస్ వసూళ్లు సాధించింది. ఇండియాలో మాత్రమే రూ.2.60 కోట్ల నెట్ కలెక్షన్స్ నమోదు చేసినట్లు ట్రేడ్ వర్గాలు వెల్లడించాయి. తొలి రోజు థియేటర్లలో 36 శాతం ఆక్యుపెన్సీ నమోదైంది. వీకెండ్ కావడంతో ఈ సినిమా కలెక్షన్స్ మరింత పెరిగే అవకాశం ఉందని సినీ విశ్లేషకులు భావిస్తున్నారు. సినిమాకు వస్తున్న స్పందనపై నిర్మాత నిహారిక కొణిదెల ఆనందం వ్యక్తం చేశారు. పిల్లల నుంచి పెద్దల వరకు అందరూ మూవీని ఎంజాయ్ చేస్తున్నారు. ఓవర్సీస్‌లో కూడా మంచి రెస్పాన్స్ వస్తోంది అని తెలిపారు. ఇటీవల మూవీ టీం సక్సెస్ మీట్ నిర్వహించి విజయోత్సవాలు జరుపుకుంది. ఈ చిత్రానికి మానస శర్మ దర్శకత్వం వహించారు. ప్రధాన పాత్రల్లో సంగీత్ శోభన్, నయన్ సారికతో పాటు గెటప్ శ్రీను, వెన్నెల కిశోర్, బ్రహ్మాజీ, తనికెళ్ల భరణి, ఆశిష్ విద్యార్థి, అన్నపూర్ణ తదితరులు కీలక పాత్రలు పోషించారు. జీ స్టూడియోస్ సమర్పణలో పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ బ్యానర్‌పై ఈ చిత్రాన్ని నిర్మించారు. గ్రామంలో ఉన్న ఓ పాడుబడిన కోటలో వందల ఏళ్లకు ఒకసారి మేల్కొనే రాక్షసుడు కథకు కేంద్రబిందువుగా ఉంటుంది. గ్రామస్తులు నమ్మే ఆచారం ప్రకారం... ఆ రాక్షసుడికి బలి ఇస్తే గ్రామం క్షేమంగా ఉంటుందని విశ్వసిస్తారు. ఈ క్రమంలో హీరో వీరు (సంగీత్ శోభన్)ను కోటలోకి పంపే పరిస్థితి వస్తుంది. అతను ఆ ప్రమాదం నుంచి ఎలా బయటపడతాడు? అతని స్నేహితులు ఎలా సహాయపడతారు? అన్నది కథలో ఆసక్తికరంగా మలిచారు. రాకాస చిత్రం హారర్ -- కామెడీ మిశ్రమంతో ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది. ఫస్ట్ డే నుంచే మంచి వసూళ్లు సాధించిన ఈ సినిమా... వీకెండ్‌లో మరింత జోరు చూపించే అవకాశం ఉందని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి.



## మృణాల్, అడివిశేష్‌లకు సంకెళ్లు, పోలీస్ వ్యాన్‌లో ఎంట్రీ.. ‘డెకాయిట్’ వినూత్న ప్రమోషన్స్!

టాలెంటెడ్ హీరో అడివి శేష్, బాలీవుడ్ బ్యూటీ మృణాల్ ఠాకూర్ జంటగా నటించిన క్రేజీ ప్రాజెక్ట్ ‘డెకాయిట్’ ఈ సినిమా ఏప్రిల్ 10న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కాబోతున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో చిత్ర యూనిట్ ప్రమోషన్స్ స్పీడ్ పెంచింది. తాజాగా ముంబైలో జరిగిన ఈ సినిమా హిందీ ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో చిత్రబృందం చేసిన ఒక వినూత్న ప్రయోగం ఇప్పుడు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది.

సాధారణంగా సినిమా ఈవెంట్లకు హీరో హీరోయిన్లు ఎంతో స్టైలిష్‌గా కార్లలో దిగుతారు. కానీ, ‘డెకాయిట్’ టీమ్ మాత్రం ట్రెండ్‌కు భిన్నంగా ప్లాన్ చేసింది. ఈ ఈవెంట్‌కు హీరోయిన్ మృణాల్ ఠాకూర్‌తో పాటు హీరో అడివి శేష్‌లను ఒక పోలీస్ వ్యాన్‌లో, చేతులకు సంకెళ్లు (ఝుఅఎఎబటటం) వేసి తీసుకువచ్చారు. బాలీవుడ్ దర్శకుడు అనురాగ్ కశ్యప్ ఈ చిత్రంలో పోలీస్ పాత్రలో నటిస్తుండగా అతడే మృణాల్‌ని సంకెళ్లతో వ్యాన్ దింపి ఈవెంట్ వేదికపైకి నడిపించుకుంటూ తీసుకువెళ్లారు. మొదట ఇది చూసిన మీడియా ప్రతినిధులు, అభిమానులు ఒక్కసారిగా షాక్‌కు గురయ్యారు. అయితే సినిమా కథాంశం నేర ప్రపంచం, రివెంజ్ డ్రామా చుట్టూ తిరుగుతుండటంతో.. మూవీ థీమ్‌కు తగ్గట్టుగానే ఈ వెరైటీ పబ్లిసిటీ స్టంట్‌ను ప్లాన్ చేశారని తెలిసి అంతా ఊపిరి పీల్చుకున్నారు.

## హీరో నుంచి డైరెక్టర్‌గా కిరణ్ అబ్బవరం కొత్త ప్రయాణం...
## ‘రియాలిటీ’తో ట్రిపుల్ రోల్‌కు రెడీ!



టాలీవుడ్ యంగ్ హీరో కిరణ్ అబ్బవరం ప్రస్తుతం కెరీర్‌లో గోల్డెన్ ఫేజ్‌ను ఆస్వాదిస్తున్నారు. వరుస విజయాలతో బాక్సాఫీస్ వద్ద తన స్థాయిని పెంచుకున్న ఈ హీరో... ఇప్పుడు షాకింగ్ నిర్ణయం తీసుకుని అందరినీ ఆశ్చర్యపరుస్తున్నారు. ఇటీవల ‘క’, ‘కె-ర్యాంప్’ సినిమాలతో మంచి విజయాలు అందుకున్న కిరణ్ అబ్బవరం... తన మార్కెట్‌ను గణనీయంగా పెంచుకున్నారు. ఈ విజయాల తర్వాత నిర్మాతలు ఆయనకు రూ.10 కోట్ల వరకు రెమ్యునరేషన్ ఇవ్వడానికి సిద్ధమవుతున్నారని టాక్ వినిపిస్తోంది. అయితే ఇలాంటి భారీ ఆఫర్లను పక్కనబెట్టి... తనలోని దర్శకుడిని బయటకు తీసుకురావాలని కిరణ్ నిర్ణయించుకోవడం ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారింది. ప్రస్తుతం జనరేషన్‌కు తగ్గ కథతో ‘రియాలిటీ’ అనే ప్రాజెక్ట్‌ను సిద్ధం చేసుకున్న కిరణ్ అబ్బవరం... ఈ సినిమాతో దర్శకుడిగా పరిచయం కానున్నారు. గతంలో షార్ట్ ఫిలిమ్స్ చేసిన అనుభవంతో ఇప్పుడు ఫుల్ లెంగ్త్ మూవీకి రెడీ అయ్యారు. ఈ సినిమా మే 2026లో షూటింగ్ ప్రారంభం కానుండగా... దీపావళి కానుకగా నవంబర్‌లో విడుదల చేయాలని ప్లాన్ చేస్తున్నారు. కేవలం నటుడిగానే కాదు... నిర్మాతగా కూడా కిరణ్ ఫుల్ బిజీగా ఉన్నారు. తన సొంత బ్యానర్‌లో నిర్మిస్తున్న ‘తిమ్మరాజుపల్లె టీవీ’ సినిమా ఏప్రిల్ 17న విడుదలకు సిద్ధంగా ఉంది. ఇక వెండితెరతో పాటు డిజిటల్ ప్లాట్‌ఫార్మ్‌లపై కూడా తన ముద్ర వేసేందుకు కిరణ్ ప్రయత్నిస్తున్నారు. ప్రముఖ అమెజాన్ ప్రైమ్ వీడియో కోసం రూపొందుతున్న వెబ్ సిరీస్ ద్వారా ఓటీటీ రంగంలోకి అడుగుపెడుతున్నారు. ‘రియాలిటీ’ సినిమాతో కిరణ్ అబ్బవరం ఒకేసారి నటుడు, దర్శకుడు, నిర్మాతగా మూడు బాధ్యతలు చేపట్టనున్నారు. ఈ నిర్ణయం ఆయన కెరీర్‌లో కీలక మలుపుగా మారే అవకాశం ఉంది. మొత్తానికి, కిరణ్ అబ్బవరం తీసుకున్న ఈ సాహసోపేత నిర్ణయం టాలీవుడ్‌లో కొత్త ట్రెండ్‌కు నాంది పలికే అవకాశం ఉంది. ‘రియాలిటీ’ సినిమాతో ఆయన దర్శకుడిగా కూడా విజయాన్ని అందుకుంటారా అన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.



## రామాయణలో మరో పవర్‌ఫుల్ పాత్రలో రణ్‌బీర్

భారతీయ ఇతిహాసం ‘రామాయణం’ ఆధారంగా చాలా సినిమాలు ఇప్పటికే అలరించాయి. ఈ క్రమంలో హిందీలో ‘రామాయణ’ చిత్రాన్ని నితీష్ తివారీ తెరకెక్కిస్తున్న విషయం తెలిసిందే. ఈ సినిమాలో రాముడిగా రణ్‌బీర్ కపూర్, సీతగా సాయిపల్లవి, లక్ష్మణుడిగా రవి దుబే, హనుమంతుడిగా సన్నీ డియోల్, రావణుడిగా యశ్ నటిస్తున్నారు. అయితే, ఇటీవల ఈ మూవీ నుంచి విడుదలైన టీజర్ ప్రేక్షకులను మెప్పిస్తుంది. తాజాగా ఈ మూవీ గురించి రణ్‌బీర్ ఒక ఆసక్తికరమైన విషయాన్ని పంచుకున్నారు. ఇందులో తను ద్విపాత్రాభినయం చేసినట్లు పేర్కొన్నారు. ప్రైమ్ ఫోకస్ స్టూడియోస్, డీఎన్‌ఈజీ సంస్థ, మాన్‌స్టర్ మైండ్ క్రియేషన్స్ పతాకాలపై భారీ బడ్జెట్‌తో నమిత్ మల్హోత్రా ఈ సినిమాను రెండు భాగాలుగా నిర్మిస్తున్నారు. ఒక వేదికపై రణ్‌బీర్ మాట్లాడుతూ రామాయణ చిత్రంలో శ్రీరాముడి పాత్రతో పాటు పరశురాముడిగా కూడా నటిస్తున్నట్లు ప్రకటించారు. శ్రీ మహావిష్ణువు ఆరో అవతారం పరశురాముడిగా కూడా నటించే ఛాన్స్ తనకు రావడం నిజంగానే అదృష్టంగా భావిస్తున్నట్లు చెప్పుకొచ్చారు. ఒక నటుడిగా, హావభావాలతో పాటు ఆ పాత్రల వెనుక దాగిన ఆధ్యాత్మికతను, భావోద్వేగాలను లోతుగా అర్థం చేసుకున్నానని తెలిపారు. రామాయణం గురించి పూర్తిగా తెలుసుకునేందుకు సుమారు ఏడాది పాటు సమయం కేటాయించానని ఆయన అన్నారు.

Printed by Sree Seshasai Enterprises Published by Vaddi Srinivas Reddy on behalf of Sai Krishna Publications, printed at # 3-88, Chandra Theater, Main Road, Gosala, Krishna District - 521151 Andhra Pradesh and published at D.No. 6-121, 1st Floor, Sphurthy Building, Gosala Village, Urdu School Street, Vijayawada, Krishna District-521151 Andhra Pradesh. Editor Vaddi Srinivas Reddy- 94402 31967 . PRGI No. APTEL/26/A0119,